RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బుర్ర వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :205 శనివారం , నవంబర్ 15, 2025, పేజీలు -20 వెల :5/-

## జూబ్లీహిల్స్ బైపోల్..

## నవీన్ కుమార్ యాదవ్ విక్టరీ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ జూబ్లీహిల్స్ బైపోల్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించారు. ప్రత్యర్థులపై భారీ మెజార్టీతో గెలిచారు. 24,658 వేల ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. మొత్తం 10 రౌండ్లల్లో కౌంటింగ్ ప్రక్రియ కొనసాగింది. మొదటి రౌండ్ నుంచి ముందంజలో ఉన్నారు. ప్రతి రౌండ్‌లో ప్రత్యర్థులపై స్పష్టమైన ఆధిక్యతను కనబర్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత రెండో స్థానంతో సరిపెట్టుకున్నారు. -మిగతా2లో

## ఇది భూకంపానికి ముందు వచ్చే చిన్న ప్రకంపన: సీఎం రేవంత్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇచ్చారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎన్ని ఓటములు వచ్చినా .. కాంగ్రెస్ పార్టీ ప్రజల మధ్య మనుగడ సాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి అభినందించి.. సన్మానించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పోలైన ఓట్లలో దాదాపు 51 శాతం కాంగ్రెస్‌కు, 38 శాతం ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు, 8 శాతం బీజేపీలకు వచ్చాయన్నారు. దీని ద్వారా తమ గత రెండేళ్ల పాలనను ప్రజలు పరిశీలిస్తున్నట్లు స్పష్టమైందన్నారు. జీహెచ్ఎంసీ -మిగతా2లో



### జూబ్లీహిల్స్ ఓటర్లకు ధన్యవాదాలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా పరిశీలించి తీర్పు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత హైదరాబాద్ ప్రజల్లో కాంగ్రెస్‌పై నమ్మకం -మిగతా2లో



## పెరూలో బస్సు లోయలో పడి 37 మంది మృతి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పెరూ దేశం అరెక్విపా పర్వత ప్రాంతంలో బస్సు లోయలో పడి 37 మంది ప్రయాణికులు మృతి చెందారు. బుధవారం తెల్లవారుజామున మైనింగ్ జిల్లా నుండి అరెక్విపా వైపు 60 మందికి పైగా ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీ కొట్టింది. దీంతో బస్సు 650 అడుగుల లోతులో పడిపోయింది. 37 మంది అక్కడికక్కడే మృతి చెందగా మిగిలిన వారిని అగ్నిమాపక సిబ్బంది, -మిగతా2లో

## బీఆర్ఎస్ దుష్ప్రచారాన్ని ఓటుతో తిప్పికొట్టారు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తనపై దుష్ప్రచారాన్ని ప్రజలు ఓటుతో తిప్పికొట్టారు అని కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అన్నారు. భారీ మెజార్టీతో గెలిపించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. 24,729 ఓట్ల మెజార్టీతో విజయం సాధించిన ఆయనకు రిటర్నింగ్ అధికారి ధ్రువీకరణ పత్రం అందజేశారు. అనంతరం నవీన్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ. తన విజయం కోసం కృషి చేసిన కాంగ్రెస్ అధిష్ఠానం, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, సీనియర్ నేతలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై నమ్మకంతో ఓట్లు వేశారని అన్నారు. ఈ రోజుతో ఎన్నికలు ముగిశాయన్నారు. అందరం కలిసి మన ప్రాంత -మిగతా2లో

## డిసెంబర్ 8,9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహించబోతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ సమ్మిట్ గురించి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొని పలు అంశాల మీద చర్చించారు. సమీక్షలో ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏమన్నారంటే. -మిగతా2లో

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపుపై కిషన్ రెడ్డి సంచలన కామెంట్స్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. జూబ్లీహిల్స్‌లో తాము ఎప్పుడూ ఒక కార్పొరేటర్ కూడా గెలవలేదని... స్వాతంత్ర్యం వచ్చినప్పుడు నుంచి ఎప్పుడు గెలవలేదని అన్నారు. తాము ఉన్నంతలో ప్రయత్నం చేశామని చెప్పారు. ఎంఐఎం మద్దతు, డబ్బుతోనే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని అన్నారు. ప్రత్యేక పరిస్థితులలో జూబ్లీహిల్స్ ఎన్నికలు జరిగాయని.. తమ పార్టీ అక్కడ బలహీనంగా ఉందని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో ఓటమిని విశ్లేషించుకుంటామని అన్నారు. -మిగతా2లో






## బిహార్ విజయం... ఆల్ టైమ్ రికార్డ్: ప్రధాని మోదీ

### కట్టా సర్కార్ ఇక ఎప్పటికీ అధికారంలోకి రాదు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఎన్డీయే ప్రభుత్వానికి ప్రజామోదం ఉండటం వల్లే బిహార్‌లో ఘనవిజయం సాధించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బిహార్‌లో ఎన్డీయే సర్కార్ అఖండ విజయం సాధించడంతో ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రధాని -మిగతా2లో

## రాఘోపూర్‌లో తేజస్వీ యాదవ్‌తో దోబూచులాడిన విజయం




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కౌంటింగ్ మొదట్లో ఫలితాలు తేజస్వీకి అనుకూలంగానే వచ్చాయి. కానీ 20 నిమిషాల తరువాత పరిస్థితి తారుమారైంది. మొదట్లో ఆయనకు 893 ఓట్ల ఆధిక్యం లభించగా 11 గంటలకు పరిస్థితి తలకిందులైంది. బీజేపీ అభ్యర్థి సతీశ్ అనూహ్యంగా పుంజుకుని 1273 ఓట్ల లీడ్‌లోకి వచ్చారు. ఆ తరువాత నుంచీ గెలుపు తేజస్వీతో దోబూచులాడింది. మధ్యాహ్నానికి తేజస్వీ యాదవ్ 2288 ఓట్ల మేర వెనకబడ్డారు. 2లో

## అవే కాంగ్రెస్‌ను గెలిపించాయ్..

### జూబ్లీహిల్స్ ఫలితంపై మంత్రి సీతక్క



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ గెలుపు దాదాపు ఖాయమవడంతో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకుంటున్నారు. ఇక జూబ్లీహిల్స్ ఫలితంపై మంత్రి సీతక్క ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ఎవరేమి చేశారో జూబ్లీహిల్స్ ప్రజలకు తెలుసన్నారు. 10 ఏళ్లు ఏమి చేయలేని బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసినా కూడా ప్రజలు విశ్వసించలేదని అన్నారు. మంత్రివర్గం, కార్యకర్తలు ప్రజలతో ఉన్నారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి పక్కా లోకల్ బీసీ బిడ్డ అని.. అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ సెంటిమెంట్‌ను రగిలించినా కూడా ప్రజలు విశ్వసించలేదని తెలిపారు. → 2లో

## కర్మ హిట్స్ బ్యాక్..

### ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో వివాదాస్పద ట్వీట్ చేశారు. ఎక్స్ వేదికగా (కర్మ అనుభవించాల్సిందే) అంటూ సంచలన ట్వీట్ చేశారు. ప్రస్తుతం కవిత చేసిన ట్వీట్ రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఎమ్మెల్సీ కవిత ఎవరినీ ఉద్దేశించి ఈ ట్వీట్ చేశారు?, ఆ ట్వీట్ వెనక ఆంతర్యం ఏంటి?, బీఆర్ఎస్ 2లో




## తెలంగాణలో ఎముకలు కొరికే చలి..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** చలికి జనం వణికిపోతున్నారు. తెలంగాణలో చలి తీవ్రత తారాస్థాయికి చేరుతోంది. నిన్నటి నుంచి ఉష్ణోగ్రతలు మరింత పడిపోతున్నాయి. ఐఎండీ ప్రకారం నవంబర్ 17 వరకు చలి తీవ్రత ఎక్కువగా కొనసాగే అవకాశం ఉంది. తెలంగాణ వ్యాప్తంగా ఈ సీజన్‌లో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా రాత్రి ఉష్ణోగ్రతలలో తగ్గుదల ఎక్కువగా ఉంటుందని, నవంబర్ 18 మిగతా2లో



# జూబ్లీహిల్స్ బైపోల్.. నవీన్ కుమార్ యాదవ్ విక్టరీ

**-మొదటిపేజీ తరువాయి:** అదే విధంగా బీజేపీ పోటీదారుడు లంకల దీపక్ రెడ్డి మూడో స్థానంలో ఉన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉపఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. ఈనెల 11న ఎన్నికల నిర్వహించగా 48.49 పోలింగ్ శాతం నమోదైంది. దేశవ్యాప్తంగా జరిగిన బైపోల్ ఎన్నికల పోలింగ్ తో పోలిస్తే..అత్యల్పంగా పోలింగ్ శాతం జూబ్లీహిల్స్ లో నమోదైంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం దాదాపు 4లక్షల ఓటర్లు ఉన్నారు.

## పెరూలో బస్సు లోయలో పడి 37 మంది మృతి

**-మొదటిపేజీ తరువాయి:** పోలీసులు వారిని సమీప హాస్పటల్‌కు తరలించారు. డ్రైవర్ మద్యం సేవించడం, రోడ్డు అస్తవ్యస్తంగా ఉండటమే ప్రమాదానికి కారణమని స్థానిక అధికారులు తెలిపారు. అయితే సరైన రోడ్లు లేక, డ్రైవర్లు నిర్లక్ష్యంగా వాహనాలు నడపటంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. గత సంవత్సరం పెరూలో రోడ్డు ప్రమాదాల్లో 3వేలకు పైగా మరణించారని డెత్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ సంస్థ ప్రకటించింది.

## బీఆర్ఎస్ దుష్ప్రచారాన్ని ఓటుతో తిప్పికొట్టారు: నవీన్ యాదవ్

**-మొదటిపేజీ తరువాయి:** అందరం కలిసి మన ప్రాంత అభివృద్ధి కోసం పనిచేద్దాం అని పిలుపునిచ్చారు. భారత రాష్ట్రసమితి నేతలు తనపై తప్పుడు ఆరోపణలు చేశారని, ఆ పార్టీ చేసిందేమీ లేకనే ప్రచారంలో చెప్పుకోలేదు అని, కేవలం తన గురించి దుష్ప్రచారం చేసి గెలవాలని బీఆర్ఎస్ చూసిందని ఆరోపించారు. అన్ని దుష్ప్రచారాలను ప్రజలు ఓటుతో తిప్పికొట్టారు అని చెప్పారు. బెదిరిస్తే ప్రజలు ఓటు వేసే రోజులు ఎప్పుడో పోయాయన్నారు. తనను నమ్మి ఓట్లు వేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు 98,988 ఓట్లు, భారత రాష్ట్రసమితి అభ్యర్థి మాగంటి సునీతకు 74,259 ఓట్లు, బిజెపి అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి 17,061 ఓట్లు పోలయ్యాయి.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపుపై కిషన్ రెడ్డి సంచలన కామెంట్స్

**-మొదటిపేజీ తరువాయి:** ఓల్డ్ సిటీలో కూడా ఏ పార్టీ గెలవదన్నారు. ప్రజా తీర్పును తాము శిరసా వహిస్తామన్నారు. ఎంఐఎం సహకరించడం వల్లే కాంగ్రెస్ పార్టీ గెలిచిందని వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఏం చేశాడని అనుకూలంగా ఆయనకు ఓటేయాలని ప్రశ్నించారు. రెండు పార్టీలు కూడా కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాయని ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదని... దీనిపై తాము ఫిర్యాదు చేస్తామన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికలపై దృష్టిపెట్టామని.. జీహెచ్ఎంసీ మేయర్ పదవి గెలుచుకోవడమే తమ లక్ష్యమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## రాఘోపూర్‌లో తేజస్వీ యాదవ్‌తో దోబూచులాడిన విజయం

**-మొదటిపేజీ తరువాయి:** ఆ తరువాత కూడా బీజేపీ నేత సతీశ్ కుమార్ తన ఆధిక్యాన్ని అంతకంతకూ పెంచుకుంటూ వెళ్లారు. 3.30 గంటల సమయంలో ఏకంగా 7 వేల ఓట్ల ముందంజలోకి వచ్చారు. ఆ తరువాత అరగంటకు ఏకంగా 9 వేల ఓట్ల ఆధిక్యంలోకి వచ్చారు. ఆ తరువాత సీన్ తిరగబడటంతో తేజస్వీకి ఊరట కలిగించింది. సతీశ్ కుమార్ యాదవ్‌పై తేజస్వీ 11 వేల ఓట్ల మెజారిటీతో పైచేయి సాధించడంతో ఆయన మద్దతుదారులు ఊపిరి పీల్చుకున్నారు. మొత్తం 32 రౌండ్ల ఓట్ల కౌంటింగ్ జరగ్గా 29 రౌండ్లకు తేజస్వీ గెలుపు ఖరారయిపోయింది. రాఘోపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో తేజస్వీ యాదవ్ 2015, 2020 ఎన్నికల్లో సతీశ్ కుమార్ యాదవ్‌పై వరుసగా గెలుపొందారు. తాజా ఎన్నికల్లో కౌంటింగ్ ట్రెండ్స్ కాస్త టెన్షన్ పెట్టినా చివరకు విజయం ఆయననే వరించింది. వాస్తవానికి ఈ నియోజకవర్గం లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబానికి కంచుకోటగా ఉంది. 1995, 2000లో జరిగిన ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి గెలిచిన లాలూ ప్రసాద్ యాదవ్ ముఖ్యమంత్రి అయ్యారు. ఆ తరువాత మూడు పర్యాయాలు లాలూ సతీమణి ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్నారు. అయితే, సతీశ్ యాదవ్ మాత్రం వెనక్కు తగ్గకుండా ఎన్నికలు జరిగిన ప్రతిసారీ లాలూ కుటుంబ ఆధిపత్యానికి సవాలు విసురుతున్నారు. ఇక ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి విజయం ఖరారైపోయిన విషయం తెలిసిందే.

## తెలంగాణలో ఎముకలు కొరికే చలి..

**-మొదటిపేజీ తరువాయి:** నవంబర్ 18 వరకూ చలిగాలులు ఎక్కువగా వీస్తాయని కూడా వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. సిర్పూర్ ప్రాంతంలో 10.2 డిగ్రీల అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్ 11.1 డిగ్రీల వద్ద ఉంది. ఉష్ణోగ్రతలు సాధారణ సగటు కంటే 2 నుంచి 4 డిగ్రీలు తక్కువగా పడిపోయాయి. అటు, రాజధాని హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు 13 డిగ్రీల నుంచి 15 డిగ్రీల మధ్య ఉంటున్నాయి. శేరిలింగంపల్లిలో అతి తక్కువగా 13.2డిగ్రీలు, సికింద్రాబాద్‌లో 14.8 డిగ్రీలు ఉన్నాయి. ఉత్తరాది నుండి కొనసాగుతున్న పొడి గాలులు, క్లియర్ స్కై, రాత్రిపూట చలి తీవ్రతకు కారణమవుతున్నాయని ఐఎండీ అధికారులు అంటున్నారు. వచ్చే నాలుగు రోజుల్లో తెలంగాణలో కనిష్ట ఉష్ణోగ్రతలు 8-10 డిగ్రీలకి పడిపోవచ్చని, హైదరాబాద్‌లో నవంబర్ 14 నుంచి 18 మధ్య పశ్చిమ, ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో 11 డిగ్రీల నుంచి 13 డిగ్రీల మధ్య అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెబుతున్నారు. ప్రజలు ముందుగా పలు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# ఇది భూకంపానికి ముందు వచ్చే చిన్న ప్రకంపన: సీఎం రేవంత్

**-మొదటిపేజీ తరువాయి:** జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలు వస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో పార్టీ గెలుపు.. తమ బాధ్యతను పెంచిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో తమకు సానుకూల ఫలితాలు రాలేదని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. ప్రజల మన పని తీరును గమనించి తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో అనేక సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. అయితే తమపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం ఎవరి పాత్ర వారు పోషిద్దామని ప్రతిపక్షాలకు ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. హైడ్రా, ఈగల్ వంటివి ప్రజల కోసం తీసుకు వచ్చామన్నారు. కానీ వాటిపైనే ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఈ విష ప్రచారం ఆపాలంటూ బీఆర్ఎస్ నేతలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి బీఆర్ఎస్ అడ్డు తగులుతోందన్నారు. జూబ్లీహిల్స్‌లో తమ గెలుపు రెండేళ్ల పాలనకు ప్రతిఫలమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇప్పటికైనా అర్థం చేసుకుని సహకరించాలంటూ బీఆర్ఎస్, బీజేపీలకు సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి సహాయ నిరాకరణ చేస్తున్నారని విమర్శించారు. కిషన్‌రెడ్డికి వచ్చిన ఓట్లలో 25 శాతం మాత్రమే ప్రస్తుతం వచ్చాయన్నారు. ఇది భూకంపానికి ముందు వచ్చే చిన్న ప్రకంపన లాంటిదని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఇప్పుడు అప్రమత్తం కాకపోతే కిషన్‌రెడ్డి భూ స్థాపితం అవుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా తన పద్ధతి మార్చుకోవాలంటూ కిషన్ రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ ఎన్నికల ఫలితాల్లో ఎవరి పాత్ర ఏమిటో, ఎవరి బాధ్యత ఏమిటో ప్రజలు స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అనుచిత భాషతో అబద్ధాలను బీఆర్ఎస్ ప్రచారం చేసిందని తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌ను నియంత్రించడానికి ఈగల్ ఫోర్స్ తీసుకు వచ్చామని వివరించారు. కబ్జాలను అడ్డుకోవడానికి హైడ్రా తీసుకువచ్చామన్నారు. అయితే నగరాభివృద్ధికి బీఆర్ఎస్ సహకరించకపోగా అడ్డుపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఎన్నికలప్పుడే రాజకీయ విమర్శలు చేస్తామన్నారు. తెలంగాణ సచివాలయానికి రావాలంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. రాష్ట్రానికి సంబంధించి కేంద్రంలో పెండింగ్ ఉన్న అంశాలపై చర్చిద్దామని కిషన్ రెడ్డిని కోరారు. ఈ మేరకు కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్ వివరాలపై ఉన్నతాధికారులతో సమీక్షించి నివేదిక సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను సీఎం రేవంత్ ఆదేశించారు.

# జూబ్లీహిల్స్ ఓటర్లకు ధన్యవాదాలు: సీఎం రేవంత్‌రెడ్డి

**-మొదటిపేజీ తరువాయి:** కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా పరిశీలించి తీర్పు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత హైదరాబాద్ ప్రజల్లో కాంగ్రెస్‌పై నమ్మకం పెరుగుతోందన్నారు. జూబ్లీహిల్స్‌లో విజయం అందించిన ప్రజలకు ఈ సందర్భంగా సీఎం ధన్యవాదాలు తెలిపారు. నవీన్ యాదవ్ విజయం కోసం కృషి చేసిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా పరిశీలించి తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పాల్గొన్నారు. ఈ తీర్పుతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తన ప్రవర్తనలో మార్పు తెచ్చుకోవాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ద్వారా బకాయిలుపడిన నిధులు వచ్చే విధంగా తమకు సహకారం అందించాలని కోరారు. ఎంపీలుగా బీజేపీ నాయకులను గెలిపించిన ప్రయోజనం లేదని విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి డిపాజిట్ గల్లంతు అయిందని తెలియజేశారు. ఇకనైనా బీజేపీ బుద్ధిమార్చుకొని రాష్ట్ర అభివృద్ధికి తమతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా హరీష్ రావు అసహన్ని, కేటీఆర్ అహంకారాన్ని తగ్గించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అధికారం ఏ కుటుంబానికి శాశ్వతం కాదన్నారు. ప్రజలు కేటీఆర్ కుటుంబాన్ని గమనిస్తున్నారని, జనరల్ ఎన్నికలకు టైం ఉందని, అప్పటి వరకు ఓపికతో ఉండాలని చెప్పారు. సోషల్ మీడియా ద్వారా అవాస్తవాలు ప్రచారం చేసారని, ఫేక్ న్యూస్‌తో బీఆర్ఎస్ కుట్రలు చేసిందని మండిపడ్డారు.

# డిసెంబర్ 8,9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

**-మొదటిపేజీ తరువాయి:** 'ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా Telanga Rising- 2025 నిర్వహించుకుంటున్నాం. డిసెంబర్ 8న ప్రజా ప్రభుత్వ రెండో వార్షికోత్సవం వైభవంగా నిర్వహించాలి. డిసెంబర్ 9 న Telanga Rising-2047 పాలసీ డాక్యుమెంట్ ను ఆవిష్కరించుకోబోతున్నాం. తెలంగాణ భవిష్యత్ కు రోడ్ మ్యాప్ రూపొందించుకోబోతున్నాం. పాలసీ ఆధారంగానే భవిష్యత్ నిర్ణయాలను తీసుకునేందుకు వీలుంటుంది. పాలసీ డాక్యుమెంట్ తో పెట్టుబడిదారులకు ఒక స్పష్టత వస్తుంది. శాఖల వారీగా పాలసీలకు సంబంధించి సమ్మిట్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఈ నెలాఖరులోగా శాఖల వారీగా పాలసీ డాక్యుమెంట్ సిద్ధం చేయాలి. ఈ గ్లోబల్ సమ్మిట్ కు వివిధ దేశాల ప్రతినిధులను ఆహ్వానించండి. వివిధ దేశాల ప్రతినిధులు వస్తున్న నేపథ్యంలో సెక్యూరిటీ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# అవే కాంగ్రెస్‌ను గెలిపించాయ్.. జూబ్లీహిల్స్ ఫలితంపై మంత్రి సీతక్క

**-మొదటిపేజీ తరువాయి:** మాగంటి గోపీనాథ్ సతీమణి, పిల్లలను ముందు పెట్టినా కూడా ప్రజలు విశ్వసించలేదన్నారు. గతంలో పీజేఆర్ చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసని చెప్పుకొచ్చారు. కేటీఆర్ బుల్డోజింగ్ అని ప్రచారం చేసినా ప్రజలు నమ్మలేదన్నారు. తాము ఎవరిని బుల్డోజ్ చేయలేదని స్పష్టం చేశారు. నగరం మునిగిపోకుండా ఉండేందుకు ప్రజల ప్రయోజనాల దృష్టిలో హైడ్రాను ఏర్పాటు చేశామని వెల్లడించారు. నవీన్ యాదవ్‌కు ప్రజలు అవకాశం ఇచ్చారని తెలిపారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ అభివృద్ధి చేయలేదని విమర్శించారు. డ్రగ్స్ క్లబ్స్ పబ్స్‌ను కేటీఆర్ తెచ్చారని ఆరోపించారు. వాటికి ముగింపు పలకాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారని అన్నారు. అందుకే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని తెలిపారు. తాము చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌ను గెలిపించాయని అన్నారు. సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తమ గెలుపు మంత్రాలుగా పనిచేశాయన్నారు. సీఎం, కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుకు ఈ విజయం ఫలితమన్నారు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని మంత్రి సీతక్క వ్యాఖ్యలు చేశారు.

# కర్మ హిట్స్ బ్యాక్.. ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్..

**-మొదటిపేజీ తరువాయి:** ప్రస్తుతం కవిత చేసిన ట్వీట్ రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఎమ్మెల్సీ కవిత ఎవరినీ ఉద్దేశించి ఈ ట్వీట్ చేశారు?, ఆ ట్వీట్ వెనక ఆంతర్యం ఏంటి?, బీఆర్ఎస్ ఓటమిని ఉద్దేశిస్తూ ఆమె ఈ ట్వీట్ చేశారా? అనే చర్చ జరుగుతోంది. ఇటీవల మీడియా ముందుకు వచ్చి మాజీ మంత్రి హరీష్ రావు, ఎంపీ సంతోష్ కుమార్ పై కవిత సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. అయితే బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన కవిత.. జాగృతి జనం బాట కార్యక్రమంతో ప్రజల్లోకి వెళు తున్నారు. అటు అధికార పార్టీతో పాటు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను టార్గెట్ చేస్తూ కవిత విమర్శల దాడులు చేస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు కవిత త్వరలో సొంత పార్టీ పెడతారనే వార్తలు కూడా వస్తున్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా జరిగిన ఉపఎన్నికలో తమ పార్టీ సిట్టింగ్ స్థానమైన జూబ్లీహిల్స్ గద్దెను బీఆర్ఎస్ కోల్పోయింది. దాదాపు 24 వేల ఓట్ల మెజారిటీ ఇచ్చి జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థికి పట్టం కట్టారు. **కలిసిరాని ఉపఎన్నికలు!** బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా చెప్పబడే హైదరాబాద్.. మెల్లిగా తన దిశను మార్చుకుంటున్నట్లు కనిపిస్తోంది. హైదరాబాద్ లో అనివార్యం అయిన ఉపఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి కలిసిరావడం లేదనే చర్చ ఆ పార్టీ నేతల నుంచే వినిపిస్తోంది. గత ఏడాది బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతితో కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఉపఎన్నిక వచ్చిన సంగతి తెలిసిందే.. అయితే ఆ ఉపఎన్నికలో బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన శ్రీగణేష్ విజయం సాధించారు. తాజాగా మాగంటి గోపినాథ్ మృతితో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వస్తే.. ఈ ఉపఎన్నికలో కూడా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించారు. తెలంగాణలో జరిగిన రెండు ఉపఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగా.. రెండు సిట్టింగ్ స్థానాలను బీఆర్ఎస్ పార్టీ కోల్పోయింది.

# బిహార్ విజయం.. ఆల్ టైమ్ రికార్డ్: ప్రధాని మోదీ..

**-మొదటిపేజీ తరువాయి:** ఈ సందర్భంగా ప్రధానికి పార్టీ కార్యాలయం వద్ద ఘనస్వాగతం లభించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 243 స్థానాలకు గానూ ఎన్డీయే సుమారు 202 సీట్లు కైవసం చేసుకోగా.. తేజస్వి సారథ్యంలోని మహాగఠ్‌బంధన్ కేవలం 35 సీట్లతో ఘోర వైఫల్యాన్ని చవిచూసింది. బిహార్ ప్రజలు ఎన్డీయేకు చారిత్రక తీర్పు ఇచ్చారని ప్రధాని తన ప్రసంగంలో పేర్కొన్నారు. కట్టా సర్కార్ ఇక ఎప్పటికీ అధికారంలోకి రాదని విపక్ష కూటమికి చురకలు అంటించారు. భవిష్యత్తులో అసాధారణమైన అభివృద్ధిని రాష్ట్రం చూడనుందని భరోసా ఇచ్చారు. ఎన్డీయేకు 2010 తర్వాత అసాధారణమైన తీర్పును ఈరోజు ప్రజలు ఇచ్చారని, ఎన్డీయేలోని అన్ని పార్టీల తరఫున తాను వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. బిహార్‌లోని కొన్ని పార్టీలు బుజ్జగింపు రాజకీయాల కోసం మహిళలు, యూత్ ను వాడుకునే వారని, అయితే ఈ ఫార్ములా ఇప్పుడు బెడిసికొట్టిందని అన్నారు. దేశంలో యువ జనాభా అత్యధికంగా ఉన్న రాష్ట్రాల్లో బిహార్ ఒకటని, ఇందులో అన్ని కులాలు, మతాలకు చెందిన వారున్నారని మోదీ చెప్పుకొచ్చారు. వారి కోరికలు, ఆకాంక్షలు, కలలకు గతంలోని జంగిల్‌రాజ్ సర్కార్ గండికొట్టిందని చెప్పారు. ఇప్పుడు ప్రజలు బిహార్ అభివృద్ధికి ఓటు వేశారని అన్నారు. తన ప్రచారంలో రికార్డు స్థాయిలో ఓటింగ్‌లో పాల్గొనాలని తాను విజ్ఞప్తి చేశానని, అందుకు తగినట్టుగానే అన్ని రికార్డులను ఓటర్లు బ్రేక్ చేశారని ప్రశంసించారు. గౌరవప్రదమైన బీహార్‌కే తాము మొదటి ప్రాధాన్యత ఇస్తామని ప్రధాని హామీ ఇచ్చారు.

## ఉరి వేసుకుని పోలీస్ కానిస్టేబుల్ ఆత్మహత్య

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఖమ్మం నగరంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో స్పెషల్ బ్రాంచ్ వింగ్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న ధారావత్ బాలాజీ ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం సాయంత్రం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో చోటుచేసుకుంది. బాలాజీ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కామేపల్లి మండలం బాసిక్‌నగర్ తండాకు చెందిన ధారావత్ బాలాజీ (40) గత కొంతకాలంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఆదిత్య నగర్‌లో నివాసం ఉంటున్నాడు. స్పెషల్ బ్రాంచ్ వింగ్‌లో కానిస్టేబుల్ గా పని చేస్తున్నాడు. అతడికి ముగ్గురు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నాడు. మధ్యాహ్నం వేళ ఎవరు లేని సమయంలో తన సొంత ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బాలాజీ పిల్లలు పాఠశాల నుండి వచ్చి తలుపు తీసే సమయంలో ఫ్యానుకు ఉరివేసుకుని ఉన్న తండ్రిని చూసి ఒక్కసారిగా అరవడం జరిగింది. విషయం తెలుసుకున్న చుట్టుపక్కల వాళ్లు వచ్చి చూసి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న రూరల్ సీఐ ముష్కరాజ్, ఎస్ఐ రాయుడు మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల తరలించారు. బాలాజీ మృతికి కారణాలను తెలుసుకునే పనిలో పోలీసు అధికారులు నిమగ్నమయ్యారు.

# జూబ్లీహిల్స్‌లో జన్నారం పట్టు: టీపీసీసీ నేత కత్తెరపాక రాజేష్ ధీమా!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి నవంబర్14:**

మంచిర్యాల: తెలంగాణ రాజకీయ చదరంగంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల సాధించిన విజయం కేవలం రాజధానికే పరిమితం కాకుండా, మారుమూల ప్రాంతాల నేతల్లోనూ నూతనోత్తేజాన్ని నింపుతోంది. ముఖ్యంగా మంచిర్యాల జిల్లా, జన్నారం మండలానికి చెందిన టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ స్టేట్ జాయింట్ కన్వీనర్ కత్తెరపాక రాజేష్, జూబ్లీహిల్స్ గెలుపుపై వ్యక్తం చేసిన ఆనందం, చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి.

**మారుమూల నుంచి మహానగరం దాకా ప్రచారం:**

ఎన్నికల ప్రచారం సందర్భంగా రాజేష్, జన్నారం నుంచి సుమారు 300 కి.మీ. దూరం ప్రయాణించి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే మకాం వేశారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ సెగ్మెంట్‌లో ఇంటింటి ప్రచారం, ఓటర్ల ముఖాముఖి సమావేశాల్లో చురుకుగా పాల్గొన్నారు. ఒక మారుమూల ప్రాంత నేతగా, మహానగరంలోని కీలక స్థానంలో విజయానికి కృషి చేయడం... క్షేత్రస్థాయి కార్యకర్తల నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది.

**"గెలుపు రథానికి ఇక ఎదురులేదు!"**

కాంగ్రెస్ విజయ దుందుభి మోగిన వెంటనే కత్తెరపాక రాజేష్ హర్షం వ్యక్తం చేశారు. పార్టీ సాధించిన



విజయాన్ని 'చారిత్రక ఘట్టం'గా అభివర్ణించారు. రాజేష్ మాట్లాడుతూ.. "ప్రజా పాలన అంటే ఏమిటో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ స్వల్ప కాలంలోనే నిరూపించింది. మేము జూబ్లీహిల్స్ వీధుల్లో తిరిగినప్పుడు, ప్రజల్లో మార్పు పట్ల, కాంగ్రెస్ పట్ల ఉన్న విశ్వాసాన్ని కళ్లారా చూశాం. మా కష్టం ఫలించింది. ముఖ్యమంత్రి (ప్రస్తుత సీఎం పేరు) గారి సంక్షేమ పథకాలు, యువత ఆకాంక్షలు నెరవేర్చే విధానాల కారణంగానే ఈ గెలుపు సాధ్యమైంది. జూబ్లీహిల్స్ గెలుపు కేవలం ఒక్క స్థానం గెలుపు కాదు, ఇది రాష్ట్రమంతటా రాబోయే విజయాలకు నాంది. కాంగ్రెస్ విజయ రథానికి ఇక ఎదురే లేదు," అంటూ ఆయన భవిష్యత్తుపై అపారమైన విశ్వాసాన్ని



వ్యక్తం చేశారు.ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర సంయుక్త కన్వీనర్‌గా రాజేష్, ఈ విజయం దళితులు, అణగారిన వర్గాలపై కాంగ్రెస్ పార్టీ చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని, జూబ్లీహిల్స్ విజయం ఈ వర్గాల మద్దతును కూడా స్పష్టం చేస్తోందని ఆయన వివరించారు. సారాంశం: జన్నారం నేత కత్తెరపాక రాజేష్ పడ్డ శ్రమ, ఆయన మాటల్లోని ధీమా... కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయి నాయకత్వం ఎంత బలంగా ఉందో తెలియజేస్తోంది. ఈ విజయం ఆయనకు, ఆయన ప్రాంత కార్యకర్తలకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని చెప్పడంలో సందేహం లేదు.

# ముంబై-నేషనల్ హైవే 65 పనులను వేగవంతం చేయాలి

**సర్వీస్ రోడ్డు మధ్యలో ఉన్న హైటెన్షన్ స్తంభాలు, అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించండి**

**ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి**

**పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 14 తెలంగాణ పత్రిక**

ముంబై నేషనల్ హైవే 65 విస్తరణ, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి సంబంధిత శాఖలకు సూచించారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రపురంలో తన స్వగృహంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, జిహెచ్ఎంసీ, హెచ్ఎండిఏ, ట్రాఫిక్, ట్రాన్స్‌కో, టీజీఐఐసీ, టీజీఎస్పీడీసీఎల్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. అనంతరం అధికారులు వెంట రోడ్డు పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.

**ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ**

"హైవే రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలి. హైవేకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు మార్కింగ్ ఏరియాలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను వెంటనే తొలగించాలి. పనుల్లో వేగం పెంచి ప్రజలకి అసౌకర్యం లేకుండా పూర్తి చేయాలి" అని సూచించారు.అవసరమైన ప్రాంతాల్లో



ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే హెచ్ఎండిఏ అధికారులు సర్వీస్ రోడ్డు పనులు ప్రారంభం కాకముందే వాటర్ వర్క్స్ పూర్తి చేయాలని సూచించారు.

**"సర్వీస్ రోడ్డు మధ్యలో హైటెన్షన్ స్తంభాలా?"**

సర్వీస్ రోడ్డు ప్రాంతంలో కొత్తగా హైటెన్షన్ స్తంభాలు ఏర్పాటు చేసిన విషయంపై ఎమ్మెల్సీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు."సర్వీస్ రోడ్డు మధ్యలో హైటెన్షన్ స్తంభాలు పెడితే ప్రజలకు భవిష్యత్తులో తీవ్రమైన



ఇబ్బందులు తలెత్తుతాయి. ట్రాఫిక్ సమస్యలు పెరుగుతాయి. వెంటనే ఈ స్తంభాలను తొలగించాలి" అని అధికారులను ఆదేశించారు.అలాగే సర్వీస్ రోడ్డు మార్కింగ్ ఏరియాలో ఉన్న హోర్డింగ్స్, అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, అండర్‌పాస్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా లైబ్రరీ వారోత్సవాలు ప్రారంభం

**గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలు : ప్రిన్సిపల్ డా. వద్లూరి శ్రీనివాస్**

**పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 14 తెలంగాణ**

పటాన్చెరు పట్టణంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైబ్రరీ వారోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వారోత్సవాలు నవంబర్ 14 నుండి 20 వరకు కొనసాగనున్నాయి. వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయాల ప్రాధాన్యతను చాటి చెప్పే వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ప్రిన్సిపల్ డాక్టర్ వద్లూరి శ్రీనివాస్ తెలిపారు. ఉత్సవాలను ప్రారంభించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ప్రిన్సిపల్ శ్రీనివాస్గ్రంథాలయంలోని ప్రతి



పుస్తకం విద్యార్థి భవిష్యత్తు నిర్మాణానికి దోహదం చేస్తుందన్నారు. పుస్తక పఠనాన్ని నిత్యజీవితంలో అలవాటుగా చేసుకోవాలని, పఠనం వల్ల మానసిక ఉల్లాసం, విజ్ఞానాభివృద్ధి, సమయం కేటాయించే శక్తి పెరుగుతాయని అన్నారు. ఉద్యోగ అన్వేషణలో, పోటీ పరీక్షల్లో పుస్తకాలు అపారమైన జ్ఞానాన్ని అందిస్తాయని, రోజువారీ తెలుగు-ఇంగ్లీష్ పత్రికల అధ్యయనం పఠనశక్తిని పెంచి కమ్యూనికేషన్ స్కిల్స్, భాషా ప్రావీణ్యతను మెరుగుపరుస్తుందని సూచించారు.ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి డాక్టర్ జక్కుల విమల సమన్వయం చేశారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు డాక్టర్ నోముల యోగిబాబు, డాక్టర్ పూనమ్ కుమారి, డాక్టర్ ఏ. వెంకటేశం, డాక్టర్ జి. మల్లిక, డాక్టర్ సుజాత, డాక్టర్ షరీఫ్, డాక్టర్ కరుణకుమారి, డాక్టర్ శివ దీప్తి తదితరులు పాల్గొన్నారు. సుమారు 300 మంది విద్యార్థులు ఈ ప్రారంభ కార్యక్రమంలో భాగమయ్యారు.

# కార్తీక మాసం శుక్రవారం సందర్భంగా.
# అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ



**-కొణతం చిన్న వెంకటరెడ్డి మంజుల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో**

**నేరేడుచర్ల, నవంబర్ 14 తెలంగాణ పత్రిక**

హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదాన ప్రసాద వితరణ కార్తీకమాసం



సందర్భంగా శుక్రవారం రోజు అన్న ప్రసాద దాత కొనతం చిన్న వెంకటరెడ్డి మంజుల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొణతం కృష్ణారెడ్డి, గురు స్వామి చిన్నపల్లి శ్రీనివాస్, బుజునూరు సైదిరెడ్డి, దొంతి రెడ్డి వెంకటరమణారెడ్డి, అయ్యప్ప స్వాములు మన్నెం దుర్గారావు,యారవ సురేష్, గుంజ సురేష్, బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డి తిరుపతిరావు,మచ్చ శ్రీనివాస్,కిషోర్, సుఖేందర్,. సాయి,రవి, రాకేష్, గోపి, సంతో రెడ్డి, కమిటీ సభ్యులు ఉప్పల లక్ష్మారెడ్డి, ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి, దేవులపల్లి శంకరాచారి, అయ్యప్ప స్వాములు భక్తులు తాళ్ల సురేష్ రెడ్డి, కొణతం రాంరెడ్డి, అరె కృష్ణ రెడ్డి, రామ్ రెడ్డి పురుషోత్తం రెడ్డి, రాంబాబు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిస్థితి బాగాలేక చెట్టు ఉరివేసుకొని మృతి

**గొల్లపల్లి నవంబర్ 14 తెలంగాణ పత్రిక**



గొల్లపల్లి మండలం లోని రంగాదామునిపల్లి గ్రామానికి చెందిన ఈర్తి హనుమంతు, సం,47 గత కొన్ని సంవత్సరాలుగా ఆనారోగ్యంతో మానసిక పరిస్థితి బాగాలేక శు క్రవారం ఉదయం గ్రామ శివారులో చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడ నీ భార్య మల్లవ్వ ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ వి,వెంకటేష్ తెలిపారు.

## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి అఖండ విజయం సాధించడం పట్ల కాజా నవీన్ హర్షం

**కూకట్‌పల్లి నవంబర్ 14 (తెలంగాణ పత్రిక)**



జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాల్లో కాంగ్రెస్ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ అఖండ విజయం సాధించడం పట్ల కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కాజా నవీన్ హర్షం వ్యక్తం చేశారు. కేపీహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ లో శుక్రవారం కాజా నవీన్ మాట్లాడుతూ, తన మిత్రుడు యువకుడైన నవీన్ యాదవ్ రికార్డ్ స్థాయిలో మెజార్టీ సాధించి సంచలన విజయం సొంతం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ సర్కార్ అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలే నవీన్ యాదవ్ గెలుపునకు దోహదపడ్డాయని చెప్పారు. కూకట్ పల్లి పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, 114 డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేసి ఓటర్ల మద్దతు కూడగట్టి మంచి ఫలితాలు సాధించామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే ఏ ఎన్నికలైనా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులదే విజయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతిఒక్కరికి కాజా నవీన్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## జూబ్లీహిల్స్ గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డా : నాయినేని చంద్రకాంతరావు

**కూకట్‌పల్లి నవంబర్ 14 (తెలంగాణ పత్రిక)**



జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాల్లో ఎమ్మెల్యేగా వి.నవీన్ యాదవ్ గెలుపొందిన సందర్భంగా శుక్రవారం వివేకానందనగర్ 122 డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంతరావు ఆధ్వర్యంలో పీజేఆర్ విగ్రహం వద్ద, వివేకానందనగర్ కమాన్ వద్ద విజయోత్సవ వేడుకలు జరుపుకున్నారు. నాయినేని చంద్రకాంతరావు ఆధ్వర్యంలో పెద్దఎత్తున బాణాసంచా కాల్చి కాంగ్రెస్ కార్యకర్తలు ఒకరినొకరు మిఠాయి తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రకాంతరావు మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం కొనసాగుతుందని, ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సంజీవరెడ్డి, లింగయ్య, లక్ష్మీనరసయ్య, మల్లయ్య ఇబ్రహీం, ఆల్వాల భాస్కర్, ముకయ్య, చందుసాగర్, పర్శరాములు, శివసాగర్, కచ్చిగళ్ల రమేష్, దుర్గరావు, మల్లేష్, యాదగిరి, యూసఫ్, హనుమంతు, బాషిపాక యాదగిరి, మందుల నాగరాజు, రాజు, సామ్ సన్, లక్ష్మణ్, స్వరూప, రాధాబాయ్, కవిత తదితరులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలను సందర్శించిన డీఈవో సంతృప్తి వ్యక్తం చేశారు

**సంగారెడ్డి నవంబర్ 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....**



సంగారెడ్డి మండలంలోని కల్పవూరు ప్రాథమిక, ఉన్నత పాఠశాలను శు క్రవారం డిఇఓ, వెంకటేశ్వర్లు సందర్శించారు. ఆయన పాఠశాల పరిసరాలు, మరుగుదొడ్ల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు అభ్యసన సమర్థాన్ని పరిశీలించి, వారికి అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి 100 మార్కులు సాధించేలా బోధన చేయాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. పిల్లలందరికీ బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపి డిఇఓ అందరికీ స్వీట్లు పంచి పెట్టడం జరిగినది. ప్రతి విద్యార్థి అందరూ నేటి బాలలే రేపటి పౌరులని వెంకటేశ్వర్లు బాలలకు హామీ మరియు ధీమా వ్యక్తం చేశారు.

## గణపవరంలో నెహ్రూ 136వ జయంతి వేడుకలు ఘన నివాళి.



కోదాడ : నవంబర్ 14 (తెలంగాణ పత్రిక)

కోదాడ మండలం పరిధిలోని గణపవరం గ్రామంలో శ్రీ వరవర రంగనాయక భాషా నిలయం నందు గ్రంథాలయ చైర్మన్ వట్టికూటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పండిట్ జవహహర్ లాల్ నెహ్రూ 136వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఇర్ల సీతారామరెడ్డి, పాపిశెట్టి సత్యం, గ్రామ శాఖ అధ్యక్షులు జాబిశెట్టి నాగప్రసాద్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండి చిన్నకోటయ్య, దేవాలయ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి, కాసాని సత్యం,కొండ నరసింహారావు, ఇర్ల గోపిరెడ్డి, సాదు రామయ్య, పిడమర్తి బుచ్చాలు, పిడమర్తి సత్యం,నర్సిరెడ్డి,పొట్ట జనార్ధన్ రావు,కుక్కడపు గోపయ్య, ఖదీర్ తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

## విజిలెన్స్ దాడులు చేసిన సీఎంఆర్ దాన్యంలో రైస్ మిల్లుల గోల్మాల్ పట్టించుకోని అధికారులు



నవంబర్ 14 (తెలంగాణ పత్రిక)

రాష్ట్రవ్యాప్తంగా విజిలెన్స్ దాడుల్లో రైస్ మిల్లర్లు భారీగా సిఎంఆర్ ధాన్యాన్ని దారి మళ్లించినట్లు బయటపడింది. నిర్మల్ కట్ట బాలాజీ రైస్ మిల్లు 26 84 మెట్రిక్ టన్నుల (రూ. 6.22 కోట్లు మాయం. సంగారెడ్డిలో 3752. 80 క్వింటల్లు (382 బస్తాలు) తక్కువ గుర్తించి చర్యలకు సూచించారు. వనపర్తి లో రెండు మిల్లులో 1,47,375 బస్తాలు దారి మళ్లింపు తో రూ. 13.67 కోట్లు అక్రమాలు బయటపడ్డాయి. ఇన్ని అక్రమాలు బయట పడుతుండడంతో మరి ఉన్నత అధికారులు గానీ కలెక్టర్లు ఎస్పీలు సబ్ కలెక్టర్లు సిఐలు ఎస్ఐలు. మరియు విజిలెన్స్ అధికారులు ఏం చేస్తున్నట్లు అని ఈ దాడులపై ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు పంచవలసిన బియ్యాన్ని అక్రమంగా అమ్ముకునే కుట్ర పండుతున్న ఈ యొక్క గవర్నమెంట్ను ఏమని చెప్పాలని ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని గోదాములను చూసి విత్తర బోతున్నారు. విజిలెన్స్ అధికారులు సకాలంలో దాడులు చేసి వాటిని ఆపినందుకు ప్రజలు కూడా ధన్యవాదాలు తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం.

సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు..



గొల్లపల్లి నవంబర్ 14 తెలంగాణ పత్రిక

గొల్లపెల్లి మండల కేంద్రంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో బాణాసంచా కాల్చి మితాయి పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్ ఈర్నాల రాజేశ్వరరావు రెవెల్ల లింగయ్య మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి తిరుపతి గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుకొక్కుల జలంధర్ శివయ్య కట్ట లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షులు కాషా గంగాధర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పురంశెట్టి గౌతమ్ ఉపాధ్యక్షులు ఓర్సు విజయ్ పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్ నాయకులు కొండా వెంకటేష్ గౌడ్ ఎల్లాల లింగారెడ్డి బొల్లిశెట్టి నరేష్ బుచ్చిరెడ్డి విజయ్ కసారపు ప్రవీణ్ గౌడ్ గంగాధర్ విక్రమ్ ప్రవీణ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# లిబోధన్ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలోబీహార్ ఎలక్షన్లో 244 సీట్లకు గాను 200 సీట్ల పైచిలు తో గెలుపొందిన బిజెపి పార్టీ

తెలంగాణ దినపత్రిక. బోధన్.. నవంబర్. 14.

నిజాంబాద్ జిల్లా. బోధన్ పట్టణంలోని. బి.హార్ లో గెలుపొందిన బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు. పసుపులేటి గోపి కిషన్ గారి ద్వర్యంలో భారత్ మాతాకీ అంటూ నినాదాలు పలుకుతూ

స్వీట్ మితాయిలు పంచుకోవడం జరిగింది.

భారీ మెజార్టీతో గెలుపొందిన బిజెపి ఎన్డీఏ కూటమి గెలుపు సందర్భంగా బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి బోధన్ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి మితాయి పంపినీ చేసుకొని సంబరాలు చేసుకోవడం జరిగింది నేడు దేశ ప్రజలు దేశ ప్రధాని అయినటువంటి నరేంద్ర మోడీ గారి అభివృద్ధి సంక్షేమ మరియు దేశ భద్రత కోసం నిరంతరం శ్రమిస్తున్నటువంటి తీరును ప్రజలు గమనించి ఓటు రూపంలో నరేంద్ర మోడీ గారికి మద్దతు తెలుపుతూ



నేడు బిఆర్ ప్రజలు ఇచ్చినటువంటి తీర్పును కొనియాడుతూ కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, కోశాధికారి వప్పుల వేణు, కార్యదర్శి సప్పిల్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఎనుగంటి గౌతమ్ గౌడ్, అనిల్, ఫణి, ప్రీతం గౌడ్, బిల్లా విజయ్, సాగర్, శ్రీకాంత్, రాజు, పడాల శ్రీనివాస్, కుమారు ,లోకేష్, ధర్మేందర్ సింగ్, పంజాబ్ సింగ్, పవన్ కళ్యాణ్, భాస్కర్, నవీన్, శంకర్, తదితరులు





పాల్గొన్నారు.

# నేరేడుచర్ల అబ్యాస్ హైస్కూల్ నందు బాలల దినోత్సవ వేడుకలు



పాఠశాల డైరెక్టర్ మేడం ఆధ్వర్యంలో

నేరేడుచర్ల: నవంబర్ 14 తెలంగాణ పత్రిక

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని అభ్యాస్ హై స్కూల్ నందు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ సీతారాం రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల యొక్క



భవిష్యత్తు భావితరాలకు ఆశాజ్యోతి మిగిలాలని కోరడం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు బాగా చదివి స్కూల్ పేరు నిలబెట్టాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఆటలు పాటల పోటీలు నిర్వహించడం జరిగింది



పోటీలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ చేతుల మీదగా బహుమతులు అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# జూబ్లీహిల్స్ ఫలితం మా పథకాలకు సర్టిఫికెట్

-వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ విజయం మాదే
-బీ ఆర్ ఎస్ కు ప్రజలు సెలవు ఇచ్చారు
-టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 14, తెలంగాణ పత్రిక

జూబ్లీ హిల్స్ ఎన్నికల ఫలితం సంక్షేమ పథకాలకు సర్టిఫికెట్ అన్నారు టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్.. అదే ఉత్సాహంతో వచ్చె అసెంబ్లీ, జి హెచ్ ఎం సి ఎన్నికల లోనూ ఇదే ఫలితాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.. నిజామాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు.. రాబోయే ఏ ఎన్నిక అయినా ఫలితం మావైపే అని చెప్పుకొచ్చారు.. బీఆర్ ఎస్ కు ప్రజలు సెలవు ఇచ్చారని విమర్శించారు.. ఆ పార్టీ కి స్థానం లేదనీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తాం అని పేర్కొన్నారు.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం.. అని బిసి ల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం మాదే అని ప్రకటించిన మహేష్ కుమార్ గౌడ్ జూబ్లీ హిల్స్ ప్రజలు రేవంత్ పాలనను ఆదరించారని వివరించారు.. బీఆర్ఎస్ కు భవిష్యత్ లేదని తాజా తీర్పుతో స్పష్టమైందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.. జూబ్లీహిల్స్ లో గెలుపుతో బీఆర్ఎస్ కు స్థానం లేదని ప్రజలు తీర్పునిచ్చారని అన్నారు.. ఎన్నికల ప్రచారంలో బీరాలు పలికిన బీఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మలేదన్నారు.. వచ్చే మూడేళ్లలోనూ జనరంజక పాలన అందిస్తూ.. వచ్చే ఎన్నికల్లో వందకుపైగా సీట్లు సాధిస్తామని పీసీసీ చీఫ్ ధీమా వ్యక్తం చేశారు. రెండేళ్లు ప్రజల కోసమే పాలన సాగించామని.. వచ్చే మూడేళ్లు సైతం ప్రజారంజక పాలన అందిస్తూ వచ్చే మరో సారి భారీ మెజారిటీతో అధికారం నిలబెట్టుకుంటామన్నారు.



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం అభివృద్ధి ప్రజలు జూబ్లీహిల్స్ లో అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించారని పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.. సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రణాళిక ప్రకారం.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు పార్టీ కార్యకర్తలు అంతా కలిసి ఉపఎన్నికల్లో గెలుపు కోసం తీవ్రంగా కృషి చేశారన్నారు.. హైదరాబాద్ లో మరో మెట్రో రైలుమార్గం, మూసీ సుందరీకరణ పనులపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రజలు కాంగ్రెస్ వైపు నిలిచారని ధీమా వ్యక్తం చేశారు.. ఈ ఎన్నికల ద్వారా ప్రజలు రెండు సందేశాలిచ్చారని.. కాంగ్రెస్ పాలనలో సంతోషంగా ఉన్నారని చెప్పారని.. అలాగే వచ్చే ఎన్నికల్లోనూ వందకుపైగా సీట్లను గెలుస్తామనే ధీమా తమకు ఇచ్చారని వ్యాఖ్యానించారు.. కంటోన్మెంట్ ఉప ఎన్నికల మాదిరిగానే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు స్పష్టమైన మద్దతు ఇచ్చారని పీసీసీ చీఫ్ పేర్కొన్నారు. ప్రతిపక్షాలకు చెంపపెట్టు వంటి తీర్పు ఇచ్చారని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ విజయం జీహెచ్ఎంసీ ఎన్నికలకు నాంది పలుకుతూ, రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్



రెడ్డికి శుభాకాంక్షలు..జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లామని.. అందుకే విజయం తమ సొంతమైందని పీసీసీ చీఫ్ అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు శుభాకాంక్షలు తెలియజేశారు.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త చెమటోడ్చి కష్టపడ్డారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గెలుపు కోసం పైస్థాయి నుంచి కిందిస్థాయి వరకు ప్రతికార్యకర్త గెలుపు కోసం కృషి చేశారన్నారు. ఈ విజయం వారికే అంకితమిస్తున్నామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లను ఎట్టిపరిస్థితుల్లో సాధిస్తామని పీసీసీ అధ్యక్షుడు పేర్కొన్నారు. అందుకే బీసీ బిడ్డ నవీన్ యాదవ్ నిలబెట్టామన్నారు. తమ నాయకుడు రాహుల్గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఆశయాలను సాధిస్తూ రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి పట్ల ప్రజలు సంతృప్తి చెంది భారీ మెజార్టీతో కాంగ్రెస్ను గెలిపించారని తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్అలీ, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నుడా ఛైర్మన్ కేశ వేణు, సీనియర్ నాయకులు నరాల రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు..

# జవహర్లాల్ నెహ్రూ జయంతి ఉత్సవాలు

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 14 తెలంగాణ పత్రిక

జవహర్లాల్ జయంతి సందర్భంగా రామచంద్రపురం డివిజన్లోని ఓల్డ్ రామచంద్రపురం మెయిన్ రోడ్ వద్ద ఉన్న భారత తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ విగ్రహానికి జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగ యాదవ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్ మాట్లాడుతూ నెహ్రూ భారత స్వాతంత్ర్య పోరాటంలో



కీలకపాత్ర పోషించడమే కాక తొలిప్రధానమంత్రిగా ఆధునిక భారత నిర్మాణానికి బలమైన పునాదులు వేశారన్నారు. పండితుడు, రచయిత, చరిత్రకారుడిగా ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అని పేర్కొన్నారు. పిల్లలంటే నెహ్రూ కు అపారమైన ప్రేమ ఉండటంతో ఆయన జయంతినే దేశవ్యాప్తంగా బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మావిన్ గౌడ్, నవీన్ గౌడ్, పీటర్ పాల్స్, మహిపాల్ గౌడ్, సామ్రాట్, చిగురు శ్రీనివాస్, కిరణ్ గౌడ్, గారెల్ల శ్రీశైలం, మల్లేష్, బైకన్ నవీన్ యాదవ్, రవి గౌడ్, బాలు, సిఎం మల్లేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహా సొసైటీలో చిల్డ్రన్స్ డే వేడుకలు









విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 14, తెలంగాణ పత్రిక

దివ్యాంగ విద్యార్థులైనప్పటికీ దేశ స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అందంగా ముస్తాబై బాలల దినోత్సవం రోజు దేశం మీద ప్రేమ దేశ ఐక్యతను మరింత పెంపొందించే విధంగా సాంస్కృతిక ప్రదర్శన ద్వారా చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని జిల్లా సంక్షేమాధికారిని రసూల్ బి అభినందించారు... ది వింగ్స్ ఆఫ్ ఇండియా అనే బుక్ ద్వారా జవహర్ లాల్ కు పిల్లల మీద వున్న అమితమైన ప్రేమ ఆప్యాయతను తెలియజేశారని పేర్కొన్నారు... నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి హాజరయ్యారు.. ఈ సందర్భంగా విద్యార్థులు దేశ స్వాతంత్ర్య సమరయోధుల రూపాలలో వేషధారణతో విభిన్న సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా రసూల్ బీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ముందుగా బాలల దినోత్సవం వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు.. పండిత్ జవహర్ లాల్ నెహ్రూ దేశ ఐక్యత , స్వాతంత్ర్యం కోసం పిల్లలంటే ఎందుకు అంత మక్కువ అన్న విషయాలను క్లుప్తంగా విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు.. జైల్లో ఉన్నప్పటికీ తన కూతురు మీద ఉన్న ప్రేమానురాగాలతో చిన్నారులపై ఉన్న ప్రేమతో పక్షులు పువ్వులు గాలి బుగ్గలు పిల్లల మీద ఉన్న అమితమైన ప్రేమను దృష్టిలో ఉంచుకొని ది వింగ్స్ ఆఫ్ ఇండియా అనే బుక్కును రచించారని తెలియజేశారు.. అలాగే అన్నింటిలో కూడాను ఆడపిల్లలు ఒక ఉన్నత స్థాయిలో ప్రతి విషయంలో ముందంజలో ఉండాలని ఆకాంక్ష ఆయనలో ఉందని తెలిపారు.. స్త్రీ ఒక శక్తి స్వరూపిణి అని కొనియాడారు. ఎందుకంటే పూర్వకాలం నుండి ఇప్పటివరకు దేవత మూర్తులు అందరూ అమ్మవారి రూపంలో వివిధ పేర్లతో కొలవడం మొక్కడం జరుగుతుందన్నారు.. ప్రతి ఒక్కరూ ఆడపిల్లలను గౌరవించాలని సూచించారు.. అలాగే ప్రభుత్వం తరఫున ప్రభుత్వ శాఖలోని అన్ని విభాగాల్లో సైతం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళల పట్ల గౌరవమివ్వడం అనే విషయాలపై ఎక్కువగా చెప్పడం జరుగుతుందన్నారు.. అలాగే బేటి బచావో బేటి పడావో అనే నినాదంతో ఆడపిల్లల అభ్యున్నతి కోసం ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు..దివ్యాంగ విద్యార్థుల అయినప్పటికీ సకలాంగులకు దీటుగా దేశ స్వాతంత్ర్య సమరయోధుల రూపాలలో ముస్తాబై పాశ్చాత్య పోకడాలకు పోకుండా సినిమా పాటలు లేకుండా కేవలం దేశానికి సంబంధించిన మరియు అన్నదాతలకు సంబంధించిన పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని వారు పేర్కొన్నారు... పిల్లలు దైవంతో సమానమని వారు సంతోషంగా బాల్యాన్ని ఆస్వాదించాలని వారికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని సూచించారు... అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులు మాట్లాడుతూ బాల్యం అనేది పిల్లలకు చాలా ముఖ్యం.. పిల్లలు చిన్నతనంలో ఎలాంటి ఆలోచనలు లేకుండా సంతోషంగా బాల్యాన్ని ఆస్వాదించే వయసు అని తెలిపారు... బాల్యంలో ఎలాంటి ఆలోచనలు లేకుండా కేవలం చదువు ఆటపాటలతో గడిచిపోతుందని తెలిపారు.. ఎప్పుడైతే బాల్యం దాటి పెరిగి పెద్దది అవుతారో అప్పుడు బాధ్యతలు మీద పడినప్పుడు అదే మనము బాల్యాన్ని సంతోషంగా అనుభవించలేకపోయాము అని నిరాశ నిస్పృహలకు గురయ్యే అవకాశం ఉంటుందని వారు తెలిపారు.. అందుకే ఒక కుటుంబంలో విభిన్న రకాల మనుషులు విభిన్న వ్యక్తిత్వాలు విభిన్న మనస్తత్వాలు కలిగిన వ్యక్తులు ఉండడం జరుగుతుంది.. అయినప్పటికీ ఎవరి ఆలోచన విధానం విధంగా వారు వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోగలుగుతారని తెలిపారు.. ఎలాంటి సమస్యతో ఉన్నప్పటికీ మనకు భగవంతుడు ఇచ్చిన ప్రకారం మనకు ఇది లేదు నా ఆరోగ్యం బాగోలేదు ఇలాంటివి అన్ని పక్కన పెట్టి కేవలం బాల్యాన్ని చదువుతూ ఆటపాటలతో సంతోషంగా బాల్యాన్ని ఆస్వాదించాలని సూచించారు.. ప్రత్యేకంగా పాఠశాల గురించి విద్యార్థినీ విద్యార్థుల గురించి చెప్పాల్సిన పని కనబడడం లేదని వారు అన్నారు... దివ్యాంగుల విద్యార్థుల ఉన్నతి కోసం ఇన్ని సంవత్సరాలుగా కృషి చేస్తున్న స్నేహా సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి మరియు స్నేహ సొసైటీ సిబ్బందిని వారు అభినందించారు.. అనంతరం పలు సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థులు ప్రదర్శించారు.. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ మనోజ్ సాయి, గైనకాలజీ వైద్యులు డాక్టర్ ఇందు, దయానంద్, రమణారెడ్డి, జీవన్ రావు, సుధాకర్ మరియు ఆయా రంగాల్లో తమ ప్రతిభను కనబరుస్తూ పదిమంది పిల్లలకు ఆదర్శంగా నిలుస్తున్న విద్యార్థిని, విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.. సాంస్కృత ప్రదర్శనలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు..

# దాతృత్వాన్ని చాటిన గీతం బీ-స్కూల్ విద్యార్థులు

శిశు మంగళ్ అనాథాశ్రమం చిన్నారులతో ఓ రోజు ఆనందోత్సవం

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 14 తెలంగాణ పత్రిక






బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యార్థులు శుక్రవారం "ఇవ్వడంలోనే ఆనందం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే, ఈసారి కూడా నల్లగండ్లలోని శిశు మంగళ్ అనాథాశ్రమానికి చెందిన చిన్నారులను గీతం ప్రాంగణానికి ఆహ్వానించి, వారితో రోజంతా ఆహ్లాదంగా, ఉత్సాహభరితంగా గడిపారు. సంస్థకు చెందిన ముగ్గురు సేవకుల పర్యవేక్షణలో వచ్చిన 47 మంది బాలలను ఎంబీఏ రెండో సంవత్సరం విద్యార్థులు స్వాగతించి, వారికి ప్రత్యేకంగా ఆటలు, వినోద కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా, "మేమూ సమాజంలో భాగమే" అన్న భావన కలిగేలా ఐక్యతా వాతావరణాన్ని సృష్టించారు. పోటీల్లో విజయం సాధించిన వారికి ఆకర్షణీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సానుభూతి, సామాజిక బాధ్యత, నాయకత్వ గుణాలు మరింతగా పెరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. సమాజాభివృద్ధికి గీతం సంస్థ తీసుకుంటున్న సేవా కార్యక్రమాలలో ఇది ఒక చిన్న ఉదాహరణగా వారు పేర్కొన్నారు. కార్యక్రమాన్ని గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ వి.ఎస్.ఆర్.వర్మ, బీ%-%స్కూల్ దర్శకురాలు డాక్టర్ దివ్య కీర్తి గుప్తా ప్రారంభించారు. విద్యార్థులు ఇలాంటి మంచి సంప్రదాయాన్ని నిరంతరంగా కొనసాగిస్తున్నందుకు వారు అభినందనలు తెలిపారు. నాయకత్వంలోని ప్రధాన లక్షణమైన కరుణ అవసరాన్ని ప్రత్యేకంగా ర??ంశించారు. ఈ కార్యక్రమాన్ని అధ్యాపకురాలు డాక్టర్ నాగప్రియ, విద్యార్థి నిర్వాహకులు దీక్ష, షేక్ అంజుమా కలిసి సమన్వయం చేశారు. బాలల సంక్షేమం భావంతో శిశు మంగళ్ చిన్నారులందరికీ స్వెట్టర్లు, స్టేషనరీ, చొక్కాలను పంపిణీ చేశారు. అదనంగా విద్యార్థులు, అధ్యాపకులు కలిసి లక్ష రూపాయలు విరాళంగా అందించారు. చిన్నారుల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడమే గీతం లక్ష్యమని నిర్వాహకులు చెప్పారు.

# బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు

సంగారెడ్డి నవంబర్ 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...



రాయికోడ్‌లో పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ప్రతి సంవత్సరం నవంబర్ 14న స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా, విద్యార్థుల్లో సృజనాత్మకతను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు పాటలు, స్కిట్స్, కవితలు, నృత్య ప్రదర్శనలు ఇచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. పిల్లలకు ప్రేరణనిచ్చే కథలు, చర్చలు కూడా ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ "పిల్లలు దేశ భవిష్యత్తు. వారి ప్రతిభను వెలికితీయడానికి, ఆనందభరితమైన విద్యా వాతావరణం కల్పించడం మన అందరి బాధ్యత" అని అన్నారు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో ఉపాధ్యాయులు శ్రావణి గారు, శోభా గారు, తులసి గారు, ఝాన్సీ విశేషంగా కృషి చేశారు. విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేసి బాలల దినోత్సవాన్ని ఆనందంగా ముగించారు.

## నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహ



నేరేడుచర్ల : నవంబర్ 14 తెలంగాణ పత్రిక

ప్రజల భద్రత కోసం పోలీసులపై ఉన్న బాధ్యత ఎంతో కీలకం..ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, గాంజాయి అక్రమ రవాణా, పెద్దస్థాయి హత్యలు, దొంగతనాలు వంటి కేసులను నిరోధించడంలో పోలీసులు మరింత అప్రమత్తంగా పని చేయాలన్నారు..గత రెండు సంవత్సరాలతో పోల్చితే ఈ సంవత్సరం ఏ విధమైన ప్రగతి సాధించామో పరిశీలిస్తున్నాం. రాబోయే 2026 సంవత్స రానికి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం" అన్నారు..మూసి నదిలో ప్రవాహం ఉద్ధృతంగా ఉన్న సమయంలో ప్రమాదంలో పడిన బాలికను గ్రామస్థుల సహకారంతో రిస్క్ తీసుకుని బయటకు తీసుకువచ్చి ఆమె కుటుంబ సభ్యులకు చివరిసారి చూసే అవకాశం కల్పించినందుకు నేరేడుచర్ల ఎస్సై రవీందర్ ను ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ నరసింహ.

## సంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది జిల్లా చైర్మన్ అంజయ్య



సంగారెడ్డి నవంబర్ 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి లోని జిల్లా కేంద్రంలో నీ గ్రంథాలయంలో శుక్రవారం 58వ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ, గ్రంథాలయల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని ఆయన తెలిపారు. విద్యార్థులను పుస్తక పఠనం వైపు ప్రోత్సహించాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. సంగారెడ్డి, నారాయణఖేడ్ గ్రంథాలయాల నుంచి చదువుకున్న ఎందరో విద్యార్థులు ఉద్యోగాలు సాధించాలని ఆయన పేర్కొన్నారు. చిన్నతనం నుంచి మంచి అభివృద్ధి చెందిన పాఠ్య పుస్తకాలను చదువుకుంటే విద్యార్థులు నైపుణ్యం చెంది వారి యొక్క భవిష్యత్తు బాగుంటుందని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి రోజు గ్రంథాలయానికి వచ్చి డైలీ న్యూస్ పేపర్, మరియు వాళ్ళ యొక్క సబ్జెక్ట్ అయినటువంటి పుస్తకాలు తీసుకొని ఒక గంట సేపు గాని రెండు గంటలు గాని చదువుకోవాలని ఆయన తెలిపారు. ట్యూషన్ పోకుండా, గ్రంథాలయాలు చదువుకొని లాయర్లు డాక్టర్లు అయినారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకని విద్యార్థులకు వారోత్సవాల సందర్భంగా 14వ తారీఖు నుంచి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు ఉంటాయని విద్యార్థులు అందరూ హాజరుకావాలని ఆయన తెలిపారు. ఇలానే కాకుండా ఇంకా కొన్ని గ్రంథాలయము లను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ గెలుపుతో అమీన్పూర్ మున్సిపాలిటీ బీరంగూడలో కాంగ్రెస్ సంబరాలు

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 14 తెలంగాణ పత్రిక



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ విజయం నేపథ్యంలో అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. మున్సిపల్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో టపాసులు కాలుస్తూ, మిఠాయిలు పంచుకుని విజయోత్సవం నిర్వహించారు.సంబరాల్లో బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, దండు రమేష్ యాదవ్, శ్రీనివాస్, మల్లేష్‌తో పాటు పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,

"నవీన్ యాదవ్ గెలుపు కాంగ్రెస్ పార్టీ కష్టపడి చేసిన కృషికి వచ్చిన ప్రజా అభిమానం. ఈ విజయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత బలోపేతంగా పనిచేస్తాం," అని తెలిపారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల పరంపర కొనసాగుతుంది అని పేర్కొన్నారు. సమష్టిగా కలిసి పనిచేస్తే కాంగ్రెస్‌కు మరిన్ని విజయాలు తప్పవని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు.

# దళారులకు నమ్మి మోసపోవద్దు.

-మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్.
తెలంగాణ పత్రిక రేగోడు నవంబర్ 14)



ప్రతి రైతు పండించిన పంటను సీసీఐలో అమ్ముకోవాలని ఏవో రాంప్రసాద్ అన్నారు, శుక్రవారం మండలంలోని ఇటిక్యాల గ్రామంలో కాపాస్ కిసాన్ ఆప్ గురించి రైతులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పత్తి పంటను సీసీఐలోని అమ్మాలని తెలిపారు, దళారుకు నమ్మి మోసపోద్దని రైతులకు సూచించారు.

# సంగారెడ్డి పట్టణ సిఐగా రామనాయుడు

సంగారెడ్డి నవంబర్ 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



శుక్రవారం సంగారెడ్డి పట్టణ సిఐగా రామనాయుడు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సిఐగా పనిచేసిన రమేష్ హైదరాబాద్కు బదిలీ అయ్యారు. కంది సిసిఎస్ సిఐగా పనిచేస్తున్న రామనాయుడును సంగారెడ్డి పట్టణ నికి బదిలీ చేశారు. నూతన సిఐ రామనాయుడు మాట్లాడుతూ, సంగారెడ్డి పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ బదిలీతో పట్టణంలో శాంతిభద్రతలను మెరుగుపరచాలని ఆశిస్తున్నారు. సంగారెడ్డిలో ఉన్నటువంటి సిఐ రమేష్ హైదరాబాద్కు ట్రాన్స్ఫర్ అయ్యారని తెలిసింది.

# ఎంపీపీ ఎస్ నెహ్రూ నగర్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 14, తెలంగాణ పత్రిక

భారతదేశ మొదటి ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు అయిన జవహర్ లాల్ నెహ్రూ జయంతి ని పురస్కరించుకొని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెహ్రూ నగర్ లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలోని ఐదవ తరగతి విద్యార్థులు ఈరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి "స్వయం పరిపాలన దినోత్సవం"నిర్వహించడం జరిగింది. అనంతరం జవహర్లాల్ నెహ్రూ యొక్క గొప్పతనాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ వివరించడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నందిని, లావణ్య, రజిని, వేద ప్రకాష్ జోషి, చందన, ప్రవళిక మరియు కరుణ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త మృతి నివాళులు అర్పించిన్న బి ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న.

ఏటూరునాగారం(ములుగు) నవంబర్14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:



ములుగు జిల్లా, గోవిందరావుపేట మండలం, కార్లపల్లి గ్రామ పంచాయతీకి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఈక హనుమంతు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడంతో, ఈ విషయం తెలుసుకున్న భూక్య జంపన్న కార్లపల్లి గ్రామానికి చేరుకొని ఈక హనుమంతు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈక హనుమంతు వ్యక్తిత్వం, పార్టీ పట్ల ఆయన చూపిన కమిట్మెంట్, పార్టీ కోసం చేసిన సేవలను భూక్య జంపన్న స్మరించుకున్నారు. ఈరోజు హనుమంతు అందరిలో లేరనే వార్త తీవ్రంగా కలిచివేస్తోందని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు లకవత్ నర్సింహ, మాజీ సర్పంచ్ ఈక అంజిబాబు, సీనియర్ నాయకులు సురేష్, లక్ష్మీనారాయణ, బాధవత్ హనుము,బాధవత్ రాజ్ కుమార్, విక్రమ్ యాదవ్,మల్లేష్ పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలి

ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ
పాలిటెక్నిక్ కళాశాలలో నూతన హాస్టల్ భవనాలకు ప్రారంభోత్సవాలు
పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్
విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 14, తెలంగాణ పత్రిక





విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేలా నాణ్యమైన విద్యను బోధించాలని రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖల సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నూతనంగా నిర్మించిన హాస్టల్ భవనాలను శుక్రవారం ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు డాక్టర్ భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డిలతో కలిసి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ లాంఛనంగా ప్రారంభోత్సవాలు చేశారు. వసతి గృహ నిర్మాణాల కోసం పూర్వ విద్యార్థి ప్రతాప్ రెడ్డి రూ. 1.06 కోట్ల విరాళం అందించగా, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ రూ. 2.86 కోట్ల నిధులను విరాళంగా అందజేసింది. ఈ నిధుల తోడ్పాటుతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో బాల, బాలికలు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం వేర్వేరుగా నిర్మించిన నూతన వసతి గృహాలను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి సహచర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా పి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గత పదేళ్లలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన సాంకేతిక విద్యను బలోపేతం చేయాలనే కృత నిశ్చయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్తృత చర్యలు చేపడుతున్నారని అన్నారు. ఆధునిక సాంకేతిక విద్యను అభివృద్ధి చేయడం ద్వారా యువతకు విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పాలిటెక్నిక్ కళాశాలల్లో మెరుగైన సాంకేతిక విద్యను బోధిస్తూ, విద్యార్థిని, విద్యార్థులకు ఉజ్వల భవితవ్యానికి బాటలు వేయాలని అధ్యాపకులకు సూచించారు. ఈ మేరకు అవసరమైన అన్ని మౌలిక, వసతి సదుపాయాలను కల్పించేందుకు తమవంతు కృషి చేస్తామని అన్నారు. దేశ భవిష్యత్తుకు పునాదిగా నిలువాల్సిన విద్యార్థులు సైతం క్రమశిక్షణతో మెలుగుతూ సాంకేతిక విద్యతో కూడిన అంశాలను చక్కగా ఆకళింపు చేసుకోవాలని, ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ, నేటి సామాజిక అవసరాలకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక విద్యతో కూడిన కోర్సులను విద్యార్థులకు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో నూతనంగా 66 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసిందన్నారు. నిర్దేశిత కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు సత్వరమే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా చర్యలు తీసుకుందని, టాటా కంపెనీతో ఒప్పందం సైతం కుదుర్చుకుందని తెలిపారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, భారతదేశ ప్రగతికి ప్రణాళికాబద్ధంగా కృషి చేసిన దార్శనికుడు, దేశ తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి రోజున పాలిటెక్నిక్ కళాశాలలో హాస్టళ్ళను ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తూ పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేస్తోందన్నారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిజామాబాద్ జిల్లాను ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేస్తున్నామన్నారు.



ఇందులో భాగంగానే ఇంజినీరింగ్ కాలేజీని మంజూరు చేయించామని గుర్తు చేశారు. దీంతో పాటు డిచ్పల్లి తెలంగాణ విశ్వ విద్యాలయంలో అగ్రికల్చర్ యూనివర్సిటీని కూడా నెలకొల్పేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. కాగా, వసతి గృహాల నిర్మాణాల కోసం విరాళం అందించిన పూర్వ విద్యార్థి ప్రతాప్ రెడ్డిని, భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ సహాయ జనరల్ మేనేజర్ సెల్వంలను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ భారతి తదితరులు పాల్గొన్నారు..

# కంది మండలం,కాశిపూర్ గ్రామంలోని కేజీబీవీ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది

సంగారెడ్డి నవంబర్ 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ , జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో -బేటీ పడావో కార్యక్రమం భాగంగాలో కేజీబీవీ కాశిపూర్ లో బాలల దినోత్సవం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ శ్రీమతి సౌజన్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, జువెనైల్ జస్టిస్ యాక్ట్ మరియు పోక్సో యాక్ట్ వంటి బాలల రక్షణ చట్టాల ప్రాముఖ్యతను వివరించారు. చైల్డ్ లేబర్ గురించి, సోషల్ మీడియా, సేఫ్ టచ్ అన్ సేఫ్ టచ్ గురించి,విద్యార్థులు తమ కెరీర్ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని విద్య పై దృష్టి పెట్టి క్రమశిక్షణతో కష్టపడి విజయాన్ని సాధించాలని ప్రేరేపించారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని తెలిపారు.ఈ సందర్భంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె. లలిత కుమారి మాట్లాడుతూ ప్రతి బాలిక తనలోని శక్తిని గుర్తించి ధైర్యంగా ముందుకు సాగాలి. హెల్ప్ లైన్ నంబర్స్ గురించి,బాల్య వివాహాల గురించి, ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్ణయించుకొని విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి భవిష్యత్తులో సమగ్ర అభివృద్ధి సాధించాలి.విద్య అనేది ఒక అమ్మాయి నీ మాత్రమే కాదు ఒక కుటుంబాన్ని ,ఒక సమాజాన్ని వెలిగించే శక్తి అని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పోటీలలో పాల్గొన్న వారికీ అలాగే ప్రతిభావంతులైన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంది మెడికల్ ఆఫీసర్ సాయి శంకర్,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మీరా బాయి , డి సి పి యు రత్నం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి ,చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ యాదగిరి, జెండర్ స్పెషలిస్ట్ విశాల, ఏ యన్ యమ్, స్కూల్ సిబ్బంది , ఇతరులు పాల్గొన్నారు.





# తప్పిన పెను ప్రమాదం -44: కారుతో ఓవర్‌స్పీడ్ తో బోల్తా




రెండు బస్సులు ఢీ 50 మంది సురక్షితం
నవంబర్, 14 (తెలంగాణ పత్రిక)



జోగులాంబ గద్వాల జిల్లాలోని మానవపాడు సమీపంలో జాతీయ రహదారి 44 (-44) పై అతివేగంగా వచ్చిన ఒక కారు బోల్తా పడటంతోదానిని తప్పించబోయిన గద్వాల ఆర్టీసీ బస్సును,వెనుక నుంచి వచ్చిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొంది. కారణంకారు ఓవర్‌స్పీడ్ ప్రమాదంఆర్టీసీ బస్సును ప్రైవేట్ బస్సు వెనుక నుంచి ఢీకొనడంతో రెండు బస్సుల అద్దాలు ధ్వంసమయ్యాయి ప్రయాణికులుజి రెండు బస్సుల్లో ఉన్న సుమారు 50 మంది ప్రయాణికులు త్రుటిలో పెను ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు.

# అన్ని శాఖల అధికారులు సమన్వయంతో
# పని చేసినప్పుడే అభివృద్ధి సాధ్యం





**ఎస్.డి.ఆర్. సేవలు ప్రశంసనీయం.**
**సౌకర్యాల ఏర్పాటుకు కృషి.**
**జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) నవంబర్14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, అభివృద్ధి విషయంలో అన్ని శాఖలతో పాటు పోలీసుల సహకారం అందడం గొప్ప విషయమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం గోవిందరావుపేట మండలం చల్వాయి లోని తెలంగాణ స్పెషల్ పోలీస్ ఐదవ బెటాలియన్ లో నూతన జిమ్, ఓపెన్ ఏరియా జిమ్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ములుగు జిల్లా లాంటి ప్రాంతంలో ప్రభుత్వ ఉద్యోగుల పని చేయడం సాహసం చేయడం లాంటిదేనని, ఏ పని చేసిన ప్రజల మన్ననలు పొందడానికి కృషి చేయాలని అన్నారు. విపత్కర పరిస్థితులలో ఎస్ డి ఆర్ ఎఫ్ చేసిన సేవలు ప్రశంసనీయమని, ములుగు జిల్లాలోని కాకుండా వరంగల్ జిల్లాలో సైతం వారి సేవలను అందించడం హర్షించ దగ్గ విషయమని అన్నారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని కాపాడే విషయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సాహసం చేయడం గొప్ప విషయమని అన్నారు. కష్టంతోనే ఫలితం దక్కుతుందని, ప్రతి ఒక్కరూ తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని సూచించారు. బెటాలియన్లు కావలసిన సౌకర్యాల ఏర్పాటుకు అనుకూలం కృషి చేస్తానని హామీ ఇస్తూ నూతన రోడ్డు ఏర్పాటు కోసం అంచనాలు తయారు చేసి సమర్పించాలని తెలిపారు. ములుగు జిల్లాలో పోలీస్ శాఖ చేస్తున్న సేవలు గొప్పగాని రానున్న రోజులలో వారి సేవలు ఇలాగే కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా బెటాలియన్ లో కలెక్టర్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ బి. సీతారాం, అసిస్టెంట్ కమాండెంట్ - అనిల్ కుమార్, వరను గోపాల్ రెడ్డి , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒడిదుడుకులకు భయపడొద్దు..
# ధైర్యంగా ఎదుర్కొని విజయం సాధించాలి




**లయన్స్ క్లబ్ ఆఫ్ హైదారాబాద్ ప్రతినిధులు**

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 14, తెలంగాణ పత్రిక

లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సంస్కృతి ఆద్వర్యంలో నిజామాబాద్ లోని గూపన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా విద్యార్థులకు జీవన శైలి - నైపుణ్యతపై అవగాహన కల్పించారు అలాగే చొక్కా గుండీలు ఊడిపోతే వేసుకొన్న చొక్కా పనికిరాకుండాపోదని తిరిగి ఊడిన చొక్కా గుండీ కుట్టుకోవడం ద్వారా తిరిగి దానిని వాడవచ్చని చొక్కా గుండి కుట్టుకునే విధానాన్ని నేర్పించారు.. మనం చేయగల పనులను మనమే చేసే విధానాన్ని ఇప్పటినుండే నేర్చుకోవాలని తెలిపారు. జీవితంలో ఒడిదుడుకులు వచ్చాయని భయపడితే మన లక్ష్యం అక్కడే ఆగిపోతుందని ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించుకుంటు వెళితే విజయం సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ శకుంతల లయన్స్ క్లబ్ ఆఫ్ హైదారాబాద్ సంస్కృతి సర్విస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ మద్దుకూరి సాయిబాబు, లయన్స్ డైరెక్టర్ సుజాత రెడ్డి, పాఠశాల ఉపాద్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# రైతు మార్కెట్ ఇబ్బందులపై కలెక్టర్ కు
# వినతి పత్రం ఇచ్చిన మాజీ కౌన్సిలర్

**-హనుమాండ్ల జయశ్రీ.**



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 14

జగిత్యాల పట్టణంలో రైతు బజారును కరోనా తదనంతరం జనాభా ప్రాతిపదికగా తీసుకొని మార్కెట్లు లేవని ఒక్కటె మార్కెట్ ఉండడం వల్ల ప్రజలకు ఇబ్బంది అవుతుంది అని పాలకవర్గం, గౌరవ ఎంఎల్ఏ చొరవ తీసుకొని రైతు బజారును మార్కెట్ కమిటీ నుండి విడుదల చేయించి రైతు మార్కెట్లో మార్పులు చేస్తూ తిరిగి అక్కడ కూరగాయల మార్కెట్ ను వినియోగంలోకి తీసుకు రావడంతో చుట్టూ ప్రక్కల నివసించే ప్రజలు చాల సంతోషపడ్డారు.కాని,అది కొన్ని రోజులకే శాపంగా మారిన పరిస్థితి.ఎంతో ఉత్సాహంగా ఏర్పాటు చేసిన మార్కెట్ ను మున్సిపాలిటీ పూర్తి స్థాయి వినియోగంలోకి తెచ్చే విధంగా ఏర్పాట్లు చేయక పోవడంతో కేవలం హోల్ సెల్ అమ్మకందార్లు లోపల కూర్చోవడం మిగిలిన రైతులు,మారుబేరం చేసుకునే రైతులకు సరిఅయిన స్థలం చూపించక పోవడంతో వీళ్ళందరు రోడ్డుకు ఇరు వైపుల రైతు బజారు నుండి రామ థియేటర్ చౌరస్తా వరకు,ఇంకొ ప్రక్కన రైతుబజారు నుండి స్టేడియం ముందు గల రోడ్డుకు ఇరు వైపుల కూర్చోని అమ్మకాలు చేయడం వల్ల కనీసం టూవీలర్ పోలేని పరిస్థితి ఉండి అక్కడ ట్రాపిక్ సమస్యలు తలెత్తాయి.రైతు బజార్ చుట్టు పక్కల చాల హాస్పిటల్స్ ఉన్నాయి. అక్కడికి అంబులెన్స్ ,కారు కాని పోలేని పరిస్థితి. ఒక సందర్భంలో అత్యవసర పేషంట్ ను తరలించే సందర్భంలో వాహనం ముందుకు వెళ్ళలేని పరిస్థితులలో పేషెంట్ అంబులెన్స్ లోనే చనిపోయిన పరిస్థితి. మున్సిపాలిటీ వారు లక్షలు వెచ్చించి ఫిష్,మటన్ మార్కెట్లను నిర్మించారు. కాని, వాటిని వినియోగంలో తేవడంలో విఫలం అయ్యారు.అక్కడ బండ్ల పార్కింగ్ స్థలంగా మారి లక్షల ప్రజా ధనం వృదా అయ్యింది.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు మార్కెట్ ను పూర్తి స్థాయి వినియోగంలోకి తీసుకు వచ్చి రోడ్లపైన కూరగాయలు,చేపలు,మటన్ మార్కెట్లు రోడ్ల మీద ఉండకుండా చూడగలరని అక్కడ చుట్టూ ఉన్న ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలో ప్రజావాణిలో ఈ విషయాన్ని ఆ ప్రాంత ప్రజలు దరఖాస్తు ఇచ్చినా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోని మున్సిపల్ అధికారులు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇచ్చి వెంటనే చర్యలు తీసుకొని మార్కెటు పూర్తిస్థాయి వినియోగంలోకి తీసుకువచ్చి రోడ్డుపైన ఎవరు కూర్చోకుండా తగు చర్యలు తీసుకోగలరని ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సిరిసిల్లలో ఘనంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 14, తెలంగాణ పత్రిక



తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లాలో బీసీ నాయకులు ఘనంగా నిర్వహించారు.జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి, నరేందర్ గౌడ్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజరాజేశ్వరుని కృపతో నరేందర్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, బీసీ సమాజానికి ఎనలేని సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ వేడుకల్లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల మహేందర్ యాదవ్, నియోజకవర్గ యువత అధ్యక్షుడు మొగిలి కర్ణాకర్, యూత్ అధ్యక్షుడు గుండారు గౌస్కర్, అర్బన్ మండల అధ్యక్షుడు పార్వతి మహేష్, బోయిన్ పల్లి మండల అధ్యక్షుడు దయ్యాల రాజశేఖర్ పాల్గొన్నారు. రాష్ట్ర నాయకులు వాసం మల్లేశం, మొగిలిపాలెం రవి, నక్క కొమురయ్య తదితరులు సహా బీసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, నరేందర్ గౌడ్కు మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## అయ్యప్ప దయతో ప్రజలంతా
# సుఖసంతోషాలతో జీవించాలి



**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

తెలంగాణ పత్రిక కుత్బుల్లాపూర్ నవంబర్ 14: హరిహరసుతుడు అయ్యప్ప స్వామి దయతో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలందరూ సుఖీ సంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బ్యాగరీ యాదగిరి ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ వై.రాజన్ నంబూద్రి గురుస్వామి చేతులమీదుగా గురువారం నిర్వహించిన "శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ" కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఆ హరిహర సుతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...హరిహర సుతుడు, ఆనంద చిత్తుడగు అయ్యప్ప స్వామి దయ, కృపా కటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ బొర్రా దేవి చందు ముదిరాజ్, శ్రీ అయ్యప్పస్వామి దేవాలయ చైర్మన్ కొలన్ చంద్రశేఖర్ రెడ్డి, ఆహ్వానితులు కన్నెస్వామి బ్యాగరి వివేక్, 10వ డివిజన్ అధ్యక్షులు పి.నాగేష్ (సన్నీ), సీనియర్ నాయకులు ప్రేమ్ కుమార్, జగన్, దుర్గయ్య, సాంబశివారెడ్డి, బొబ్బ శ్రీనివాస్, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుధ్యం



నవంబర్, 14 (తెలంగాణ పత్రిక)

**జోగులాంబ గద్వాల జిల్లా**

జిల్లా కేంద్రంలోని 19వ, వార్డు రాధాకృష్ణ కాలనీ సెకండ్ రైల్వే గేట్ వాగ్దేవి జూనియర్ కాలేజ్ పక్కన గత మూడు రోజులుగా చెత్తాచెదారం వలన దుర్వాసన రావడంతో ఆ కాలనీ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. మున్సిపాలిటీ సిబ్బందికి గత మూడు రోజుల నుంచి చెప్పిన కూడా పట్టించుకోవడంలేదని కాలనీవాసులు సోషల్ మీడియాకు తెలిపారు

దయచేసి మున్సిపాలిటీ కమిషనర్ స్పందించి ఇంకా కొన్ని వార్డులలో చెత్త చెదారం అలానే ఉండడం వలన దోమల బెడద ఎక్కువై ఇబ్బందుల గురవుతున్న కాలనీవాసులు ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించాలని కాలనీవాసులు కోరుతున్నారు

# త్రివేణి టాలెంట్ స్కూల్ బీరంగూడలో బాలల దినోత్సవం సందడిగా

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 14 తెలంగాణ పత్రిక

రామచంద్రాపురం డివిజన్ బీరంగూడ త్రివేణి టాలెంట్ స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు శు క్రవారం ఉత్సాహభరితంగా జరిగాయి. ప్రధాన అతిథిగా హాజరైన స్కూల్ డైరెక్టర్ వీరేంద్ర చౌదరి పిల్లలకు ప్రేరణాత్మక సందేశం అందించారు. విద్య, నైతికత, క్రమశిక్షణతో పాటు సృజనాత్మకత కూడా ప్రతీ విద్యార్థి వ్యక్తిత్వ అభివృద్ధికి అవసరమని పేర్కొన్నారు.ప్రత్యేక ఆహ్వానితులుగా సీఆరో సాయి నర్సింహా రావు పాల్గొని విద్యార్థులకు శు భాకాంక్షలు తెలిపారు.





ప్రిన్సిపల్ భవాని మాట్లాడుతూ బాలల దినోత్సవం పిల్లల ప్రతిభను వెలుగులోకి తెచ్చే అద్భుత వేదిక అని పేర్కొన్నారు.ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు నృత్యాలు, పాటలు, నాటికలు, యోగా ప్రదర్శనలు వంటి ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలు అందించారు. పిల్లల సందడి తో స్కూల్ ప్రాంగణం ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది.

# పెద్దమడూరు పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

దేవరుప్పుల, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక)

: మండలంలోని పెద్దమడూరు ఎంపీపీ ఎస్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా బాలల దినోత్సవం జరిగింది.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఆకవరం మధుసూదన్ రెడ్డి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులైన శ్రీమతి సుజాతా రెడ్డి, ఆయన కుమారులు సంతోష్ రెడ్డి, రమేష్ రెడ్డిలు కలిసి రూ.50 వేల విలువైన మూడు కంప్యూటర్లు బహుకరించారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు దాతలను అభినందించి సంతోషం వ్యక్తం చేశారు . తద్వారా ఏ ఐ ఏ ఎక్స్ ఎల్ ల్యాబ్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆకవరం సుజాత రెడ్డి, ఆకవరం రవీందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మారాణి, ఉపాధ్యాయులు వెంకన్న, ప్రతాప్, సత్యనారాయణ, రోజా , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మునుగొండ శారద, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు హాజరయ్యారు.



# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం పరిశీలన'

సదాశివనగర్, నవంబర్14(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండలంతో పాటు ఉత్తునూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కామారెడ్డి మార్క్ ఫెడ్ డీఎం శశిధర్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కమలాకర్ రావు,ప్రభాకర్ రావు,మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి,సీఈఓ నైముద్దీన్,విగ్నేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.





# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో నవీన్ యాదవ్ విజయం– అమీన్పూర్‌లో కాంగ్రెస్ సంబరాలు





పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 14 తెలంగాణ పత్రిక

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో పటాన్చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆదేశానుసారం అమీన్పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం భారీ ఎత్తున విజయోత్సవాలు నిర్వహించాయి.(ఫలితాలు ప్రకటించిన వెంటనే బీరంగూడలో పార్టీ కార్యకర్తలు భారీ బాణసంచా పేల్చి, పరస్పరం మిఠాయిలు పంచుకుంటూ ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు హర్షోద్వేగాలతో నేతలను అభినందిస్తూ ఆనందంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ “జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరూ ఏకతాటిపై నిలిచి సమిష్టిగా చేసిన ప్రచారమే పార్టీ ఘనవిజయానికి కారణమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తున్న ప్రజా సంక్షేమ పథకాలలో భాగమైన ఆరు గ్యారంటీలు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయి. నవీన్ యాదవ్ విజయం కూడా ఆ ప్రజా విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది,” అని పేర్కొన్నారు. అలాగే, “ప్రజల అభివృద్ధి, సంక్షేమం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రజలకు ఉపయోగపడే ప్రతి నిర్ణయం తీసుకునే బాధ్యతను కాంగ్రెస్ నెరవేర్చుతోంది. ఈ ఉపఎన్నికలో ప్రజలు మరొకసారి కాంగ్రెస్‌ను నమ్మారనడానికి ఈ ఫలితాలు నిదర్శనం,” అని అన్నారు. విజయోత్సవ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం చైర్మన్ సుధాకర్ యాదవ్, మన్నె రవీందర్, రమేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ప్రవీణ్, రాజేష్ చారి, లక్ష్మణ్, గోపాల్ రెడ్డి, మల్లేష్ యాదవ్, బిళ్ళ శ్రీనివాస్ యాదవ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నల్లబెల్లి నవంబర్ 14 తెలంగాణ పత్రిక

శ్రీ విద్యానికేతన్ పాఠశాల నల్లబెల్లిలో విద్యార్థిని విద్యార్థులకు నవంబర్ 14న బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు, ఈ కార్యక్రమంలో శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తమ హక్కులను తెలుసుకోవాలని విద్య వైద్యం రంగాలపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు అలాగే తల్లిదండ్రులు కూడా పిల్లలతో ఈరోజు సంతోషంగా గడపాలని పేర్కొన్నారు బాలల దినోత్సవం సందర్భంగా తమ పిల్లల అభిప్రాయాలను సేకరించి వారి ఆశయాల వైపు ముగ్గు చూపాలని తెలియజేశారు అలాగే పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు డి ఈ ఓ గా శ్రేష్ట శ్రీ.ఎం ఈ ఓ గా నందు. పాఠశాల డైరెక్టర్ గా స్నేహిత. ప్రిన్సిపాల్ గా





లక్ష్మీ ప్రసన్న. వ్యాయామ ఉపాధ్యాయులుగా స్టీఫెన్.దినేష్. తెలుగు విభాగంలో సూర్య తేజ అయాన్ హిందీ విభాగంలో బాలరాజు విష్ణు తేజ. ఇంగ్లీష్ విభాగంలో వైష్ణవి రశ్మిత. గణిత శాస్త్ర విభాగంలో నిఖిల్ సహస్రవాణి. సోషల్ టీచర్ గా తరుణ శ్రీ స్కూలు సిబ్బంది గా కొందరు విద్యార్థులు ప్రీ ప్రైమరీ ప్రైమరీ టీచర్లుగా వర్క్ చేశారు ఒకరోజు టీచర్లు తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు టీచర్ గా ఉండడం టీచర్ వృద్ధిని కొనసాగించడం దేవుడిచ్చిన వరమని విద్యార్థులు తెలియజేశారు అలాగే పాటలు బోధించిన ఒకరోజు ఉపాధ్యాయులకు బహుమతులు అందజేయడం జరిగింది గత రెండు రోజులుగా జరిపిన ఆటల పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కవిత బిక్షపతి ప్రిన్సిపాల్ మాడిశెట్టి సుధాకర్ ఒకరోజు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పెండ్యాల శ్రీనివాస్ రెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్యే



బోయినపల్లి, నవంబర్ 14, తెలంగాణ పత్రిక

బోయినపల్లి మండలం, దేశాయిపల్లి గ్రామం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్యాల శ్రీనివాస్ రెడ్డి తల్లి పెండ్యాల నర్సమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. ఆమె మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. విషయం తెలిసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కుటుంబ సభ్యులను ప్రగడ సానుభూతి తెలిపారు. నర్సమ్మ మృతి పట్ల తన తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఆయన, పార్టీ నాయకులు గ్రామస్తులతో కలిసి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెండ్యాల శ్రీనివాస్ రెడ్డి ను కలిసి ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. “ కష్టకాలంలో తనను ఓదార్చి తన వెంట ఉన్నందుకు మేము మీకు ఎప్పటికీ రుణపడి ఉంటాం,” అని అన్నారు.

# ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తోనే జూబ్లీహిల్స్ లో అభివృద్ధి సాధ్యం : పీవీ శ్రీరమణ

కూకట్‌పల్లి నవంబర్ 14 (తెలంగాణ పత్రిక)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించుకుని అభివృద్ధికి బాటలు వేశారని కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన పీవీ శ్రీరమణ అన్నారు. కేపీహెచ్‌బీ కాలనీలో శుక్రవారం పీవీ శ్రీరమణ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ లోని అన్నివర్గాల ప్రజలతో అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్న స్నేహశీలి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.



ఓటర్లు విజ్ఞత చూపించి అధికార పార్టీకి చెందిన అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం శుభ పరిణామమన్నారు. నవీన్ యాదవ్ గెలుపుతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. నవీన్ యాదవ్ కు మద్దతు తెలిపిన ప్రజలకు పీవీ శ్రీరమణ ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థులకు లయన్స్ క్లబ్ బహుమతుల ప్రధానం



దేవరుప్పుల, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు దేవరుప్పుల లయన్స్ క్లబ్ ప్రతినిధులు శుక్రవారం బహుమతుల ప్రధానం చేశారు. కల్చరల్ ప్రోగ్రామ్ లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ దేవరుప్పుల అధ్యక్షులు గోలి చిన్న ఉప్పల్ రెడ్డి, లయన్ ట్రస్ట్ చైర్మన్ మర్రి పట్టాభి రామ్ రెడ్డి, ప్రతినిధులు బూత్కూరు అశోక్ రెడ్డి, ఈదునూరు నరసింహారెడ్డి, హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# "జిల్లా గ్రంథాలయ సంస్థ, సంగారెడ్డి యందు
# 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

సంగారెడ్డి నవంబర్ 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

ఈరోజు జిల్లా గ్రంథాలయ సంస్థ, అధ్యక్షులు మరియు కార్యదర్శి గారి అధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా పండిత్ జవహార్ లాల్ నేహ్రు, డా"యస్.ఆర్. రంగనాథన్, మరియు సరస్వతి దేవి చిత్రపటాలకు పూలమాల వేసి వారోత్సవాలను ప్రారంభం చేయడం జరిగింది. అధ్యక్షులు మాట్లాడుతూ గ్రంథాలయంలో గ్రంథాలయాలను మంచి స్థితిలో వినియోగించుకోవాలని, ఇక్కడ చదువుకున్న వారు వివిధ విభాగాలలో ఉన్నత ఉద్యోగాలు సాధించారని, ఇంకా ఏమైనా సహాయ సహకారాలు కావాల్సిన అధికారుల దృష్టికి తెచ్చినచో మరింత సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రచయిత రాజశేఖర్ రెడ్డి గారు రచించిన " పర్సనాలిటి డెవలప్మెంట్ " పుస్తకము గ్రంథాలయానికి బహూకరించడం జరిగింది. బాలుర ఉన్నత పాఠశాల బాలురు వారి ఉపాధ్యాయులు నరేద్ర సార్ హాజరయ్యారు, సాహితీ పాఠశాల బాలికలు మరియు గ్రంథాలయ పాఠకులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది శ్రీనివాస్, ప్రశాంత్, శోబారాణి, వరలక్ష్మీ, సావిత్రి, కృష్ణముర్తి, నాగరాజు, తదితరులు పాల్గోన్నారు.



## శ్రీ అక్షర పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



ముధోల్:14నవంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని శ్రీ అక్షర పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు నెహ్రూ వేషధారణతో పాటు విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు రావడంతో పాఠశాల ప్రాంగణంలో సందడి నెలకొంది. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలోని తరగతి గదులను విద్యార్థులు చక్కగా అలంకరించారు. అలాగే పాఠశాల ఆవరణలో విద్యార్థులు చాచా నెహ్రూ పట్ల చక్కటి ఉపన్యాసాలను ఇస్తూ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని రాబోయే రోజుల్లో చాచా నెహ్రూ యొక్క ఆశయాలను నెరవేర్చాలని పేర్కొన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, మొబైల్ ఫోన్లకు, టీవీలకు దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ వహించి దేశానికే మంచి పేరు తెచ్చి పెట్టాలని అన్నారు. అనంతరం చక్కటి ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను ఈ దేశానికి అందించిన మహెూన్నత వ్యక్తి రాంజీ మలోజీ సక్పాల్

-భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్





వాంకిడి,నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):-

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను భారత దేశానికి అందించిన రాంజీ మలోజీ సక్పాల్ త్యాగం అమూల్యమని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. శుక్రవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో నిర్వహించిన సుబేదార్ రాంజీ మలోజీ సత్పాల్ 177వ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన ప్రసంగించారు. అల్ప వర్గాలకు చదువు అవకాశాలు లేని కాలంలోనే భీం రావు అంబేద్కర్‌కు ఉన్నత విద్యను అందించడానికి సత్పాల్ చేసిన కృషి ప్రతి కుటుంబానికి ఆదర్శమని పేర్కొన్నారు. భవిష్యత్తు అభివృద్ధికి విద్యే మార్గమని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత స్థాయికి చేర్చేందుకు ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమం ప్రారంభంలో త్రిశరణ, పంచశీల వందనాలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో ప్రయాణికులకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, కార్యదర్శి రోషన్ ఉప్రే, సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు, బౌద్ధ ఉపాసకులు రమేష్ డోంగ్రే, దుర్గం మనోజ్, విఠల్ తదితరులు ఉన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం

-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో బోయినపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఘనంగా సంబరాలు.





సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 14,తెలంగాణ పత్రిక

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించిన సందర్భంగా, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయినపల్లి మండల కేంద్రంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాట్లాడుతూ నవీన్ యాదవ్ గెలుపును సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఆయన గెలుపు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ప్రజల మధ్య పటిష్టమైన మద్దతు ఉన్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ కార్యక్రమాలు, భవిష్యత్తు సంక్షేమ పథకాలు 22 నెలల పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జూబ్లీహిల్స్ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి, ప్రజలు విజయాన్ని అందించారని తెలిపారు. సత్యం , కాంగ్రెస్ పార్టీ ప్రజల సేవలో నడుస్తూ మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశ పెడతామని హామీ ఇచ్చారు.

**జూబ్లీహిల్స్ ప్రజల ధీమా:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నవీన్ యాదవ్ గెలుపు ను భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని దృఢంగా నిలపడంలో కీలకమని ఆయన వివరించారు. , గతంలో అధికారంలో ఉన్న పాలకుల నిరంకుశ పాలనకు ఈ గెలుపు నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## కోదాడ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, కాలేజీ లో ఘనంగా బాలల దినోత్సవం



కోదాడ : నవంబర్ 14(తెలంగాణ పత్రిక).

స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి శుక్రవారం స్థానిక హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, గర్ల్స్ జూనియర్ కాలేజీలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ పుల్లూరి వెంకటనారాయణ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.?ఈ సందర్భంగా పాఠశాల,కళాశాల ఆవరణలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థినులు ఉపాధ్యాయులుగా, ఉపాధ్యాయినీలుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. అంతేకాక, పలువురు విద్యార్థినులు విద్యాశాఖ మంత్రి, కలెక్టర్, డీఈఓ, ఎంపీ, ఎమ్మెల్యే వంటి ప్రముఖుల వేషధారణలో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించారు.ఇది విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను, బాధ్యతను పెంపొందించేందుకు దోహదపడుతుందని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జ్ గోవర్ధన్, క్యాంపస్ ఇంచార్జ్ రాయుడు, ఉపాధ్యాయులు కన్నయ్య, రవీందర్ నాయక్, విజయ్ ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని పూలమాల వేసి నివాళ్లులు అర్పించిన - గరికపాటి



నర్సంపేట నవంబర్ 14 తెలంగాణ పత్రిక

నర్సంపేట నియోజకవర్గం,నర్సంపేట పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త చెదలవాడ ముకుందరావు దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ రాజ్య సభ సభ్యులు, జాతీయ నాయకులు గరికపాటి మోహన్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి .వారి వెంట మాజీ ప్రజా ప్రతినిధులు,జిల్లా కౌన్సిల్ మెంబర్,మండలాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,ఉపాధ్యక్షులు,సీనియర్ నాయకులు,ముఖ్య నాయకులు,వివిధ మోర్చాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పాలన వ్యవస్థపై అవగాహన పెంచుకోవాలి!

ప్రిన్సిపాల్ రాజిరెడ్డి




సదాశివనగర్, నవంబర్14(తెలంగాణ పత్రిక):

తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి సాధ్యమని సదాశివ నగర్ మండల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజారెడ్డి అన్నారు.సదాశివనగర్ మండల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజారెడ్డి అన్నారు.శుక్రవారం ఆదర్శ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్,టీచర్స్ మీటింగ్‌లో ఆయన పాల్గొని దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం మెగా తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసిందన్నారు.అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా ప్రజలకు పార్లమెంట్‌లో ప్రాతినిథ్యం వహించే పాలక,ప్రతిపక్షాలు,దేశాభివృద్ధి,సక్షేమం,రక్షణ,పరిశ్రమల పురోగతి తదితర అంశాల్లో తీసుకునే నిర్ణ యాలు,సాగే పరిపాలనపై క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆత్మస్థైర్యం గట్టిగా ఉండాలి
## టీజీ ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి



సంగారెడ్డి నవంబర్ 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

సంగారెడ్డి మండలం కల్పవూరు మంజీరా డ్యాములు పుల్కల్, చౌటకూర్ మండల కేజీబీవీ విద్యార్థులకు నిర్వహిస్తున్న అడ్వెంచర్ కార్యక్రమాన్ని టి జి ఐ ఐ సి చైర్పర్సన్ నిర్మల రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ, ఆత్మస్థైర్యంతో విద్యార్థులు ముందుకు వెళ్లాలని వెనకడుగు వేయకుండా ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ప్రతి ఒక్క విద్యార్థి ఒక సైన్యంలా సైనికుడిలా ముందడుగు వేయాలి గాని వెనకడుగు వేయరాదని ఆమె గట్టిగా తెలిపారు. అలాగే చదువులో కూడా ప్రతి పాఠ్యాంశంలోనూ ముందడుగు వేయాలి గాని వెనుకడుగు వేయరాదని ఆత్మస్థైర్యం నిండి నేను ఒక ఆఫీసర్ను అవుతాను అని గట్టి పట్టుదలతో చదువులో ముందుండాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డివో వెంకటేశ్వర్లు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బోధన్ పట్టణంలో. నెహ్రూ జయంతి వేడుకలు నిర్వహించుకున్నారు



తెలంగాణ తెలుగు దినపత్రిక. బోధన్. నవంబర్. 14.

నిజాంబాద్ జిల్లా బోధన పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పండిత్ జవహర్ లాల్ నెహ్రూ గారి జయంతి వేడుకలు చాలా ఘనంగా నిర్వహించుకున్నారు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించుకున్నారు స్వతంత్ర పోరాటంలో పోరాటంలో పాల్గొన్న నాయకుడు అని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశ స్వతంత్రంలో చేసిన సేవలను గుర్తుచేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు. శరత్ రెడ్డి దాము. ఇతర.కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముధోల్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సంబరాలు



ముధోల్:14నవంబర్(తెలంగాణ పత్రిక)

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడంతో మండల కేంద్రమైన ముధోల్ లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలతో సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ సమీపంలో టపాసులు కాల్చి కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం మండల అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హయంలోనే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. అనంతరం నవీన్ యాదవ్ అఖండ విజయాన్ని దక్కించుకోవడంతో కార్యకర్తలు మిఠాయిలను పంచుకొని సంబరాలను చేర్చుకున్నారు. నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, కిషన్ పటేల్, రావుల శ్రీనివాస్, పతంగి కిషన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎస్ కే నాజీమ్, అజీజ్, ఖలీద్ పటేల్, పోత రెడ్డి,యాదవ్ తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూబ్లీ హిల్స్ లో కాంగ్రెస్ విక్టరీ

– ధర్మోరాలో కాంగ్రెస్ శ్రేణుల విజయోత్సవ సంబరాలు...

లోకేశ్వరం నవంబర్ 14 ( తెలంగాణ పత్రిక):



గత నెలలో ఎన్నికల సంఘం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసిన నాటినుండి ఏ పార్టీకి విజయం వరిస్తుందో అనే ఉత్కంఠకు నేటితో తెరపడింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాల ప్రకారమే శుక్రవారం విడుదలైన ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ విజయ డంఖా మోగించింది. సుమారు 25 వేల మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు ఆకాశన్నంటాయి. నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని ధర్మోరా గ్రామంలో మాజీ ఎంపీపీ మరియు అడెల్లి పోచమ్మ ఆలయ ధర్మకర్త మామిడి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు టపాసులు కాల్చి, స్వీట్లు పంచి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి సుమారు రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన పేరుతో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిదర్శనమే ఈ 'జూబ్లీహిల్స్' విజయమని కొనియాడారు. ఈ విజయంతో ప్రజల్లో ఉన్న అనుమానాలతో పాటు, ప్రతిపక్షాల నోర్లు సైతం మూతపడ్డాయని అన్నారు. బిజెపి,బీఆర్ఎస్ పార్టీలు ఎన్ని కుయుక్తులు పన్నినా, కుతంత్రాలు చేసినా రాష్ట్ర ప్రజలు నమ్మేలా లేరనే విషయం ఈరోజు ప్రజల తీర్పుతోనే తేటతెల్లమైందని అన్నారు. ఇదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీయే విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బైండ్ల సాయన్న, అసీబ్,శ్రీనివాస్ గౌడ్, మెడికల్ రవి, భూమన్న, ధర్మన్న, మేర సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## అనంతపల్లి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 14)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్వయం పరిపాలన దినోత్సవం కూడా నిర్వహించుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా పిఈటిగా, అటెండర్లుగా అత్యంత ఉత్సాహంగా పాలొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.గురుదేవ్ విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.రాజశేఖర్ ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నాయిని అంజలి, అంగన్వాడీ టీచర్ భారతి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ రెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్,14)



బోయినిపల్లి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్యాల శ్రీనివాస్ రెడ్డి, తల్లి పెంద్యాల నర్సమ్మ, ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించిన చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం,ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

# ప్రజాపాలనకు పట్టాభిషేకం:

# జూబ్లీహిల్స్ విజయంపై జన్నారం కాంగ్రెస్ ఉప్పొంగింది!

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్14:



మంచిర్యాల, జన్నారం: నవీన్ యాదవ్ గెలుపు సంబరాలుబీ నేతల హర్షం ?తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో సాగుతున్న ప్రజాపాలనకు ప్రజలు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారని, జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాలు నిరూపించాయని జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉద్ఘాటించాయి. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అపూర్వ విజయాన్ని పురస్కరించుకుని, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు జన్నారంలో గురువారం సాయంత్రం ఘన విజయోత్సవ కార్యక్రమం జరిగింది. ?ముజఫర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో ఉల్లాసం ?మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజా ముజఫర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాలలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పట్టణ ప్రధాన కూడలిలో గుమిగూడిన కాంగ్రెస్ నేతలు పటాకులు కాల్చి, స్వీట్లు పంచుకుంటూ జూబ్లీహిల్స్ విజయాన్ని ఉల్లాసంగా స్వాగతించారు. ?ఈ సందర్భంగా ముజా ముజఫర్ అలీ ఖాన్ మాట్లాడుతూ, "ప్రజలకు అండగా నిలబడే కాంగ్రెస్ సిద్ధాంతానికి, యువ నాయకత్వానికి ఈ గెలుపు నిదర్శనం. ప్రజలు కేసీఆర్ పక్షాన ఉన్నారని ప్రచారం చేసిన వారికి ఇది గట్టి గుణపాఠం" అని వ్యాఖ్యానించారు. ?శ్రేణులలో నూతనోత్తేజం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, సుభాష్ రెడ్డి, మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ మచ్చ శంకరయ్య, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు అజ్మీరా నందు నాయక్, మామిడిపల్లి ఇందయ్య సహా అనేక మంది ముఖ్య నాయకులు కాంగ్రెస్ జెండాలు చేతబూని విజయోత్సవ ప్రదర్శనలో పాల్గొన్నారు. జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్మత్ ఖాన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి గణేష్ నేతృత్వంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని, కాంగ్రెస్ పార్టీ జిందాబాద్, నవీన్ యాదవ్ జిందాబాద్ అంటూ నినాదాలతో జన్నారం వీధులను మారుమోగించారు. ముఖ్యంగా, దాముక కరుణాకర్, ముత్యం సతీష్, పాదం రాకేష్, దుర్గం గంగాధర్, పద్మారావు, శేషు రావు, ప్రదీప్, బెడద సత్తయ్య, లాకావత్ తిరుపతి, గాజుల సత్తయ్య, సోషల్ మీడియా మండది ననేశ్వర్, షాకీర్ అలీ, బోడ రవి నాయక్, మహమ్మద్, చంద్రయ్య, నాయిని రమేష్, వాసాల భాస్కర్, కంప సుధీర్ కుమార్, ధర్మ నాయక్, ఈర్నాల గంగన్న, షాహిన్ సుల్తానా వంటి నాయకులు, కార్యకర్తలు తమ ఉత్సాహాన్ని ప్రదర్శించి, ఈ గెలుపు భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తుందని పేర్కొన్నారు.

# మొదలైన 25 వ మండల పూజ మహోత్సవ వేడుకలు







శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రజతోత్సవ వేడుకలు

వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభం

ప్రారంబించిన ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా,ట్రస్ట్ సభ్యులు

నర్సంపేట, నవంబర్ 14 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయంలో శుక్రవారం 25 వ మండల పూజ మహోత్సవ రజతోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 25 వ (పంచవింశతి) మండల పూజ సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుగుతున్న నేపథ్యంలో దేవాలయంలో మహాగణపతి హోమంతో మొదలైన పూజలు ఓంకార ధ్వజారోహణ గోపూజ,సుదర్శనహోమం ప్రత్యేక పూజలు చేపట్టారు.అనంతరం వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దేవాలయం ట్రస్ట్ చైర్మన్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా, అధ్యక్షుడు సైఫా సురేష్,కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ మాట్లాడుతూ తెలంగాణలో మినీ శబరిమలైగా నర్సంపేట అయ్యప్ప దేవాలయం మారుతున్నదని పేర్కొన్నారు.శబరిమలై తలపించే విధంగా 3 కోట్ల నిధుల దాతల సహకారంతో దేవాలయం అభివృద్ధి సుదరీకృతం అవుతున్నదని తెలిపారు.దీక్ష సమయంలో ఇరుముడి సమర్పించే భక్తులకు ప్రత్యేక వసతుల ఏర్పాట్లు చేసినట్లు వారు వివరించారు.2000 లో ప్రతిష్టించిన దేవాలయం నేడు సిల్వర్ జూబ్లీ మహోత్సవ వేడుకలు ప్రారంభం కావడం ఈ ప్రాంతానికి మరింత భక్తిభావం మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.శబరిమలైలో జరిగే విధంగా నర్సంపేట శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయంలో శాస్త్రోత్తంగా పూజల నిర్వహణ జరుగుతున్నదని వివరించారు.దేవాలయంలో సుబ్రమణ్య స్వామి షష్టి పూజలు నిర్వహణ ఉంటుందని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రతీ నెల ఉత్తర నక్షత్రం నాడు పడిపూజ కార్యక్రమం నిర్వహణ జరుగుతున్నదని వారు తెలిపారు.మండల పూజల ప్రారంభం నుండి మొదలై ఈ నెల 15 ఉత్తర నక్షత్ర పడిపూజ,22 న పుష్పాభిషేకం, పడిపూజ,డిసెంబర్ 1,2,4,6 తేదీలలో దేవాలయ స్థల, ఇతర దాతలతో పడిపూజల నిర్వహణ,డిసెంబర్ 8 న గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పల్లివేట కార్యక్రమం ఉంటుందన్నారు. 9 వ తేదీన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, వరంగల్ జిల్లా మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ దంపతులతో మాదన్నపేట చెరువు వద్ద అయ్యప్పస్వామి పంబా ఆరాట్ మహోత్సవం, పంబాసద్ది మహా అన్నదాన కార్యక్రమం,పడిపూజ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 12 న పడిపూజ, సిల్వర్ జూబ్లీ మహోత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజల్లో 16 న సహస్ర కలిశాభిషేకాల మహోత్సవం,17 న హరిహర సహిత,సుబ్రమణ్యస్వామి, శాస్తా సహిత సువత్సల ఆంజనేయస్వామి దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవాలు, 18 స్థల దాతలతో పడిపూజ కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అయ్యప్పస్వామి 27 న పుష్పాభీషేకం, పడిపూజ, మండల పూజలు ముగింపు కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. అలాగే 2026 జనవరి 1 న పరకాల ఎమ్మెల్యే రేవూరి సునంద ప్రకాష్ రెడ్డితో పడిపూజ,మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా, అధ్యక్షుడు సైఫా సురేష్ తెలిపారు.

**జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం..**

శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయంలో శుక్రవారం 25 వ మండల పూజ మహోత్సవ రజతోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమం వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం జరుగగా జిల్లా అధ్యక్షులు గోనెల రవీందర్, కార్యదర్శి బూరల సత్యనారాయణ కోశాధికారి ఇరుకు కోటేశ్వర రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవునూరి అంజయ్య హాజరై ట్రస్ట్ సభ్యులలో కలిసి ప్రారంభం చేశారు. జిల్లా అధ్యక్షుడు గోనెల రవీందర్ మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమానికి 11 క్వింటాల బియ్యాన్ని అందిస్తున్నట్లు ప్రకటించారు.

**మహా అన్నదానానికి లక్ష రూపాయల విరాళం.**

మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ సభ్యులు, దేవాలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షులు మాదారపు చంద్రశేఖర్ గుప్తా ఒక లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాలలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు ఇరుకు కోటేశ్వర్ రావు పబ్బా రమేష్, అనంతుల రాంనారాయణ, శ్రీరాముల శంకరయ్య, చక్ల కృష్ణమూర్తి పాలకుర్తి శ్రీనివాస్,వజినపల్లి శ్రీనివాస్, బొద్దుల దివాకర్, తక్కల్లపల్లి యుగంధర్ రావు, బండారిపల్లి చెంచారావు, కోమండ్ల గోపాల్ రావు,గండు రవి,దొడ్డ వేణు, మల్యాల రాజు, శ్రీరామ్ కిరణ్ మల్యాల ప్రవీణ్,ప్రతాపని శ్రీకాంత్,నర్సంపేట డివిజన్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గంధం నరేందర్ కార్యదర్శి సింగరికొండ మాధవ శంకర్, కోశాధికారి కురంగండ్ల రవి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న కు పరామర్శ

మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్ .

డోర్నకల్ నవంబర్ 14 (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న,కు గాలి బ్లాడర్ స్టోన్స్ సర్జరీ చికిత్స జరిగింది అని తెలుసుకొని అనంతరం ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న మరిపెడ మండల ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న, ను పరామర్శించిన, మరిపెడ ఉమ్మడి గ్రామపంచాయతీ, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, సిటీ హమాలి సంఘం, రిక్షా కార్మిక సంఘం, సివిల్ సప్లయ్ గిడ్డంగి హమాలి సంఘం, రైస్ మిల్స్ డ్రైవర్స్ అసోసియేషన్, సెంట్రింగ్ సంఘం, పెయింటింగ్ సంఘం, ఆటో, ట్రాలి డ్రైవర్స్ యాజమానుల సంఘం, కమ్యూనిస్టుల సంఘాల, గౌరవ అధ్యక్షులు, మరిపెడ ఉమ్మడి గ్రామపంచాయతీ, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని, వైద్యుల సూచనల ప్రకారం సమయానుసారంగా మందులు వాడుతూ విశ్రాంతి తీసుకోవాలని తగు సూచనలు తెలిపారు.

## ఆమనగల్లులో కాంగ్రెస్ పార్టీ సంబరాలు

ఆమనగల్లు నవంబర్ 14 తెలంగాణ పత్రిక

జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ 25 వేల మెజారిటీతో ఘన విజయం సాధించడం పట్ల ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కి అనుకూలంగా నినాదాలు చేస్తూ డ్యాన్సులు చేశారు. స్వీట్లు తినిపించుకొని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, ఖలీల్, ఖాదర్ ఖాద్రి, ఖాదర్. విజయ, ఎంగిలి ప్రసాద్, బాబా, రాఘవేందర్, కుమార్ గౌడ్. మెకానిక్ బాబా, కాలే మల్లయ్య. శేఖర్ గౌడ్, వస్పుల శ్రీకాంత్, నాజర్, సురేష్ నాయక్, హరిలాల్. కొండల్ రెడ్డి, డిగ్రీ కృష్ణ ,పత్తి నాయక్ ,రాజు ,రవి ,రఫీ ,జగదీష్ కృష్ణ యాదవ్, గోపాల్, తయ్యబ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శోభయమానంగా గ్రామీణ ఆలయాలకు దూప దీప సేవలు..

నర్సంపేట నవంబర్ 14 తెలంగాణ పత్రిక

ఆచార్య సేవగా భగవత్ భాగవత సేవ చిన జీయర్ స్వామి పిలుపు....... తేదీ. 14.11.2025 శుక్రవారం రోజున స్థానిక స్థానిక నర్సంపేట గ్రామం మండలం పరీధి వల్లభనగర్ శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానూజ చిన జీయర్ స్వామి వారి మంగళశాషనాలతో వల్లభ నగర్ మల్లంపల్లి ప్రధాన రహదారి కోరిక కొంగు బంగారమైన శ్రీ హనుమాన్ ఆలయం, నాగుర్ల పల్లిలో గ్రామం మధ్యలో గ్రామదేవత బొడ్రాయి శ్రీ అంజనేయ ఆలయం,ధర్మా రావుపేట స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల పర్యవేక్షణ వికాస తరంగిణి కార్యవర్గ సభ్యులు అక్కడి ప్రజలు మహిళలు హాజరై ప్రాంత ప్రజలచే భక్తితో ఆలయ దర్శనం నిత్య పూజాదికలు మూల వీరాట్టుకు జరిగేలా చెప్పడం వారిచే ప్రార్థిన గీతం శ్రీ రామ భజనలు అర్చకులకు ధర్మ కర్తలకు సన్మానం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో నాగుర్ల పల్లి మాజీ సర్పంచి రాజహంస, సాదుల అశోక్ కేదారీ గ్రామ పెద్దలు, మహిళలు, యువత పాల్గొని వాళ్లలో ప్రేరణ కల్పించడం జరిగింది, కమిటీ వేసుకొని ఆర్థిక నీది ఏర్పాటు చేసుకొని నిత్య దూప దీప నైవేద్యము అర్చకుడి స్థితిగతి ఏర్పటుకు మేము సిద్ధంగా ఉన్నామని రాజహంస మాట ఇచ్చారు, సాధుల అశోక్ మాట్లాడుతూ చిన జీయర్ స్వామి వారి సేవలు కొన్ని ఏండ్లనుండి మేము చూస్తున్నాం మా గ్రామాలకి పర్యవేక్షణకై మీరు వచ్చి మమ్మల్ని చైతైన్యం చేశారణి చెప్పారు మహిలలు కూడా వారి మాటల్లో నిత్య దీపారాధని కి మా సేవలు ఉంటాయాని ఒక ట్రస్ట్ ఏర్పటు చేసుకుంటామణి చెప్పారు, యువ వికాస్ బాధ్యులు ఎర్రబోయిన రాజశేఖర్ మాట్లాడుతూ ఆలయాల్లో నూతన శోభా కుగ్రామాల్లో దీప హారతి నిత్య పూజలు జరిగేలా మీరంతా సహకరించాలని చెప్పారు... కార్యక్రమం లో భక్తులు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమం సుసంపన్నం చేశారు, వికాస తరంగిణి అధ్యక్షులు ఎంవీ. కృష్ణ రావు పూజా సమాగ్రి అందజేసి నారు భజన చేయించారు, కార్యకర్త శ్రీ మల్యాల వినయ్ నిత్య దీపారాధనకు విలువైన సూచనలు వస్తురూపేన పూజాదికాలు ద్రావ్యాలు ఇవ్వాలని చెప్పారు, కార్యదర్శి దాస్యం.రంగనాధస్వామి ప్రార్థిన గీతాన్ని అందరిచే చెప్పించారు, ఇట్టి అర్చుక స్వాములు ఎ. కౌశిక్, శివ, శేషు, రవీందర్ ధర్మకర్త వల్లభనగర్, ప్రజలు భక్తులు మహిళలు పాల్గొని కార్యక్రమం సుసంపన్నం చేశారు ఇట్టి కార్యక్రమం తరంగిణి శాఖ నర్సంపేట చేపట్టారు.

# అసమానతలు లేని సమాజంకై విద్యార్థులు పోరాడాలి. పిడిఎస్ యు,పిలుపు.

తెలంగాణ దినపత్రిక: నవంబర్ 14.
బోధన్ పట్టణం :






ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి స్ యు ) బోధన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో "పట్టణ మహాసభను "ప్రభుత్వ మధుమలాంచ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పి డి ఎస్ యు మాజీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది జి శ్రీనివాస్ హాజరై వారు మాట్లాడుతూ సమాజంలో అసమానతలు పెరిగిపోయాయని ధనికుడు మరింత ధనికుడు గా అవుతున్నాడని పేదవాడు మరింత పేదవాడు గా అవుతున్నాడని డబ్బున్న వారికి ఒక రకమైన విద్య లేని వారికి మరొక రకమైన విద్య దేశంలో అందుతుందని వారు ఆవేదన వ్యక్తపరిచారు అందరికీ ఒకే రకమైన నాణ్యమైన విద్య అందాలని అసమానతు లేని సమాజం కోసం విద్యార్థులు పోరాడాలని పిలుపు నిచ్చారు రాష్ట్రంలో పేద విద్యార్థుల కోసం పిడిస్ యు,అండగా ఉంటుందని అనేక సంక్షేమ హాస్టల్ సమస్యల పైన పాఠశాల, కళాశాల సమస్యల పైన ఉద్య మించింది అన్నారు పాలకులు కుట్రపూరి తంగానే ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు, కార్పొరేటు విద్యకు ప్రోత్సహిస్తున్నారని దేశంలో విద్యా పేరిట కోట్ల రూపాయలు వ్యాపారం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తపరిచారు, 1 నుండి 14 సంవత్సరాల లోపు ఉన్న విద్యార్థులందరికీ ఉచిత నిర్బంధ విద్య అందించాలని రాజ్యాంగం చెప్పుతున్న పాలకులు పట్టించుకోవడం లేదన్నారు, మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020 పేరుతో కరోనా కాలంలో ఏకపక్షంగా రాజ్యాంగ విరుద్ధంగా ఫెడరల్ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రాల హక్కులను కాలర సిందని పేర్కొన్నారు విద్యా కాషాయీకరణ వలన అశాస్త్రీయ భావజాలం, మూఢనమ్మకాలు పెరిగిపోతున్నాయని వారు మండిపడ్డారు శాస్త్రీయ విద్యా సాధనకై విద్యార్థులు ముందుండి పోరాడాల నిపించారు, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ల కొరకు ఫీజు రీయాంబర్స్మెంట్ కొరకు విద్యార్థులు రోడ్లపైకి వచ్చిన పాలకులు పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్యగా భావించారు ప్రభుత్వ విద్యా పరిరక్షించి నప్పుడు అందరికీ సమానమైన విద్య సమానమైన విద్య నాణ్యమైన విద్య అందుతుందని అందుకు జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ , రంగవల్లి ఇచ్చిన స్ఫూర్తితో విద్యార్థులు ముందుండి పి డి ఎస్ యు జెండా తో పోరాడాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆర్ గౌతమ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ కార్తీక్ జిల్లా నాయకులు కే సాయినాథ్, కే ఆకాష్, బలరాం ,బాలకృష్ణ, సామేల్, సచిన్, గంగాధర్, విక్టోరిపాల్, నందిని నిత్య శ్రీలతోపాటు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ అందజేత



ఆమనగల్లు నవంబర్ 14 తెలంగాణ పత్రిక

రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విటాయిపల్లి కి చెందిన సబితా శ్రీను కు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైంది. ఈ సందర్భంగా లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రొసీడింగ్ అందజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఇండ్లు కట్టిస్తాను అని హామీ ఇచ్చారు ఇచ్చిన హామీ ప్రకారం లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు ఇవ్వడం జరిగింది. ఇండ్ల మంజూరుకి కృషి చేసిన ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ నాయక్, పర్వతాలు, రవి, శ్రీను, రమేష్, వార్డ్ ఆఫీసర్ సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

# వివేక విద్యా భారతి పాఠశాలలో చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్






ఆమనగల్లు నవంబర్ 14 తెలంగాణ పత్రిక

రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ లోని స్థానిక వివేక విద్యా భారతి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు చక్కటి వేషధారణలతో ఆటపాటలతో, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆహ్లాదంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోలి శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ మహమూద్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. వివిధ పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు.

# బీహార్ ఎలక్షన్ లో బిజెపి ఆధిక్యత తో బోధన్ లో సంబరాలు.

తెలంగాణ దినపత్రిక: నవంబర్ 14. బోధన్ పట్టణం :



బోధన్ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారము మధ్యానానికి బీహార్ఎన్నికల కౌంటింగ్ లో244 సీట్లకు గాను 200 సీట్లలో అధిక్యత ప్రదర్శిస్తూ ఉండడం తో భాజపా పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు, స్థానిక ప్రజలకు కార్యకర్తలకు మిఠాయి పంచతు ఆనంద ఉత్సవంతో సంబరాలు జరిపారు. నేడు దేశ ప్రజలు దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమం ,దేశ భద్రత కోసం నిరంతరం శ్రమిసుండడం గమనించి ఓటు రూపంలో నరేంద్ర మోడీ కి మద్దతు తెలుపుతన్నారని పేర్కొన్నారు.నేడు బిహార్ ప్రజలు ఇస్తున్నటువంటి తీర్పును కొనియాడుతూ బీహార్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు పట్టణ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, కోశాధికారి పప్పుల వేణు, కార్యదర్శి సప్పిల్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఎనుగంటి గౌతమ్ గౌడ్, నాయకులు అనిల్, ఫణి, ప్రీతం గౌడ్, బిల్లా విజయ్, సాగర్, శ్రీకాంత్, రాజు, పడాల శ్రీనివాస్, కుమార్ ,లోకేష్, ధర్మేందర్ సింగ్, పంజాబ్ సింగ్, పవన్ కళ్యాణ్, భాస్కర్, నవీన్, శంకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన



-టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్
నర్సంపేట నవంబర్ 14 తెలంగాణ పత్రిక

శ్రీ వెంకటేశ్వర రైతు మిత్ర సంఘం కమలాపురం వారి ఆధ్వర్యంలో నేడు ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ..ఈ కార్యక్రమంలో ఏఈఓ అభిబ్, కిసాన్ కాంగ్రెస పట్టణ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట పట్టణ వర్కింగ్ పంబి వంశీకృష్ణ, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, ప్రధాన కార్యదర్శి గద్ద జ్యోతి, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, శ్రీ వెంకటేశ్వర రైతు సంఘం అధ్యక్షులు ముత్తినేని వీరయ్య, ప్రధాన కార్యదర్శి కోరే మల్లేష్, కార్యదర్శి కంచు రవి, కోశాధికారి లోడె పెద్దరాజు, పూజారి సారంగం గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

# నిజామాబాద్ లో బీహార్ సంబరాలు

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 14, తెలంగాణ పత్రిక





నిజామాబాద్ లో బీహార్ సంబరాలు అంబరాన్నంటాయి.. బీహార్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి అధ్యక్షతన విజయోత్సవాలు నిర్వహించరు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ హాజరై కార్యకర్తలను ఉత్సాహపరిచారు.. జిల్లా పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన పాదయాత్ర ప్రధాన రహదారి మీదుగా సాగి అనంతరం నిఖిల్ సాయి చౌరస్తా వద్ద ఘనంగా సంబరాలు నిర్వహించారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ ఈ సంబరం కేవలం బీహార్ రాష్ట్ర విజయానికి మాత్రమే కాదు దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్తున్న శక్తుల విజయానికి సూచిక అన్నారు.. బీహార్ ప్రజలు ఇచ్చిన తీర్పు చాలా స్పష్టమైన సందేశం చెబుతోందని అన్నారు.. అభివృద్ధి గెలుస్తుంది సేవ గెలుస్తుంది సత్యం గెలుస్తుంది.. ఈ తీర్పు దేశ ప్రజల మనసులో ఎన్డిఏ ప్రభుత్వంపై ఉన్న విశ్వాసానికి ప్రతిబింబం అని వ్యాఖ్యానించారు.. బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందన్నారు.వాగ్దానాలు మైక్ మీద చెప్పడానికి మాత్రమే కాదు ప్రజల జీవనంలో మార్పు తీసుకురావడానికి అని చెప్పుకొచ్చారు.. అందుకే ఈ రోజు బీహార్ ప్రజలు ఎన్డీయే చేతిని మళ్లీ బలంగా పట్టుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. మన దేశం అభివృద్ధి వైపు పరుగులు తీస్తోందనీ రైతు నుండి విద్యార్థి వరకు మహిళ నుంచి యువకుడు వరకు ప్రతి వర్గానికీ చేసిన సేవను ప్రజలు గుర్తిస్తున్నారని వివరించారు.. అందుకే బీజేపీ మీద ఉన్న నమ్మకం రోజు రోజుకు పెరుగుతోందన్నారు.. ప్రజలు కోరేది గొడవలు కాదని గొప్ప పనులు. వాగ్దానాలు కాదని వాస్తవ సేవ అన్నారు.. బీహార్ విజయం మనందరికీ ఒక సంకేతం అని చెప్పారు.. ముందు ముందు పెద్ద విజయాలు మన కోసం ఎదురు చూస్తున్నాయని ధీమా వ్యక్తంచేశారు. మనం ఏకమైతే విజయం మనదే అన్నారు.. కేంద్ర బీజేపీ నాయకత్వానికి, బీహార్ ప్రజలకు కార్యకర్తలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు... ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ బిజెపి నాయకులు న్యాలం రాజు తాజా మాజీ కార్పొరేటర్ మాస్టర్ శంకర్, ఎర్రం సుధీర్, మండల అధ్యక్షులు ఆనంద్ రావు, తారక వేణు,బిజెపి నాయకులు ఇల్లందుల ప్రభాకర్,బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ పుట్ట వీరేందర్, ఇప్పకాయల కిషోర్,మఠం పవన్, భూపతి చిరంజీవి, దీపక్, నరేష్, శిలా శ్రీనివాస్, భూమేష్ మరియు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



ఆత్మకూరు: నవంబర్ 14, (తెలంగాణ పత్రిక):

తెలంగాణ మైనారిటీ బాలికల ములుగు దేవగరిపట్నం గురుకుల పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం తో పాటు బాలల దినోత్సవం ఘనంగా జరిగాయి. స్వయం పరిపాలన దినోత్సవం లో పాఠశాల విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి అందరిని తమ బోధనతో ఆకట్టుకున్నారు. బాలల దినోత్సవం సందర్భంగా భారతదేశ మొట్టమొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, శ్రీలత మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. స్వయం పరిపాలన దినోత్సవం లో పాల్గొనడం వలన ఉపాధ్యాయ వృత్తి విలువలు అవగతం అవుతాయని అన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# యూత్ నాయకుడు గద్ద అఖిల్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన యూత్ నాయకులు

నర్సంపేట నవంబర్ 14 తెలంగాణ పత్రిక



నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అభిమాని నేడు జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న నర్సంపేట పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్, యూత్ కాంగ్రెస్ నాయకుడు గద్ద అఖిల్ జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు విచ్చేసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ కటింగ్ చేయించి శు భాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పంబి వంశీకృష్ణ, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దేశి సాయి పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇస్రం కుమార్, కొమ్ము వినయ్, గోక వేద ప్రకాష్, లైన్ నితిన్, చెన్నాబోయిన సాయి శ్రావణ్ దాస్, తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ విజయం తో మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు

వాంకిడి,నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):-



జూబ్లీహిల్స్లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీగా 24,729 ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా వాంకిడి శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ ఎన్నికల్లో ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న హామీలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల విశ్వాసం వ్యక్తం చేశారని నారాయణ పేర్కొన్నారు.జూబ్లీహిల్స్ ఓటర్లు నవీన్ యాదవ్కు ఘనమైన పట్టం కట్టారని ఆయన అన్నారు.విజయానంతరం వాంకిడి మండల కాంగ్రెస్ నాయకులు నవీన్ యాదవ్కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మండోకర్ అనిల్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు జాబోరే గణేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మండోకర్ దాదాజీ, మాజీ ఉప సర్పంచ్ సెల్వటూర్ పెంటు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పాట ఆవిష్కరణ

-పాటను ఆవిష్కరించిన బీఆర్ఎస్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి

నవంబర్ 14, (తెలంగాణ పత్రిక):



అయ్యప్ప స్వామి దర్శనం కోసం పాదయాత్ర చేస్తున్న భక్తులకు ప్రేరణగా నిలిచేలా వెలిమెల గ్రామానికి చెందిన శ్రీ ధర్మశాస్త మ్యూజికల్ టీం రూపొందించిన "గరుకు రోడ్డు" భక్తి గీతాన్ని బీఆర్ఎస్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి ఆవిష్కరించారు. బిహెచ్ఈఎల్ అయ్యప్ప మహాదేవలయ ప్రాంగణంలో ఆలయ పూజారులు, భక్తుల సమక్షంలో ఈ పాటను ఆవిష్కరించారు. వెలిమెల గ్రామానికి చెందిన ఆర్కే ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ యువ నాయకులు రాజ్‌కుమార్ సౌజన్యంతో రూపొందిన ఈ గీతాన్ని గాయకుడు రాము అద్నాన్ పాడగా, నడిమింటి లిఖిత్ రచించగా, హనీ మాస్టర్ సంగీతం అందించారు. శబరిమల పాదయాత్రలో భక్తులు ఎదుర్కొనే ఇబ్బందులు, ఆధ్యాత్మిక ప్రయాణంలోని నమ్మకం, నిబద్ధతలను ఈ గీతంలో ఎంతో చక్కగా ప్రతిబింబించారని గూడెం మధుసూదన్ రెడ్డి ప్రశంసించారు. రాజ్‌కుమార్ సహకారాన్ని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో స్థానిక భక్తులు, యువకులు, మ్యూజికల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల సంబరాలు




ఇల్లంతకుంట, నవంబర్ 14 తెలంగాణ పత్రిక

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో ఇల్లంతకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో టపాకాయలు కాల్చి, పరస్పరం మిఠాయిలు పంచుకున్న నాయకులు విజయానందంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు




కోదాడ : నవంబర్ 14 (తెలంగాణ పత్రిక)

చిల్డ్రన్స్ డే సందర్భంగా పిఎంసి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడలో ఒక్కరోజు విద్యార్థులే ఉపాధ్యాయులు సెల్ఫ్ గవర్నమెంట్ డే సెలబ్రేషన్స్ నిర్వహించినారు. కోదాడ మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడినారు. వివిధ హోదా అధికారులుగా విద్యార్థుల వేషధారణ ఆకట్టుకున్నదని, బాలల భవిష్యత్తు కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులే తల్లిదండ్రులుగా ఉపాధ్యాయులుగా అధికారులుగా ఉపాధ్యాయ తల్లిదండ్రుల సమావేశం (పిటిఎం) నిర్వహించడం అభినందనీయమని తెలిపినారు. విద్యార్థులు ఒకరోజు తల్లిదండ్రులుగా ఉపాధ్యాయులుగా వివిధ స్థాయి అధికారులు విద్యాశాఖ మంత్రి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, డిఇఓ, ఎంఈఓ, ఆర్డిఓ ,ఎంఆర్ఓ, ఎంపీడీవో, జడ్పీ చైర్మన్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, హెడ్మాస్టర్, పీడి ,అటెండర్ , సబ్జెక్ట్ ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించడం ఆకట్టుకున్నది. ప్రతిరోజు ఉపాధ్యాయుడు ఉపాధ్యాయులకు పాఠాలు బోధించడంలో నిర్వహించే బాధ్యతలు, కష్టాలు, తపన, సుఖాలను విద్యార్థులు స్వయంగా అనుభవ ద్వారా నేర్చుకోవడం జరుగుతుందన్నారు. నేషనల్ గ్రీన్ క్రాప్స్ (ఎన్ జి సి) ఏర్పాటుచేసిన వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఎన్జిసి రాష్ట్ర బాధ్యులు రాజశేఖర్, ఉమారాణి పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన వినూత్నమైన వేస్ట్ టు వెల్త్ తయారీ వస్తువులు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. బాలల దినోత్సవం సందర్భంగా కోదాడ పెన్షనర్స్ భవనంలో నిర్వహించిన క్విజ్ డిబేటింగ్ వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందిన విద్యార్థులను మెమొంటోలు సర్టిఫికెట్లతో అభినందించడం జరిగింది. చిల్డ్రన్స్ డే నవంబర్ 14 భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతినీ ఫోటోకు పూలమాలలంకరణతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షీ టీం కోదాడ ఎస్సై మల్లేష్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో కొత్త ఆశల వేళ

నూతన పద్మశాలి సంఘం సేవ భావంతో ముందుకు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

సిరిసిల్ల పట్టణంలో ప్రజాసేవకు కొత్త పరిమళం పూయిస్తూ నూతన పద్మశాలి సంఘం అధ్యక్షుల వారి ఆధ్వర్యంలో ప్రజల మధ్య వెలుగులు నింపుతోంది. ఆపదలో ఉన్న కుటుంబానికి వెంటనే స్పందించి రూ.10,000 ఆర్థిక సాయం అందజేయడం నూతన పద్మశాలి సంఘం మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. అట్టి సేవా కార్యక్రమం స్థానిక ప్రజల్లో అభినందనల వెల్లువను తెచ్చింది.మార్కండేయ దేవాలయం నిర్మాణంతో పాటు సిరిసిల్ల పద్మశాలీల నూతన సంఘం ఇచ్చిన హామీ సిరిసిల్ల పద్మశాలీల హృదయాల్లో విశ్వాసం నింపుతోంది. పేదవాడికి అండగా బాధలో ఉన్నవారికి భరోసాగా సమాజానికి సేవగా నిలుస్తున్న ఈ పద్మశాలి సంఘం అధ్యక్షులు దూడం శంకర్ నాయకత్వం పట్ల ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు పద్మశాలి అన్నదమ్ములను ఒకే తాటిపైకి తీసుకువచ్చి,సిరిసిల్ల పద్మశాలీల అభివృద్ధికి కొత్త శకం తెరుస్తున్న నూతన పద్మశాలి సంఘం అధ్యక్షులు దూడం శంకర్ నాయకత్వంలో ఇప్పుడు సిరిసిల్ల పట్టణంలో చర్చనీయాంశమైంది. పజలు ఒక్క గొంతుతో అంటున్నారు ఇలాంటి నాయకుడు వచ్చినప్పుడే మా పద్మశాలి సంఘానికి కొత్త వెలుగు సేవాస్ఫూర్తితో ముందుకు సాగుతున్న అధ్యక్షుడిపై సిరిసిల్ల పద్మశాలి సమాజమంతా ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు



## జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్తి గెలుపొందడంతో

# జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సంబరాలు

తెలంగాణ ప్రతినిధి, నవంబర్ 14, (తెలంగాణ పత్రిక):

జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్తి నవీన్ యాదవ్ 24 వేల ఓట్ల భారీ మెజారిటీ తో గెలుపొందగా జగిత్యాల జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద బాణా సంచా పేల్చి స్వీట్స్ పంపిణీ చేసి సంబరాలు జగిత్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. నిర్వహించినారు. మాజీ ప్రధాని జయంతి సందర్భంగా పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అడువాల జ్యోతి లక్ష్మణ్ ,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, దాసరి లావణ్య ప్రవీణ్, దుమల రాజకుమార్ ,ఫిరోజ్, బిక్షపతి, శరత్ రావు,విగ్నేష్, జమీల్, గౌస్,గౌరిశెట్టి హరీష్ ,సలావుద్దీన్ మున్నా, ఫరూక్,జిలానీ, అహమ్మద్, మహేష్, నదీమ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# మెగా జాబ్ మేళా మెగా విజయవంతం

350 మంది ఫాక్స్ కాన్ కంపెనీ లో ఉద్యోగాలు

తెలంగాణ ప్రతినిధి, నవంబర్ 14, (తెలంగాణ పత్రిక):

ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్ సహకారంతో ప్రముఖ మొబైల్ ఫోన్ విడిభాగాల తయారీ కంపెనీ ఫాక్స్ కాన్ కంపెనీ లో బ్లూ ఓషన్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ కంపెనీ జగిత్యాల పద్మనాయక కళ్యాణ మండపం లో నిర్వహించిన మెగా జాబ్ మేళా లో దాదాపు 1000 మంది మహిళా నిరుద్యోగులు పాల్గొనగా దాదాపు 350 మంది ఫాక్స్ కాన్ కంపెనీ లో ఉద్యోగాలు పొందారని నిర్వాహకులు తెలిపారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సోమవారం నియామక పత్రాలు తీసుకొని విధుల్లో చేరడానికి జగిత్యాల నుండి బస్సులను ప్రారంభిస్తారని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన మహిళా నిరుద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉపాధి లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ఈ ఉద్యోగం కొండంత అండ అని వారు అన్నారు. కంపెనీకి సెలెక్ట్ అయిన నిరోగ్యోగులతో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ చరవాని ద్వారా మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ కాన్ ఆఫీస్ ఇంచార్జీ వీర మహేష్ కుమార్ కో ఆర్డినేటర్ సదా శివ రెడ్డి, రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, మాజీ ఎఎంసీ ఛైర్మెన్ గన్నె రాజిరెడ్డి, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, నాయకులు శ్రీనివాస్, మల్లేష్, మహేంద్ర బాబు, డా.రాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గాంధీభవన్ లో జూబ్లిహిల్స్ గెలుపు సంబరాలు



టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

కొత్తగూడెం ఆర్ సి నవంబరు 14 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

హైద్రాబాద్ ( )జూబ్లిహిల్స్ ఎన్నికల్లో గెలవడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఉన్న నమ్మకం మరోసారి స్పష్టమైందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అఖండ మెజారిటీతో గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ హైదరాబాద్ గాంధీభవన్లో గెలుపు సంబరాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాగా సీతారాములు, మాట్లాడుతూ, రాష్ట్రంలో అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని మరోసారి రుజువైందన్నారు. బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల వైఫల్యాలను ఎండగడుతూ, రెండేళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించామని,ఇలాంటి తీర్పు ద్వారా అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్తామని అన్నారు. బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న పార్టీగా జూబ్లిహిల్స్ ఎన్నికల్లో ఒక బీసీ వర్గానికి చెందిన నవీన్ యాదవ్ ను నిలబెట్టడం ద్వారా బీసీలపై నిజమైన కమిట్మెంట్ కాంగ్రెస్ పార్టీకి ఉందని మరోసారి రుజువైందని, ఎమ్మెల్యే గా ఎన్నికైన నవీన్ కుమార్ యాదవ్ కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ, జూబ్లీహిల్స్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అబద్ధపు ప్రచారాలతో, సెంటిమెంట్ తో ఎన్ని రాజకీయాలు చేసినా జూబ్లిహిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని, ఇదే జోష్ లో రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుడు

**నాలుగు దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న మంగలి చంద్రమౌళి మాదిగ**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 14

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకులు మంగళి చంద్రమౌళి మాదిగ నాలుగు దశబ్దాలుగా ఎమ్మార్పీఎస్ పోరాటంలో మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిరంతరం కష్టపడి పోరాటంలో ఎన్నోసార్లు పోలీస్ లతో లాఠీఛార్జ్ పలుమార్లు అరెస్ట్ అయ్యారు వారి కుటుంబ పరిస్థితి ఆర్థికంగా బాలేకున్నా జాతి కోసం శక్తికి మించి పని చేశారు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఇచ్చిన ప్రతి పిలుపును ఒక్క ఛాలెంజ్ తీసుకొని ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా తినానికి తిండి ఉన్నా లేకున్నా ఏనాడూ



ఉద్యమం లో వెనుకడుగు వెయ్యలేదు ఎన్నో ఇబ్బందులు, ఎన్నో అవమానాలు చేసిన, ఒక్క నిబద్ధత కల్గిన నాయకుడిగా పని చేసినాడు గత 25 రోజులుగా చంద్రమౌళి మాదిగ ఆరోగ్యం బాలేక నిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ లో చికిత్స పొందుతున్నాడు హార్ట్ స్ట్రోక్ వచ్చి రెండు స్టాంట్స్ వేసినారు కోలుకుంటున్నాడు అనుకున్న సమయంలోనే,కిడ్నీ సమస్య తోపాటు లన్స్ ఇన్ఫెక్షన్ వచ్చి ఆరోగ్యం పరిస్థితి విషమంగా మారింది నిరుపేద ఉద్యమకారుడిని కాపాడుకుకోవలసిన బాధ్యత ఎమ్మార్పీఎస్ తో పాటు ఎమ్ఎస్ పి విహెచ్ పిఎస్ అన్ని అనుబంధ సంఘాల పై ఉన్నదని మానవతావదులు అందరూ ఆర్థిక సహకారం అందించి ఒక నిరుపేద ఉద్యమకారుడిని కాపాడుకునేందుకు తోచిన సహాయం గూగుల్ పే ఫోన్ పే 9704230445 నంబర్ కు పంపించాలని కుటుంబ సభ్యులతో పాటు మండల ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి శనిగరపు నరేష్ వర్మ కోరారు

# అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**తల్లి పోషకాహారం తీసుకోవాలి**
**కుటుంబంలోని అందరూ ఆరోగ్యంగా ఉంటారు**
**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**గంభీరావుపేట లో అంగన్వాడీ కేంద్రం ప్రారంభం**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ - 14

గర్భిణులు, బాలింతలు, పిల్లలు అంగన్వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. గంభీరావుపేటలో రూ. 14 లక్షల నిధులతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు. అంగన్వాడీల్లో చదివే విద్యార్థులకు కుట్టించిన యూనిఫాంలను, పోషకాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి చిన్నారికి సమీప అంగన్వాడీ కేంద్రాల్లో చదవాలని, కేంద్రాల్లో అందించే కోడి గుడ్లు, బాలామృతం, అన్నం ఇతర పోషకాహారాన్ని వారికి తినిపించాలని సూచించారు. ఆరోగ్యంగా ఉన్న పిల్లలు ఆటల్లో, చదువులో రాణిస్తారని వివరించారు. పిల్లలు బడి బయట ఉండవద్దని, రోజూ అంగన్వాడీ కేంద్రాలకు రావాలని, చేతులు శుభ్రం చేసుకోవాలని, తినాలని, ఆడుకోవాలని సూచించారు. పోషకాహార లోపం ఉన్న



పిల్లలను గుర్తించి, అంగన్వాడిలో మూడు నెలలపాటు పోషకాహారం ఇవ్వాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలు మునగ ఆకు, నువ్వులు, ఇతర కూరగాయలు, కోడి గుడ్లు, పాలు ఆహారంలో భాగం చేసుకుంటే మందులు అవసరం ఉండదని స్పష్టం చేశారు. ప్రతి ఇంట్లో మహిళలు పోషకాహారం తీసుకోవాలని, వారు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం అంతా బాగుంటుందని తెలిపారు

**ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన**

గంభీరావుపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ధాన్యం నిల్వలు పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఇప్పటిదాకా ఎన్ని





క్వింటాళ్ల ధాన్యం రైస్ మిల్లులకు తరలించారో అధికారులతో ఆరా తీశారు కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ బాలల దినోత్సవం







పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని తీగలవేణి, అయోధ్యాపురం, ఉన్నత పాఠశాలల లో చాచా నెహ్రు చిత్రపటానికి పూలమాలతో ఘనంగా అలంకరించి, స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఎంపీ యూపీఎస్ భూపతి పేట పాఠశాలలో పిటిఎం మీటింగ్ అలాగే బాలల సభను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పలు రకాల కార్యక్రమాలు నిర్వహించారు. వ్యాసరచన పోటీ, డ్రాయింగ్, బృంద గీతాలు, నాటకాలు, నృత్య పోటీలు నిర్వహించారు. దానితోపాటుగా తీగలవేణి ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, వారితో పాటుగా విద్యార్థులు పాల్గొన్నారు.

# కేరళ మోడల్ హైస్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు




ఇల్లంతకుంట, నవంబర్ 14 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కేరళ మోడల్ హైస్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, విజ్ఞాన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై సిరిసిల్ల అశోక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. పిల్లల విద్యా వికాసం, సంక్షేమం కోసం నెహ్రూ చేసిన సేవలను స్మరించారు.విద్యార్థులు చదువుతో పాటు సమాజం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, క్రీడల్లో రాణించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రపంచ సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణకుమార్, ఎస్సై అశోక్ కలిసి బహుమతులు అందజేశారు. రాబోయే పదో తరగతి పరీక్షల్లో శ్రమించి మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు.బాలల



దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, వినోద కార్యక్రమాలు సందర్శకులను మెప్పించాయి. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బిన్సీ, నరేష్ రెడ్డి, బాలకృష్ణ, ఘని, బీజూ, నిరంజన్, రాజేందర్, దివ్య, థెరిసా, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ...



సదాశివనగర్, నవంబర్14(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండలం కల్వరాల్ గ్రామంలో ఉపాధ్యాయ-తల్లిదండ్రుల సమావేశం వేడుకగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో ఉపాధ్యాయుల-తల్లిదండ్రుల సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్నేహ మిత్ర సొసైటీ నుంచి విద్యార్థులకు 35,000 విలువైన ఏకరూప టీ షర్ట్ లను విద్యార్థులకు అందజేయడం జరిగింది.జోరీగల సందీప్ సుమారు 8000/- రూపాయలు విలువ చేసే దయస్ కార్పెట్లు అందచేశారు.అదేవిదంగా పాఠశాలల్లో స్వయంపాలన దినోత్సవం,బాలల దినోత్సవ వేడుకలను ఉత్సాహ భరిత వాతావరణంలో నిర్వహించారు.విద్యార్థుల ప్రతిభను వెలికితీసే రీతిలో నిర్వహించిన ఈ కార్యక్రమాలు తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల నుంచి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి,సుజాత,నోముల రూపేందర్ రెడ్డి,ఆపక్ ఛైర్మన్లు సలీమాబేగం,సుజాత,వీడీసీ ప్రతినిధులు జెకె రాజిరెడ్డి,గుర్రపు రాజులు,కుంట రాజారెడ్డి,కుంట గంగారెడ్డి,స్నేహ మిత్ర సొసైటీ ప్రతినిధులు బాలనర్సయ్య పాల్గొన్నారు.

## లిమెదక్ జిల్లాను బాల్య వివాహాలు జరగని జిల్లాగా మార్చాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి హేమభార్గవి

నర్సాపూర్ ప్రతినిధి. నవంబర్ 14 తెలంగాణ దినపత్రిక



కౌడిపల్లిలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకాగా సాయిబాబా పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించలన్నారు. బాల్య వివాహాలు జరగకుండా అంగన్వాడి, ఆశ, పంచాయతీ కార్యదర్శి, డ్వాక్రా మహిళల కమిటీ పక్కగా పనిచేయాలన్నారు. 18ఏళ్ల లోపు బాలికల జాబితా తయారుచేసి ఎవరు ఏం చేస్తున్నారో గమనించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ముద్దలు చదువు మానేస్తే ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్



చదివించేలా కృషి చేయాలనీ, స్వయం ఉపాధి అవసరమైన శిక్షణ సైతం ఇవ్వాలన్నారు. మెదక్ జిల్లాను బాల్యవివాహాలు జరగని జిల్లాగా మార్చాలని తెలిపారు. కిషోర్ బాలికలు ఎక్కడ చదువుతున్నారు, ఏం చదువుతున్నారు, ఏం చేస్తున్నారు అన్న విషయం తప్పనిసరిగా సేకరించాలని సూచించారు. అనంతరం చిన్నపిల్లలను తొట్టెలో వేసి బారసాల నిర్వహించారు. అనంతరం రైతు వేదిక వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సునీత, తాసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ రామారావు, డాక్టర్ ఫెర్నాజ్, ఐసిడిఎస్ మండల సూపర్వైజర్లు కమర్ సుల్తానా, లక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ సుశీల, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు ఐకెపి మహిళలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులే.. ఆచార్యులుగా మారిన వేళ

ముధోల్:14నవంబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులే ఆచార్యులు గా మారి విద్యను బోధించారు. శుక్రవారం పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో విద్యార్థులు స్వయంగా ఆచార్యులుగా మారి ఉత్సాహంగా విద్యాబోధన చేశారు. ఈ సందర్భం గా శ్రీ సరస్వతి విద్యాపీఠం జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి సుదర్శన్ మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులనుసరైన మార్గంలో ముందుకు తీసుకెళ్లడంలో ఉపాధ్యాయుని కృషి ఎంతో విలువైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు కొండావార్ సంజీవ్, ఉపాధ్యక్షులు రోళ్ళ రమేష్, కార్యదర్శి వేదపాఠక్ నిశికాంత్, సభ్యులు కందిదత్తాత్రి, కోరి పోతన్న ,కంది మానాజీ, అకాడమిక్ ఇంచార్జీ స్వప్న శర్మ తోపాటు ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నెహ్రూ అమలు పర్చిన పంచవర్ష ప్రణాళికల తోనే భారతదేశ దశ దిశలు మారిపో యాయి

మండల కాంగ్రెస్ యూత్ నాయకుడు దుర్గం ప్రశాంత్



వాంకిడి, నవంబర్ 14 : తెలంగాణ పత్రిక

వాంకిడి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ యూత్ నాయకుడు దుర్గం ప్రశాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నాయకులు కలిసి నెహ్రూ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా దుర్గం ప్రశాంత్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం 1947 ఆగస్టు 15 నుంచి నెహ్రూ దేశానికి మొత్తం 16 సంవత్సరాలు ప్రధాని గా సేవలందించారని పేర్కొన్నారు. నెహ్రూ నాయకత్వంలోనే ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలకు పునాది పడిందని గుర్తుచేశారు. దేశ అభివృద్ధికి కీలకమైన రోడ్లు, రైల్వే, తపాలా, నౌకాయాన రంగాలు ఆయన కాలంలో అభివృద్ధి చెందాయని తెలిపారు. పంచవర్ష ప్రణాళికలతో దేశ దిశ మారిందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాగార్జునసాగర్, శ్రీశైలం, శ్రీరాంసాగర్, కడెం ప్రాజెక్టులు నెహ్రూ కాలంలో నిర్మించబడిన మహత్తర ప్రాజెక్టులని గుర్తుచేశారు. నెహ్రూ చూపిన అభివృద్ధి మార్గం దేశానికి దారి చూపుతూనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపై హర్షాన్ని వ్యక్త పరచిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు

-పులిమామిడి రాజు

సదాశివపేట, నవంబర్ 14,(తెలంగాణ పత్రిక)



సంగారెడ్డి నియోజకవర్గం, సదాశివపేటకు చెందిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఈ ఉపఎన్నికల్లో బి.ఆర్.యస్ అభ్యర్థి మాగంటి సునితపై భారీ మెజారిటీతో గెలు పొందిన సందర్భంగా వారికి సంగారెడ్డి నియోజక వర్గ ప్రజలందరి తరపున హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ఈ విజయం కాంగ్రెస్ పార్టీ విజయమని అన్నారు. మన ప్రియతమ ముఖ్య మంత్రి గారు ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీల ప్రతి ఫలాలు ప్రజలకు అందుతున్నటువంటి తరుణంలో ఈ గెలుపు చారిత్రాత్మకమైనదన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలకు ఎన్నికలలో భాగంగా ఇచ్చిన హామీలను నెరవేర్చుకునేందుకు గాను, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ప్రభుత్వసంక్షేమ ప్రతి ఫలాలకు ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించారన్నారు. ఇట్టి ఉపఎన్నికలో కృషి చేసినటువంటి నాయకులకు, కార్యకర్తలకు, సామాన్య ప్రజానీకానికి, ఓటరు మహాశయులందరికి వారి తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రాబోయే స్థానిక ఎన్నికలలో మన అధినేత గౌ.ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాలను సునాయసంగా సాధించవచ్చని ఇట్టి విజయ సందర్భంగా సందర్భంగా తెలియపరిచారు. ఇట్టి సమావేశంలో తాలెల్మ రాము, ఆనంద్, రాగం అనిల్, పిట్టల రమేష్, తిర్మల్, మల్లేష్, హన్మంతు, అఖిల్, సోమ శంకర్, బండి రాజు, బంటు రవి, రాములు, విష్ణు, నర్సింలు, షకీల్, అంజి గౌడ్ మరియు పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జానకి రఘునాథ పుష్కరిని గుండం జాతర

సదాశివపేట,నవంబర్ 14,(తెలంగాణ పత్రిక)



సదాశివపేటలో జానకమ్మ రఘునాథ స్వామి వారాల ఆరాధన ఉత్సవం ప్రతి సంవత్సరం ఆరాధన ఉత్సవం శ్రీశ్రీశ్రీ ద్వారపుత్రుడు శ్రీ జ్ఞానరాజు మహారాజు ఆశీర్వదించే సుసంపముగా జరుపబడుచున్నది. మూడు రోజులపాటు ఉత్సవంలో నిరూపించబడతాయని నరసింహారావు కులకర్ణి తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం నాడు నరసింహారావు కులకర్ణి గృహం నుండి పల్లకి సేవ ఊరేగింపు నిర్వహిస్తూ గాంధీ చౌక్ మీదుగా పురవీధుల గుండా గుండంబావి వద్దకు పల్లకి సేవ నిర్వహించడం జరిగింది. భక్తి భజన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నరసింహారావు కుల్కర్ణి ఈ ఊరేగింపు కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాలుపంచుకున్నారు.అనంతరం గుండంబావి వద్ద భక్తులకు మహా అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

# చదువే ధ్యేయంగా ధైర్యంగా ముందుకు సాగాలి.







విద్యార్థి దశలో చదువు ప్రధాన లక్ష్యంగా ఉండాలి.
జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు)నవంబర్14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

చదువే ధ్యేయంగా ధైర్యంగా ముందుకు సాగాలని, విద్యార్థి దశలో చదువు ప్రధాన లక్ష్యంగా ఉండాలని స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితేనే బలమైన భవిష్యత్తు నిర్మించుకోవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా దిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ ఎల్ ఎఫ్ ఇంగ్లీష్ లెర్న్ టు రీడ్ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ని తన ఛాంబర్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇంగ్లీష్ లో ఇంటర్వ్యూ నిర్వహించి అభిరుచులు, రోల్ మోడల్‌పై విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముఖాముఖి నిర్వహించారు. బాలల దినోత్సవం ప్రాముఖ్యతపై చిన్న రోల్ ప్లే కూడా చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. దిశా ఫౌండేషన్ భాగస్వామ్యంతో జిల్లా లోని 72 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లీష్ చదవడం నేర్చుకునే ప్రోగ్రాం అమలవు తుందని అన్నారు. తద్వారా విద్యార్థులు నైపుణ్యాన్ని ప్రదర్శించే అవకాశం లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి పి ఎస్, ములుగు, బంజరుపల్లి పాఠశాల విద్యార్థులు , ఉపాధ్యాయులు అరుణ్ కుమార్, దిశ ఫౌండేషన్ కోఆర్డినేటర్ ఎం.డి. ముబీన్, సునీల్ కుమార్ పాల్గొన్నారు.

# శిశు మందిర్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్





ముధోల్:14నవంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం పురస్కరించుకొని ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో రుచికరమైన వంటకాలను ఇంటి నుండి విద్యార్థులు తీసుకొచ్చి ఫుడ్ ఫెస్టివల్ లో ప్రదర్శించారు. వంట పేరు దాని తయారీకి ఉపయోగించిన వంటకాల విధానాలను చక్కగా వివరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ సారథి రాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాన గుణం, సేవ గుణం త్యాగ గుణాలు పెంపొందుతాయని అన్నారు అనంతరం పాఠశాల ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం లో శ్రీ సరస్వతీ విద్యాపీఠం నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి సుదర్శన్, పాఠశాల అధ్యక్షులు కొండావార్ సంజీవ్ , ఉపాధ్యక్షులు రోళ్ళ రమేష్, కార్యదర్శి వేదపాఠక్ నిశికాంత్ , సభ్యులు కంది దత్తాత్రి,కోరి పోతన్న,కంది మానాజీ ,అకాడమిక్ ఇంచార్జీ స్వప్న శర్మ ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బుక్స్,పండ్ల పంపిణీ

పరకాల నవంబర్ 14 తెలంగాణ పత్రిక



బాలల దినోత్సవం సంధర్భంగా గీసుకొండ మండలములోని మచ్చాపూర్ గ్రామములోని ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థి వేల్పుల సురేష్ అధ్వర్యంలో విద్యార్థులకు పండ్లు,నోట్ బుక్స్,పెన్నులు,పెన్సిల్, ఎరేజర్, షార్ప్ నర్ లను శుక్రవారం అందచేశారు. భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలసి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ



సంధర్భంగా సురేష్ మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు వార్షిక పరీక్షలలో 10/10 జిపిఎ సాధిస్తే ప్రోత్సాహకంగా ఐదు వేల రూపాయలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమములో పధానోపాధ్యాయులు యస్. రవీందర్,కరుణ కుమారి,ఉపాధ్యాయులు ఉల్లి పద్మజ అన్నపూర్ణ,తిరుపతి,సంపత్,సౌందర్య,మద్రి విశ్వంత్,లక్క చందు,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగంపేటలో నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

మిషన్ భగీరథ మంచినీటి కోసం ఎక్స్ ప్రెస్ ఫీడర్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 14



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో మిషన్ భగీరథ మంచి నీటి కొరకు ఎక్స్‌ప్రెస్ ఫీడర్ 7,37000 రూపాయలతో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు సెస్ ఏఈ ఆనంద్ కుమార్ తాహసిల్దార్ మారుతి రెడ్డి తోపాటు స్థానిక ప్రజలు హాజరయ్యారు.

## ఇసుక ట్రాక్టర్ ఢీకొని బాలిక మృతి

-బాలల దినోత్సవం రోజున రాంబోజి గూడెంలో దారుణ ఘటన
-కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

దేవరుప్పుల, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):



బాలల దినోత్సవం రోజున రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ ఢీకొనడంతో బాలిక మృతి చెందిన దారుణ ఘటన దేవరుప్పుల మండలం రాంబోజి గూడెంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం సంఘటన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. మండలం లోని రాంబోజి గూడెం గ్రామానికి చెందిన లకిరెడ్డి కిష్టయ్య, మౌనికలకు చెందిన రెండవ కూతురు ఎనిమిదవ తరగతి చదువుతున్న పూజ-(15) శుక్రవారం పాఠశాలకు వెళుతుండగా ప్రమాదం చోటుచేసుకుంది. చిన్నమదూరు గ్రామానికి చెందిన మైదం జోగేశ్వర్ ట్రాక్టర్ రాంబోజి గూడెం వాగులో ఇసుక తోడుకొని వస్తుండగా విద్యార్థి పూజను ఢీ కొట్టింది. పూజ కింద పడడంతో డబ్బా టైరు ఎక్కింది. ఛాతి పై భాగంలో ఉన్న ఎముకలు విరిగిపోయాయి. గమనించిన స్థానికులు వెంటనే 108 ద్వారా జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మౌనిక మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గ్రామంలో దారుణ ఘటన చోటు చేసుకోవడంతో గ్రామస్తులు బంధువులు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంత మయ్యారు. పూజ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

-డ్రైవర్ అజాగ్రత్త వల్లే పూజ మృతి చెందింది

డ్రైవర్ ఇసుకలోడుతో వేగంగా వెళ్లి పూజను ఢీకొట్టడం వల్లే ప్రమాదం చోటుచేసుకుందని గ్రామస్తులు ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల పేరిట తహసిల్దార్ కార్యాలయం నుండి విచ్చలవిడిగా కూపన్లు ఇస్తుండడం వల్లే ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆరోపించారు. ట్రాక్టర్ల యజమానులు సమయపాలన లేకుండా ఇసుక రవాణా చేసి ప్రజల ప్రాణాలు తీస్తున్నారని దుయ్యబట్టారు. అంతేకాకుండా తహసిల్ కార్యాలయం అధికారులు కూడా ఆమ్యామ్యాలకు ఆశపడుతూ అక్రమ ఇసుక రవాణాను ప్రోత్సహిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. పూజ మృతితో ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పరీదుల భాస్కర్ మాట్లాడుతూ తహసిల్దార్ ఆదేపు ఆండాలు విచ్చలవిడిగా కూపన్లు జారీ చేయడం వల్లనే దుర్ఘటన చోటుచేసుకుందన్నారు. అంతేకాకుండా ఇసుక తోడుకోవడానికి సమయపాలన పాటించకపోవడం, వాగు వద్ద అధికారిని ఏర్పాటు చేయకపోవడం అలాంటి కారణాలతోనే పూజ మృతి చోటుచేసుకుందన్నారు. ఈ ఘటనలో పూజ మృతి చెందడం పరోక్షంగా తహసిల్దార్ కారణం అయింది అన్నారు.

# జూబ్లీహిల్స్ విజయంపై వేములవాడ కాంగ్రెస్ నాయకులు సంబరాలు

**జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ కు ప్రజలు పట్టాభిషేకం**
**ప్రజా పాలనకే ప్రజలు మొగ్గు**
**బిజెపి, బీఆర్ఎస్ కు దిమ్మ తిరిగే షాక్ ఇచ్చిన ఓటర్లు**
**వేములవాడ పట్టణ కాంగ్రెస్ నాయకులు**

వేములవాడ, నవంబర్, 14, తెలంగాణ పత్రిక.





జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను దాదాపు 25 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని, ప్రజా పాలనకే ప్రజలు మొగ్గు చూపారని వేములవాడ పట్టణ కాంగ్రెస్ నాయకులు అన్నారు.శుక్రవారం జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం పట్ల తిప్పాపూర్ బస్టాండ్ లో బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.రేవంత్ రెడ్డి పరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందడంతో ప్రజల సుఖసంతోషాలతో ఉన్నారని, ఎన్నికల సమయంలో కేటీఆర్ హైడ్రా పేరుతో ఓటర్లను భయభ్రాంతులకు గురి చేశారని, అయినా ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని, బిజెపి, బిఆర్ఎస్ మాటలను ప్రజలు పట్టించుకోలేదని, జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలు నిరూపించారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందడానికి జూబ్లీహిల్స్ ఎన్నిక శుభసూచకమని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి నాయకులు కూరగాయల కొమరయ్య, వస్తాది కృష్ణ, అన్నారం శ్రీనివాస్, ఇప్పపుల అజయ్, పుల్కం రాజు, పులి రాంబాబు, నాగుల రాము, ముంజ ఉపేందర్, కోయల్ కార్ మస్తాన్, కోలాకాని రాజు, అబ్దుల్ రజాక్, కట్కూరు శ్రీనివాస్, నాగుల విష్ణు, నాగుల రవీందర్, కొక్కుల బాలు, అంబాటి చందు, సాబీర్, మర్రిపల్లి రాజు, జగదాంబ గణేష్, తదితరులు తదితరులున్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి చాటుకోవాలి





**సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగయ్య.**

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

తొర్రూరు లో నిర్మాణం పూర్తయినటువంటి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి చాటుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య అన్నారు. శుక్రవారం రోజు తోరూర్ మండల కేంద్రంలో తొర్రూర్ లో గత ప్రభుత్వంలో నిర్మించిన 280 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని కోరుతూ, డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులందరితో సామూహిక రిలే నిరాహార దీక్షలు చేస్తున్నటువంటి సందర్భంగా ఈ రిలే నిరాహార దీక్షలకు ముఖ్యఅతిథిగా హాజరైన నాగయ్య పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభం చేశారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకుభ్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా హాజరై న నాగయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసి ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారి సందర్భంగా కొనియాడారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాటాన్ని రాజకీయ పోరాటంగా కాకుండా పేదల పోరాటంగా చూడాలని, గౌరవ ఎమ్మెల్యే స్పందించి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచి వాళ్ళ అభిమానాన్ని పొందాలని వారి సందర్భంగా అన్నారు. గత ఏడు నెలలుగా పేదలు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దశలవారీగా పోరాటాలు నిర్వహించారని, స్పందన లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంలో పేదలు చెట్ల కింద రోడ్లమీద ఉద్యమాలు చేయాల్సి రావడం దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా తర్వాత కూడా జనగామలో, వరంగల్లో, హైదరాబాద్ సిటీలో అనేక డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచారని, వాటిని ఆదర్శంగా తీసుకొని ఇక్కడ ఎందుకు పంచరు అని వారు ఎమ్మెల్యేను ప్రశ్నించారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైనసిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ, ప్రభుత్వం ఏడు నెలలుగా ఉద్యమాలు చేస్తున్న కూడా పేదలను పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వే ఒక్కరోజైనా పేదల పోరాటం కాడికి రాలేదని, పేదల పోరాటాన్ని పట్టించుకోని ఏ ప్రభుత్వం మనగడ సాధించదని వారు ఈ సందర్భంగా ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే దిగివచ్చి అర్హులైన పేదలకు వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని లేనియెడల ప్రభుత్వం పేదల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. ఎమ్మెల్యే స్పందించి పేదలకు ఇల్లు పంపిణీ చేస్తే ఆ పేరు ప్రభుత్వానికి , ఎమ్మెల్యే కు ఉంటుందని లేకుంటే పేదలే తిరగబడాల్సిన రోజులు వస్తాయని వారి సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కమిటీ సభ్యులు డొనక దర్గయ్య, కొమ్మనబోయిన యాకయ్య, బొల్లం మమత, ఎస్ఎఫ్ఐ నాయకులు అమీర్, ఎస్ఎఫ్ఐ గర్ల్స్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ సుమ, సీనియర్ నాయకులు తాళ్ల వెంకటేశ్వర్లు, శంకర్, పంపాన శోభ, వరలక్ష్మి అరుణ, శ్రీలత, సెమినా, అమీనా, నాగలక్ష్మి, రాధా, గద్దల ,మంజుల, వసంత, స్వరూప భాగ్య, సంధ్య, పుష్ప,లక్ష్మి, మంజుల , గౌసియా,ధర్మయ్య, కృష్ణ ,శ్రీను నరేష్, అఖిల్ మల్లయ్య, సాయిలు,

# శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





వెల్గటూర్ నవంబర్ 14 (తెలంగాణ పత్రిక)

వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ అధ్యక్షతన బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత మొదటి ప్రధాని పండిత జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి బోధన చేశారు. చిన్నారులకు చిత్రలేఖనం, ఆట పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సతీష్ మాట్లాడుతూ భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని ప్రతి ఏటా నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపుకుంటామని గుర్తు చేశారు. బాలల దినోత్సవం ప్రాముఖ్యత గురించి వివరించారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్య సాధన కోసం కృషి చేయాలని సూచించారు.. చిన్నారులు ప్రదర్శించిన నాన్న పాత్ర పై నాటక ప్రదర్శన చూసి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కంటతడి పెట్టారు, ఈ నాటక ప్రదర్శను పాఠశాల కరస్పాండెంట్ అభినందించారు. పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాఠశాల వైస్ ప్రిన్సిపల్ జ్యోతి, రాజేష్, సమత ,ఆండాళ్, రజిత, కళ్యాణి, సంధ్య, మల్లీశ్వరి, రజిత , అంజలి,మంజు భార్గవి, నవ్య, అనూష, సాహితి, శిరీష, స్వప్న, సువర్ణ, శిరీష, అనిత, మానస,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు





గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 14

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీగా 24,729 ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులు టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి డీజే సప్పులతో సంబరాలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న హామీలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల విశ్వాసం వ్యక్తం చేశారని పేర్కొన్నారు జూబ్లీహిల్స్ ఓటర్లు నవీన్ యాదవ్‌కు ఘనమైన పట్టం కట్టారని ఆయన అన్నారు రాబోయే స్థానిక ఎన్నికలలో ఇదే పునావృతం కాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు విజయానంతరం మండల కాంగ్రెస్ నాయకులు నవీన్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు జూబ్లీహిల్స్ గెలుపు ఒక రెఫెరెండం

**-మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఎరుకొండ రవీందర్ గౌడ్**

ఆత్మకూరు నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):



తెలంగాణ రాష్ట్రంలోరాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఒక రెఫెరెండం లాంటిదని మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఎరుకొండ రవీందర్ గౌడ్ అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికలలో సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు అన్నిటిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటున్నారని రవీందర్ గౌడ్ జోస్యం చెప్పారు .

## నరసనపల్లిపాఠశాలలో స్వయం పాలన దినోత్సవం

కామారెడ్డి ,నవంబర్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సన్నపల్లి పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వయంపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. తదనంతరం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సభాధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీవాణి వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన 10వ తరగతి విద్యార్థులు తమ అభిప్రాయాలను. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. వెల్లడించారు. ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని తెలిపారు. తమ లక్ష్యం సాధించడానికి తపన అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాస్, కవిత,మంజుల, ఆంజనేయులు, పంచశీల, వీరేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మాదాపురం ఎంపీపీ ఎస్ లో ఘనంగా బాలల దినోత్సవం

దేవరుప్పుల, నవంబర్ 14 తెలంగాణ పత్రిక):



మండలంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. చిల్డ్రన్స్ డే వేడుకలు, ఫలితాల ప్రకటన, బాడ్జ్ పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థి ఆధ్యా జన్మదినం పురస్కరించుకొని వారి తల్లిదండ్రులు రూ. 10 వేలు విరాళం అందించారు. పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వర్రే వసంత, హెడ్మాస్టర్ నల్ల లలిత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేను అభినందించిన షబ్బీర్ అలీ

కామారెడ్డి ,నవంబర్ 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



హైదరాబాద్జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు ఎన్నికల్లో గెలుపొందిన నవీన్ యాదవ్ కి శుభాకాంక్షలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో గెలుపుకు కృషి చేసిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మంత్రులకు ఎఐసిసి ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజా సమస్యలు తీర్చి అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నవీన్ యాదవ్ ద్వారా జూబ్లీ హిల్స్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ప్రగతి పథంలో ముందు వరుసలో ఉంచుతాం అని ఆశ భావ వ్యక్తం చేశారు.

### హంసిని, ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్స్ లో

## ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

విద్యార్థులు టీచర్లుగా బాధ్యతలు

వేములవాడ, నవంబర్,14, తెలంగాణ పత్రిక.



చిల్డ్రన్స్ డే సందర్భంగా వేములవాడ హంసిణి డిజిటల్ స్కూల్, ధార్మిక లిటిల్ జీనియస్ పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు టీచర్ల వేషధారణలో స్కూల్‌కు హాజరై ఒక్కరోజు పాటు టీచర్లుగా విధులు నిర్వర్తించారు. ప్రతిరోజూ స్కూల్‌లో జరిగే అసెంబ్లీ నిర్వహణ, తరగతులు బోధించడం, డిసిప్లిన్ చూసుకోవడం వంటి పనులను పిల్లలు చక్కగా నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్నారు. అనంతరం పిల్లల కోసం డాన్స్, క్విజ్ వంటి వినోదాత్మక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నరాల సంతోష్ మాట్లాడుతూ, “ఒకరోజు టీచర్లుగా పనిచేయడం ద్వారా పిల్లలకు అసలు టీచర్ల బాధ్యతలు, కట్టుదిట్టమైన పర్యవేక్షణ, బోధనలో ఉన్న కష్టం ఏంటో అర్థమవుతుంది” అన్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధిలో టీచర్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు అందరూ సమాన పాత్ర పోషిస్తారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, టీచర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జవహర్‌లాల్ నెహ్రూ జయంతి



వేములవాడ, నవంబర్, 14, తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ఆర్. శేఖర్ మాట్లాడుతూ, “నేటి బాలలే రేపటి పౌరులు. కాబట్టి పిల్లలు మొబైల్ ఫోన్ల ద్వారా సమయం వృథా చేయకూడదు. దురలవాట్లకు దూరంగా ఉండాలి. మంచి నైతిక విలువలు నేర్చుకొని, తల్లిదండ్రులు, గురువులు, దేశం పట్ల గౌరవంతో ఉండాలి” అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ఆర్. శేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు భవిష్యత్ తరాలకు వారధులు

-బిప్రధానోపాధ్యాయులు- నీలం సంపత్ కుమార్.

నవంబర్ 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





భారతదేశ మొట్టమొదటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన స్వయం పరిపాలన దినోత్సవం పురస్కరించుకొని వెల్గటూర్ మండలం పాశిగామ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ పిల్లలు అత్యంత సంతోషం, కేరింతలతో పాఠశాల వాతావరణం సందడిగా మారింది. అదేవిధంగా విద్యార్థులు వారి యొక్క అనుభవాలను తెలియజేస్తూ రోజువారి ఉపాధ్యాయుల యొక్క సేవలను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకున్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్షలలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సిల్వర్ మరియు గోల్డ్ మెడల్స్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, అంకిత భావం కలిగిన ఉపాధ్యాయుల వల్ల విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, భవిష్యత్తు తరాలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే వారదులుగా నిలుస్తారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహేష్, విద్యార్థుల తల్లిదండ్రులు అనూష, మమత, దివ్య, సౌమ్య, లాస్య,శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## శివరాం మందిర్ పాఠశాల లోఘనంగా బాలల దినోత్సవం

కామారెడ్డి ,నవంబర్ 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని శివరాం మందిర్ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవ కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా, ఘనంగా నిర్వహించారు. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని విద్యార్థుల కోసం పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు మరియు వివిధ పోటీలను ఏర్పాటు చేశారు.ఐకార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పన్యాల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల సృజనాత్మకత, విలువలు, భవిష్యత్తు రూపకల్పనలో పాఠశాలలు కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ప్రభావతి , సంతోష్ కుమార్ , నాగరాజు దాసరి , అలాగే దామోదర్ విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రత్యేక ఉపాధ్యాయులు నాగరాజు దాసరి మాట్లాడుతూ, పతి పిల్లవాడు ప్రత్యేక ప్రతిభతో జన్మిస్తాడు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు ఇంకా ఎక్కువ ప్రేమ, దృష్టి, సహనం అవసరం. వారి బలాలను గుర్తించి, వారికి అనుగుణమైన బోధన అందిస్తే వారు అద్భుతంగా ఎదగగలరు. పాఠశాల, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పనిచేస్తే ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలు కూడా సమాన అవకాశాలతో ముందుకు సాగగలరు. అలాగే ఆయన పాఠశాలలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు మరింత స్నేహపూర్వక వాతావరణం, వ్యక్తిగత శ్రద్ధ, ప్రత్యేక శిక్షణా విధానాలు ఉండాలని సూచించారు. చిన్న పురోగతినే పెద్ద విజయంగా భావించి వారిని నిరంతరం ప్రోత్సహించాలని పేర్కొన్నారు. అప్పుడే జాతీయ బాలల దినోత్సవానికి నిజమైన అర్థం ఉంటుందని భావించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాటలు, నృత్యాలు, నాటికలు, చిత్రలేఖనం వంటి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని ప్రధానోపాధ్యాయులు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి రేణుక అభినందించారు.

## జుబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం పట్ల కాంగ్రెస్ సంబరాలు



కామారెడ్డి ,నవంబర్ 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాజధాని లోనిజూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవడం పట్ల కామారెడ్డి జిల్లా దోమకొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం మధు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం సంబరాలను నిర్వహించుకున్నారు. గాంధీ చౌరస్తా వద్ద టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తమ పార్టీ అభ్యర్థిని గెలిపించాయని వారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఉప ఎన్నిక ఫలితాలు శుభ సూచకమని అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి అబ్రబోయిన స్వామి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నర్సారెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ శంకర్ రెడ్డి, నాయకులు షమ్మీ, పులబోయిన రమేష్, నాగారపు లింగం, బట్టి రాములు, మహ్మద్, రసూల్, అంజయ్య, నయీం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు బి.యన్.రెడ్డి పేరు నామకరణం చేయాలి

-నవంబర్ 19న ఇందిరాపార్క్ హైదరాబాదులో జరిగే మహాధర్నాను విజయవంతం చేయండి

-పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్గొండ జిల్లాకు చెందిన, మాజీ ఎంపీ అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాల్వకు నామకరణం చేయాలని, సూర్యాపేట జిల్లాకు బి.ఎన్. రెడ్డి పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ.. నవంబర్ 19న హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద ఎంసీపీఐ యు పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే, మహా ధర్నాను విజయవంతం చేయాలని దానికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం రోజున, గూడూరు మండల కేంద్రంలో ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎం సిపిఐ (యు) పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కంచ వెంకన్న మాట్లాడుతూ... ఆనాడు నల్గొండ జిల్లాలో సాగునీరు, త్రాగునీరు సమస్య జటిలంగా ఉందని ప్రజలు నిత్యం కరువుతో ఆకలి చావులతో అల్లాడుతున్న తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాలతో పాటు ఖమ్మం, వరంగల్ జిల్లాలో ఎగువ ప్రాంతాలకు శ్రీరాం సాగర్ రెండవ దశ కాలువ ద్వారా లక్షలాది ఎకరాలు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో, 1996 సంవత్సరంలో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన చేయించి, అట్టి పనులు పూర్తి చేసేందుకు అనేక పోరాటాలు చేసిన కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి పేరును, శ్రీరామ్ సాగర్ రెండవ దశకు నామకరణం చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇటీవల సూర్యపేట జిల్లాకు చెందిన రామిరెడ్డి దామోదర్ రెడ్డి, పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు నామకరం చేస్తానని ఆయన సంతాప సభలో నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం శోచనీయమని అన్నారు. రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు ఆయనే స్వయంగా ఈ జిల్లాకు రైతాంగం పేద ప్రజల కోసం, అనేక పోరాటాలు చేసిన బి.ఎన్.రెడ్డి పేరును పెట్టాలని చెప్పాడని అది మరిచిపోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెట్టాలని అనడం సరైంది కాదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పున పరిశీలించి బి.యన్ రెడ్డి పేరును చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచే విధంగా, ఆయన పోరాటం ఎప్పటికీ గుర్తుండే విధంగా ఆయన పేరును సూర్యపేట జిల్లాకు మరియు శ్రీరాంసాగర్ రెండవ దశ కాల్వకు నామకరణం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎం సిపిఐ యూ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, జిల్లా మండల నాయకులు కటకం బుచ్చిరామయ్య, దారావత్ రవి, పిట్టల నవీన్, కంజర్ల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం

-మాజీ ఎంపీపీ రామావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్

యాచారం నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):-



జూబ్లీ హిల్స్‌లో జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఘన మద్దతు ఇచ్చి గెలిపించారని మాజీ ఎంపీపీ రామావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్ అన్నారు.గత 23 నెలలుగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల విశ్వాసమే ఈ విజయం దారి చూపిందన్నారు.ప్రతి రోజూ ప్రభుత్వానికి ఎదురుగా వచ్చిన సవాళ్లు,ప్రతి పక్షం చేసిన ఆరోపణలు ప్రజల నిర్ణయాన్ని మార్చలేకపోయాయి.జూబ్లీ హిల్స్ ఓటర్లు చెప్పింది ఒకే మాటునిజాయితీ,అభివృద్ధి,ప్రజాసేవే మనకు ముఖ్యము.ఈ ఫలితం కేవలం ఉపఎన్నిక మాత్రమే కాదు,రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఎ ఎన్నికలు జరిగినా గ్రామస్థాయి నుండి రాష్ట్ర,జాతీయ స్థాయి వరకు ప్రజలు అభివృద్ధి పట్ల కట్టుబడిన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వగలమని స్పష్టంగా తెలిపింది అన్నారు.

# భిక్కనూర్ కేజీబీవీ విద్యార్థులు పోలీస్ స్టేషన్ సందర్శన:

భిక్నూర్, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక మండల ప్రతిని)

కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ లోబాలల దినోత్సవం రోజున సీఐ సంపత్ కుమార్ అవగాహన కల్పన! భిక్కనూర్: బాలల దినోత్సవం సందర్భంగా బాలలకు చట్టం పట్ల, రక్షణ వ్యవస్థ పట్ల అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో భిక్కనూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థినులు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు వారికి పోలీస్ వ్యవస్థ, చట్టాలు, మహిళా రక్షణపై విస్తృత అవగాహన కల్పించారు.బాలల దినోత్సవం రోజున పోలీస్ స్టేషన్‌ను సందర్శించడం విద్యార్థినులకు ఒక వినూత్న అనుభవాన్ని అందించింది. ఈ సందర్శనలో సీఐ సంపత్ కుమార్ విద్యార్థినులతో ముచ్చటిస్తూ, పోలీసుల విధులు, బాధ్యతలు, చట్ట అమలు ప్రక్రియ గురించి వివరంగా వివరించారు.

**రక్షణకు మేము సైతం: సీఐ సంపత్ కుమార్ హామీ,**

సీఐ సంపత్ మాట్లాడుతూ, “పోలీస్ అంటే కేవలం నేరాలను అరికట్టడం మాత్రమే కాదు, ప్రజల రక్షణకు, ముఖ్యంగా మహిళలు మరియు బాలల భద్రతకు కట్టుబడి ఉంటాం. మీకు ఏ ఆపద వచ్చినా, ఏ సమస్య ఎదురైనా సంకోచం లేకుండా పోలీసులను ఆశ్రయించండి. మీరందరూ సురక్షితంగా, ధైర్యంగా ఉండేందుకు మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాం” అని హామీ ఇచ్చారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాలు, దిశా యాప్, 100 డయల్, షీ టీమ్స్ వంటి వాటి గురించి విద్యార్థినులకు వివరించారు.



బాలలు ఎదుర్కొనే వివిధ రకాల సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, మరియు ఎవరిని సంప్రదించాలో స్పష్టంగా తెలియజేశారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, లైంగిక వేధింపులు వంటి సామాజిక దురాచారాలపై అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అసాధారణ పరిస్థితిని గమనిస్తే వెంటనే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు, తెలియజేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పనితీరుపై అవగాహన పోలీస్ స్టేషన్‌లో ఉండే వివిధ విభాగాలు, రికార్డుల నిర్వహణ, ఫిర్యాదుల నమోదు పద్ధతి, మరియు విచారణ ప్రక్రియ గురించి సీఐ సంపత్ కుమార్ వివరించారు. విద్యార్థినులు అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు ఇచ్చి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమం ద్వారా బాలికలు పోలీస్ వ్యవస్థ పట్ల మరింత అవగాహన, నమ్మకాన్ని పెంపొందించుకున్నారని కేజీబీవీ ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భిక్కనూర్ కేజీబీవీ , స్పెషల్ అధికారి హరిప్రియ, ఉపాధ్యాయులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థినులకు భద్రత పట్ల విలువైన సమాచారాన్ని అందించడమే కాకుండా, వారిలో సామాజిక స్పృహను పెంపొందించింది.

# జూబ్లీహిల్స్ ప్రజల తీర్పు బిఆర్ఎస్ అహంకారానికి చెంప దెబ్బ

**కొత్తగూడెం నియోజకవర్గంలో, విజయోత్సవ సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాయల శాంతయ్య**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 14 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

కొత్తగూడెం ( ) జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు చాలా చక్కని తీర్పు ఇచ్చారని ఈ గెలుపు బిఆర్ఎస్ పార్టీకి చెంపపెట్టు లాంటిదని కొత్తగూడెం నియోజకవర్గ బి బ్లాక్ అద్యక్షులు, రాయల శాంతయ్య అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సంచలన గెలుపును, పురస్కరించుకొని కొత్తగూడెం టౌన్ ఓ బి సి అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో టపాసులు కాల్చి కేక్ కట్ విజయోత్సవ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా రాయల శాంతయ్య, మాట్లాడుతు, ఫామ్ హౌస్ కు పరిమితమైన కేసీఆర్ ను నమ్ముకుంటే ఏం



జరుగుతుందో జూబ్లీహిల్స్ ప్రజలు నిరూపించారని ఇది బిఆర్ఎస్ పార్టీకి చెంపపెట్టు అని విమర్శించారు. ఎలాగైనా గెలవాలన్న ఆలోచనతో సిగ్గు ఎగ్గు వదిలేసి నవీన్ యాదవ్ ను ఆయన కుటుంబాన్ని రౌడీలు గుండాలు అంటూ విమర్శించారని కానీ ప్రజలు ఎవరు రౌడీలో ఎవరు గుండాలో తేల్చేసారన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు రాజకీయ విలువలు దిగజార్చారని, గెలుపు కోసం పచ్చి అబద్దాలు చెపుతు, తప్పుడు విమర్శలు చేసారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో ప్రజా ప్రభుత్వం ఎన్నో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుంటే వాటిని జీర్ణించుకోలేక ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. నవీన్ యాదవ్ ను గెలిపించిన జూబ్లీహిల్స్ ఓటర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఓ బి సి టౌన్ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, చుంచుపల్లి ఓబీసీ మండల అధ్యక్షులు, సిరంగి శ్రీనివాస్, లక్ష్మీదేవి పల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, తదితరులు పాల్గొన్నారు,

# 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జితేష్ వి పాటిల్

**జిల్లా గ్రంథాలయ చైర్మన్, పసుపులేటి వీరబాబు**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 14 (తెలంగాణ పత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు 14 నవంబర్ ప్రారంభించబడినది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ జ్యోతి ప్రజ్వలన చేసి నెహ్రూ మరియు ఎస్ ఆర్ రంగనాథన్ల చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతిని వెలిగించి నివాళి అర్పించారు,ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పసుపులేటి వీరబాబు, గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మొదటి రోజు పిల్లల దినోత్సవం చిన్నారులు ఆటపాటలతో అల్లరించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయాలు తాను చదువుకునే రోజుల్లో ఎంతగానో ఉపయోగపడినవని ఇలాంటి మౌలిక సదుపాయాలు నా చిన్నతనములో లేవని ఈ రోజులు ఇన్ని సదుపాయాలు ఉన్న గ్రంథాలయాలు ప్రతి ఒక్క





విద్యార్థిని విద్యార్థులకు జ్ఞానాన్ని సంపాదించుటకు అన్ని విధాలా తోడ్పడుతున్నాయని,ఇంటర్నెట్లు వైఫైలు కంటే పుస్తక జ్ఞానం అనేది చాలా ముఖ్యమని పుస్తకాల ద్వారానే విజ్ఞానం దొరుకుతుందని వాటిని మన నిత్యజీవితంలో ఒక అలవాటుగా చేసుకోవాలని చెప్పారు,అదేవిధంగా గ్రంథాల మౌలిక సదుపాయాల కోసం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని గ్రంథాలయాల అభివృద్ధికి తన వంతు బాధ్యతను అందిస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్ గ్రంథ పాలకురాలు జి మణిమృదుల, శాఖ గ్రంథ పాలకులు మధుబాబు వాణి జానీ రుక్మిణి పాల్గొన్నారు,వివిధ పాఠశాల నుంచి విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈరోజు నుంచి ప్రారంభమయ్యే గ్రంథాలయ వారోత్సవాలు 20వ తారీకు వరకు వివిధ కార్యక్రమాలతో జరగనుంది.

# గుప్పెడు నీళ్లకు కరువై ఉన్న ములకలపల్లి గ్రామవాసులు

**మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ లీకేజ్ అందుబాటులో లేని మిషన్ భగీరథ ఏ ఈ**

అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 14, తెలంగాణ పత్రిక.

ములకలపల్లి మండలం కేంద్రంలో ఆంజనేయ స్వామి గుడివద్ద ఉన్నటువంటి మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నందు వాటర్ లీక్ అవ్వటం వలన గత మూడు రోజులుగా నీళ్ళు రావడం లేదు ఏది ఏంటి అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తే మిషన్ భగీరథ ఏ ఈ వర్క్ రావడం లేదు అని గత మూడు రోజులుగా ఇదే సమాధానం చెప్తున్నారు గ్రామ ప్రజలకు త్రాగు నీరు మరియు వాడుకోవడానికి నీరు కూడా ఇవే కావున ఈ వాటర్ లీకేజీ ను అరికట్టగలరని కోరుతున్నాము గత రెండు సంవత్సరాలగా ఇలానే నెలకి ఒక మూడు నాలుగు రోజులు నీళ్ళు రాక చాలా ఇబ్బందుల పడుతున్నారు గ్రామ ప్రజలు కావున ఈ సమస్యకు పరిష్కారం కోసం దీనికి సంబంధిత అధికారులని కోరుతూ గ్రామ ప్రజల వాపోయారు.



# మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు**



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట నవంబర్ 14 (తెలంగాణ పత్రిక)

చిన్న శంకరం పేట మండలంలోని గజ గట్లపల్లి లో శుక్రవారం ఉచిత చేప పిల్లల పంపిణీ చేశారు.మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.

మత్స్యకారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టినటువంటి 100% రాయితీ తో చేపపిల్లల పంపిణీ చేస్తుందన్నారు. మత్స్య కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్రంలో మత్స్య సంపద పెంచాలని తద్వారా మత్స్య కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జలాశయాలలో నీరు సమృద్ధిగా ఉండడం వల్ల చేప పిల్లల పెంపకానికి అనువైన వాతావరణం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపలను దిగుమతి స్థాయి నుండి ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి ఎదగడం శుభపరిణామంపేర్కొన్నారు. చెరువును కాపాడుకోవాల్సిన బాధ్యత, చేప పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మత్స్యశాఖ అధ్యక్షులు గిర్కల యాదగిరి , వెంకటి గ్రామ మత్స్య శాఖ సభ్యులు గ్రామస్తులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భిక్కనూరు సిద్ధార్థ విద్యాలయంలో బాలల దినోత్సవ

**వేషధారణలతో అలరించిన చిన్నారులు**



భిక్నూర్, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా భిక్నూర్

మండల కేంద్రంలో గల సిద్ధార్థ విద్యాలయంలో నవంబర్ 14 న భారతతొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి.బాలలను ప్రేమగా ‘చాచా నెహ్రూ’ అని పిలుచుకునే పండిట్ నెహ్రూ పుట్టినరోజును పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో, విద్యార్థులు ప్రదర్శించిన వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు చాచా నెహ్రూ వేషంతో పాటు, సమాజ సేవకులకు ప్రతీకలైన పోలీస్, డాక్టర్, ఆర్మీ, మదర్ థెరిస్సా, లాయర్, టీచర్, చెఫ్ వంటి విభిన్న వేషధారణల్లో అలరించారు. మరికొందరు విద్యార్థులు దేశీయతను ప్రతిబింబిస్తూ మన భారతీయ నృత్యాలతో ఆకట్టుకున్నారు. రేపటి భావి భారత నిర్మాణం మీదే: కరెస్పాండెంట్ సుధాకర్ ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ బండి సుధాకర్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. “మీరే రేపటి భావి భారత నిర్మాణానికి పునాదులు” అని పేర్కొన్న ఆయన, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని, మెరుగైన సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లింగాల శ్రీకాంత్ గౌడ్, మోహన్ గౌడ్, రవి, ముందాం బాబు, బీరయ్య, సర్దార్, కల్పన, శైలజ, నస్రీన్, సంధ్య, శ్రీవాణి మొదలగు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విశిష్టతను తెలియజేశారు. ఈ వేడుక బాల్యం యొక్క సంతోషాన్ని, భవిష్యత్తు పట్ల ఆశను ప్రతిబింబిస్తూ ఉల్లాసభరితవాతావరణం లో ముగిసాయి.

## ఖమ్మంలో జరిగిన వివాహ వేడుకలో బేబీ స్వర్ణ కుమారి ఆశీర్వాదాలు

(తెలంగాణ పత్రిక నవంబర్ 14 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



13/11/2025న ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలోని రామచంద్రయ్య నగర్‌లో గాడిపర్తి లక్ష్మీనారాయణ-విజయ దంపతుల కుమారుని వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి మద్దినేని బేబీ స్వర్ణ కుమారి గారు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవం

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 14 తెలంగాణ పత్రిక



సంగారెడ్డి జిల్లా ముత్తంగిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గురువారం బాలల దినోత్సవ వేడుకలను జైత్రీగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆకట్టుకునేలా వివిధ వేషధారణల్లో పాల్గొని కార్యక్రమానికి రంగు నింపారు. ప్రత్యేకంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వేషధారణలో పలువురు విద్యార్థులు కనిపించడం విశేషంగా నిలిచింది. పిల్లలను ఎంతో ప్రేమించిన నెహ్రూ జయంతినే బాలల దినోత్సవంగా నిర్వహిస్తున్నామని ప్రధానోపాధ్యాయుడు సి. హెచ్. రాజేష్ విద్యార్థులకు వివరించారు. పిల్లలు విద్యలో పాటు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## చాచా నెహ్రూ కుఘనంగా నివాళి అర్పించిన కలెక్టర్ ఎస్పి లు

కామారెడ్డి, నవంబర్ 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం కామారెడ్డిజిల్లా కేంద్రం లోని పోలీస్ కార్యాలయం లో చాచా నెహ్రూ చిత్ర పటాని కి కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో పలువురు కలెక్టరేట్ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టి ఆర్ నగర్ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 14



తారక రామా నగర్ అంగన్వాడి కేంద్రంలో చిల్డ్రన్స్ డే సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పండిట్ నెహ్రూ గురించి వివరించి చిన్న పిల్లలతో కేక్ కట్ చేయించి సంబరాలు చేసుకోవడం జరిగింది.ఇందులో చిన్నారి విద్యార్థులు నెహ్రూ,ఉపాధ్యాయుల వేషధారణలో పాల్గొని తదుపరి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచరు, ఆయా,చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలి - ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 14



ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట మండలకేంద్రంలో ప్రస్తుతం జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను స్వయంగా పరిశీలించారు,ప్రజలకు త్వరగా ఉపయోగపడేలా పనులు ఎంతవరకు వచ్చాయో, వాటి నాణ్యత ఎలా ఉందో తెలుసుకోవడానికి ఎమ్మెల్యే ఈ పనులను పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన అధికారులను మరియు కాంట్రాక్టర్లను ఆదేశించారు,ప్రభుత్వ నిధులు వృథా కాకుండా, పనులు అత్యుత్తమ నాణ్యతతో చేయడం చాలా ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకుల,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తమకు మాటలు కాదు అభివృద్ధి చేతలు కావాలని చెయ్యెత్తి చెప్పిన తెలివిగల ప్రజలు.

-ఎమ్మెల్యే ఆదేశం మేరకు.
-విజయోత్సవ సంబరాలు.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబరు 14.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమక్షంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ మండల కార్యకర్తలు మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25వేల ఓట్ల మెజార్టీతో గెలిచిన సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

అన్నపురెడ్డిపల్లి మండలంలోని అన్ని పాఠశాలలో
వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు
చాచా నెహ్రూ కి ఘన నివాళి
నెహ్రూ లాగ పుస్తకాలను బాగా చదవాలి
పాఠశాలను సందర్శించిన జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజు శేఖర్

అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 14, తెలంగాణ పత్రిక.





ఈ రోజు అశ్వారావు పేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి మండలం కేంద్రంలో చాచా నెహ్రూ జయంతిని ఘనంగా పురస్కరించుకొని అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల చేత తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు ఇందులో భాగంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఎర్రగుంట, రజబలినగర్ పాఠశాలలను జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజ శేఖర్ పర్యవేక్షించారు. జవహర్ లాల్ నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ సూచనల మేరకు నిర్వహించిన ప్రత్యేక తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలను పరిశీలించారు. ఇట్టి సమావేశాలకు తల్లిదండ్రులు విధిగా హాజరై, విద్యార్థుల ప్రగతిని తెలుసుకోవాలని తెలియజేశారు. ఎర్రగుంట సమావేశం అనంతరం రాజబలినగర్ గుతికోయ ఆవాస ప్రాంతంలో ఉన్న మండల పరిషత్ పాఠశాలను మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ తో కలిసి సందర్శించారు. అక్కడ బాలల దినోత్సవ వేడుకలలో పాల్గొని విద్యార్థులతో కేక్ కట్ చేయించారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్ పుస్తకాలను, రంగు పెన్సిల్లను, లైబ్రరీ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలు బాగా చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. మండలములోని చాలా పాఠశాలలో స్వయం పాలనా దినోత్సవాన్ని జరిగిందని మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో ఎర్రగుంట విద్యార్థుల తల్లిదండ్రులు, రజబలి నగర్ లో ఆ ఆవాస నివాసి మహేష్, ఎర్రగుంట ఉపాధ్యాయులు బి. వెంకటేశ్వర రావు, లకవాత్ జయరాం తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపల్లిలో నవీన్ యాదవ్ గెలుపు సంబరాలు

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన
రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, తూము చౌదరి

లక్ష్మీదేవి పల్లి మండల రిపోర్టర్ నవంబర్ 14 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

లక్ష్మీదేవిపల్లి ( ) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపుతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల ఉన్న నమ్మకం స్పష్టంగా కనపడుతుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్,అఖండ మెజారిటీతో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తూము చౌదరి మాట్లాడుతు, కేటీఆర్ జిమ్మిక్కులు, విచ్చలవిడిగా విడిగా పంచిన డబ్బులు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత సెంటిమెంట్ డైలాగులు, బిఆర్ఎస్ సోషల్ మీడియా చేసిన విష ప్రచారం ఏవి కూడ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపును ఆపలేదన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ గెలుపు ముఖ్యమన్న విషయాన్ని అర్థం చేసుకున్నారన్నారు. రౌండ్ రౌండ్‌కూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ పెరిగిన ఆధిక్యమే ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి పాలనపై ఉన్న నమ్మకాన్ని చూపించిందన్నారు. జూబ్లీహిల్స్ గెలుపే నాంది గా రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు, తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదబాబు, పిఎసిఎస్ అధ్యక్షులు మండే. హనుమంతరావు, పిఎసిఎస్, ఉపాధ్యక్షులు కూచిపూడి.జగన్, పూణె .శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ . గౌస్ భాయ్, మాజీ సర్పంచ్



బండ. వెంకటేశ్వర్లు, లాలు, తాటి.తిరుమలేష్, రావు.మధు, కొంపెల్లి.వీరయ్య, ఉబ్బనీ.రాజు, వజ్జ.చందు, అంతడపుల.కృష్ణ, ఐకి.సత్యనారాయణ,కుంజ.సూరిబాబు, ఎండీ .అయబ్ భాయ్, కాంపెల్లి.నరేష్, వంశీ, బ్యాండ్ రమణ, సుందర్ లాల్ కోరి, మాజీ.ఉపసర్పంచ్ మహేష్, శివ, మాతిన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ సంరక్షణ అందరి బాధ్యత



గిరిజనుల జీవనోపాధి అభివృద్ధితోనే అటవీ రక్షణ సాధ్యం
జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 14 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

అటవీ భూముల సంరక్షణ అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ భూముల పరిరక్షణను అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. గిరిజనులు పోడు నరికకుండా చూడటం అత్యవసరమని, ఇందుకోసం వారికి తగిన జీవనోపాధి అవకాశాలు కల్పించడం కీలకమని చెప్పారు.జిల్లాలో గుత్తికోయ గిరిజనుల నివాస గుంపులు, వారి జనాభా, అవసరమైన సౌకర్యాలపై పూర్తి నివేదికలను సిద్ధం చేసి, ఆ నివేదికల ఆధారంగా వారికి తగిన ప్రదేశాల్లో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అటవీ సంరక్షణ భవనాలను నిర్మించి వాటి ద్వారా గిరిజనుల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.గిరిజనులకు చేపల పెంపకం శిక్షణ, లైవ్లీహుడ్ షెడ్ల ఏర్పాటు వంటి జీవనోపాధి కార్యక్రమాలు చేపడితే పోడు నరికే పరిస్థితులు గణనీయంగా తగ్గుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. జీవనోపాధి కల్పించిన తర్వాత కూడా ఎవరైనా పోడు నరికితే పీడీ యాక్ట్ అమలు చేయాలని హెచ్చరించారు.ఇప్పటికే నరికిన పోడు ప్రదేశాల్లో వెంటనే వెదురు మొక్కలు నాటాలని సూచించారు. జిసిసి ద్వారా అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్‌ను పెంపొందించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్ప చెట్ల సర్వే నిర్వహించి, రాబోయే సీజన్‌లో ఒక్క ఇప్పపువ్వు కూడా వృథా కాకుండా నెట్‌లతో సేకరించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. నాణ్యమైన ఇప్పపువ్వుకు కిలోకు ?2000 వరకు ధర లభిస్తుందని, తుమ్మజిగురు, శంకుపుష్పం వంటి విలువైన అటవీ ఉత్పత్తులను అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. గుత్తికోయ యువతకు ఫర్నిచర్ తయారీ రంగంలో అవకాశాలు ఉన్నాయని, ఇందుకు అనుగుణంగా శాఖలు శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.జిల్లాలో విస్తారమైన అటవీ భూభాగం ఉన్నందున, అటవీ చట్టాలను అనుసరిస్తూ పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తుమ్మల చెరువు, కిన్నెరసాని, ఇల్లందు, రథం గుట్ట వంటి ప్రాంతాల్లో ట్రెక్కింగ్ కార్యక్రమాలు ప్రారంభించాలని, ముక్కోటి ఏకాదశి నాటికి ఐదు ట్రెక్కింగ్ మార్గాలను గుర్తించాలని ఆదేశించారు.ఇరిగేషన్, మిషన్ భగీరథ, ట్రైబల్ వెల్ఫేర్, ఆర్ అండ్ బి, రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు అటవీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, అటవీశాఖ



వీరికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం వివిధ శాఖలకు సంబంధించిన అటవీ అనుమతులు, పెండింగ్ పనులు, అటవీ సంరక్షణ చర్యల పురోగతిపై సమీక్షించారు.జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ మాట్లాడుతూదఅటవీ సంరక్షణ కోసం శాఖ ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపట్టిందని, గిరిజనుల జీవనోపాధి మెరుగుపడేలా ప్రత్యేక అభివృద్ధి ప్రాజెక్టులు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పోడు ప్రదేశాలను గుర్తించి అక్కడ పునర్వనీకరణ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ,అటవీ భూముల రక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. పోడు నరికే సంఘటనలను త్వరితగతిన గుర్తించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అటవీ చట్టాల అమలులో ఇతర శాఖలతో సమన్వయం మరింత బలపడేలా పోలీస్ శాఖ చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, విద్యుత్ శాఖ అధికారి మహేందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, అటవీశాఖ అధికారులు, పోలీస్ శాఖ, ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు.

**- పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ .**

**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 14.**

విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా వేడుకలు అంగరంగ వైభవంగా విద్యార్థులచే నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని బాలలు ఉపాధ్యాయులుగా వేషధారణలో విద్యార్థులకు చదువును భోదించిన విధాన్ని స్వయంగా పాఠశాల గదులలో కూర్చుని వీక్షించారు. అనంతరం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్నారు. అనంతరం పాపిరెడ్డి నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మదర్ సేవ సమితి ఛైర్మెన్ బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని భారత స్వాతంత్ర ఉద్యమ నాయకుడు, భారతదేశానికి తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.మదర్ సేవా సమితి 20వ వార్షికోత్సవం





సందర్భంగా చిన్నారులకు ఆట వస్తువులను పంపిణి చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం నవంబర్ 14న మనం బాలల దినోత్సవం జరుపుకుంటామని అన్నారు. నవంబర్ 14న భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం, పిల్లలపై ఆయనకు ఉన్న అపారమైన ప్రేమతో ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవంగా ప్రకటించారని పేర్కొన్నారు. నెహ్రూ "పిల్లలే దేశ భవిష్యత్తు" అన్నారు అందుకే మనం బాగా చదవాలి, మంచి లక్ష్యాలు పెట్టుకోవాలి, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు.ఈ బాలల దినోత్సవం సందర్భంగా మంచి విద్య, మంచి విలువలు, మంచి ఆచరణతో ముందుకు సాగుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ సేవ సమితి ఛైర్మెన్ కొండల్ రెడ్డి, %గ్గానూ% శేరిలింగంపల్లి ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, పాపిరెడ్డి నగర్ ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యాయులు మహేందర్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, వీరేశం, శ్రీనివాసలు సుమలత, విమల కుమారి మరియు స్థానిక నాయకులు ప్రభాకర్ రెడ్డి, సందయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్, కే రమేష్, కుమార్, ప్రవీణ్, దామోదర్, నర్సింహా, రాజు, మల్కయ్య, నర్సింహా, నాందేవ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలి

## – ప్రధానోపాధ్యాయులు నటరాజ్







**వాంకిడి, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):-**

వాంకిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నెహ్రూ జయంతి-బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి వివిధ తరగతులలో పాఠాలు బోధించారు. అనంతరం ప్రత్యేక కార్యక్రమంలో తమ అనుభవాలను విద్యార్థులు పంచుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నటరాజ్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. నేటి బాలలే రేపటి పౌరులని, ముఖ్యంగా పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు, ప్రత్యేక తరగతులకు హాజరై విద్యార్థులు ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులు సాధించి రాష్ట్రంలో పాఠశాలను ప్రథమ స్థానంలో నిలబెట్టాలని విద్యార్థులను కోరారు.తెలంగాణ రాష్ట్ర టీ శాట్ విద్య ఛానల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ గురువారం 13వ తేదీన రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలో రెండవ స్థానంలో నిలిచిన జాడి వంశీ, వ్యాసరచన పోటీలో పాల్గొన్న అడ్డూరి శ్రావణిని ఉపాధ్యాయులు కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. రోజంతా విద్యార్థులు ఆటపాటలతో బాలల దినోత్సవాన్ని ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో వెంకట్రావు, నాగరాజు, కిరణ్, రామారావు, మమత అరుంధతి, శైలజ ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఐ బస్ జాతను జయప్రదం చేయండి



**లక్షెట్టిపేట, నవంబర్ 14, తెలంగాణ పత్రిక :**

పట్టణం లో సిపిఐ బస్ జాత కరపత్రాల ను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు మాట్లాడుతూ... భారతదేశంలో మొట్టమొదటి ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా సిపిఐ శతజయంతి ఉత్సవాలను సంవత్సరం పాటు పూర్తి చేసుకొని డిసెంబర్ 26న ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నాం. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ ప్రచార జాతర నిర్వహిస్తుందని, అందులో భాగంగా ఈనెల15 నుండి 21 వరకు జోడే ఘాట్ నుండి భద్రాచలం వరకు ఈ ప్రచార జాత కొనసాగుతుందని అన్నారు. ఈ ప్రచార జాతలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మేదరి దేవవరం, రమణారెడ్డి, రవికిరణ్,సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు పునాది నేటి బాలలే

**జన్నారం మండల ప్రతినిధి నవంబర్14(తెలంగాణ పత్రిక)**




భవిష్యత్తుకు పునాది నేటి బాలలేనని జన్నారం మండలం కవ్వాల్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దిగంబర్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం జన్నారం మండలం కవ్వాల్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ వీర విజయం

**-స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం**

**తెలంగాణ పత్రిక**



నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలం కేంద్రంలో మరియు మండలంలోనీ అన్ని గ్రామాలలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం వర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ను 24979 ఓట్లు మెజార్టీతో గెలిచిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున బాణ సంచాలు కాల్చి సంబరాలు చేస్తూ నవీన్ యాదవ్ గెలవడం పట్ల ఆనందాన్ని వ్యక్తం పరిచారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన కావాలని కోరుకుంటున్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీలను ప్రజల్లో మంచి స్పందన రావడం జరిగింది. 23 నెలల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు మద్దతు ఉంది. అలాగే స్థానిక ఎన్నికల్లో కూడా ఇలానే అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం అంటూ చారకొండ మండల అధ్యక్షుడు బలరాం గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ ప్రజా ప్రభుత్వం కాబట్టి మంచి పరిపాలన అందించే దిశలో కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుండడంతో జూబ్లీహిల్స్ లో విజయం సాధించడం జరిగింది. గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి జూబ్లీహిల్స్ లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని టిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి ప్రజలు చెప్పారంటూ బలరాం గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

## ఘనంగా జాతీయ బాలల దినోత్సవం



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 14**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో చాచా నెహ్రు చిత్రపటానికి పూలమాలతో అలంకరించి విద్యార్థులే ఉపాధ్యాయులుగా స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు పలు పాఠశాలలో విద్యార్థులకు పలు రకాల కార్యక్రమాలు నిర్వహించారు విద్యార్థులు చాచా నెహ్రు వేషంతోపాటు సమాజ సేవకులకు ప్రతికలైన పోలీస్ డాక్టర్ ఆర్మీ మదర్ తెరిసా లాయర్ టీచర్ వంటి విభిన్న వేసేదారనలో విద్యార్థులు అలరించారు వాటితో పాటు వ్యాసరచన పోటీ, డ్రాయింగ్, బృంద గీతాలు, నాటకాలు, నృత్య పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, వారితో పాటుగా విద్యార్థులు పాల్గొన్నారు.

## మామిడి మొక్కలు నాటిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం

**అశ్వరావుపేట ను సందర్శించిన మానిటరింగ్ ఆఫీసర్**



**అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 11, తెలంగాణ పత్రిక.**

అశ్వరావుపేట నియోజకవర్గంలో మండల కేంద్రమైన అశ్వరావుపేటలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, సందర్శించిన డి సి ఓ భద్రాద్రి కొత్తగూడెం వారు సంఘ ఆవరణ నందు మామిడి మొక్కలు నాటడం జరిగింది, ఈ కార్యక్రమంలో , అసిస్టెంట్ రిజిస్ట్రార్ మరియు మానిటరింగ్ ఆఫీసర్ . రాజశేఖర రెడ్డి , డి సి సి బి మేనేజర్ . అనూష , సీనియర్ ఇన్స్పెక్టర్ సోమయ్య మరియు సంఘ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనారు.

## ఉగ్రవాద దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

**ముధోల్:14నవంబర్(తెలంగాణ పత్రిక)**



దేశ రాజధాని ఢిల్లీలో ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన దేశ పౌరులకు నిరసనగా నియోజకవర్గ బీసీ జేఏసీ కన్వీనర్ రోళ్ళ రమేష్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. మండల కేంద్రమైన ముధోల్ లోని స్థానిక గాంధీ చౌక్ వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులను ర్యాలీని చేపట్టి ఉగ్రవాదాన్ని అంతమందించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన పౌరుల ఆత్మకు ప్రగాఢ సానుభూతిని తెలిపి మౌనం పాటించారు. దాడులు చేసిన ఉగ్రవాదులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి జెఎసి ఉపాధ్యక్షులు సాపేవార్ కిష్టయ్య, విడిసి అధ్యక్షులు విటల్, సభ్యులు వెంకటేష్, దశరథ్, కోరిపోతన్న, శ్రీనివాస్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులు

**స్వపరి పాలన దినోత్సవం**




మోతె నవంబర్ 14 శుక్రవారం మండల కేంద్రంలో శ్రీ శాంతినికేతన్ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు గా ఒక్క రోజు విధులు నిర్వహించడం జరిగింది డి ఇ ఓ గా సిద్దార్ధ్ యం ఇ ఓ గా బి నేహాశ్రీ ప్రధానోపాధ్యాయులు గా మోక్షిత్ కరస్పండెంట్ గా రిషీత్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా పి ఈ టి అటెండర్ లు గా పలువురు విద్యార్థిని విద్యార్థులు ఉత్సహం గా ఒక్కరోజు విధులు నిర్వహించి ఉపాధ్యాయుల భాద్యతను స్వయంగా అనుభవించారు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది మినిస్టర్ గా కలెక్టర్ గా ఎమ్మెల్యే గా డి ఇ ఓ గా యం ఇ ఓ గా పాత్రలు నిర్వహించిన విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమం లో చైర్మన్ ఇండ్ల ధనమూర్తి , కరస్పండెంట్ గుండ్ల పల్లి నాగేశ్వర్ రావు , ఇండ్ల అనిల్ కుమార్ , పాఠశాల కరస్పండెంట్ దోసపాటి యల్లయ్య , డైరెక్టర్ ఉప్పుల ఉప్పయ్య , ప్రధానోపాధ్యాయులు డి గోవర్ధన్ , సిబ్బంది గోపి చంద్ , రాధిక , సుజాత , సాధిక , హామీద , సరిత , రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## వీణవంక లో నవీన్ యాదవ్ గెలుపు సంబరాలు



వీణవంక ప్రతినిధి, నవంబర్ 14 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలో జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ గెలుపు సంబరాలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి, స్వీట్లు పంచి పెట్టి, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ లు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే ఉప ఎన్నికల్లో విజయం సాధించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, నియోజకవర్గం ఇంచార్జ్ ఓడితల ప్రణవ్ బాబు కు కృతజ్ఞతలు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు మండల కాంగ్రెస్ పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, డైరెక్టర్ లు కామిడి శ్రీపతి రెడ్డి, ఎండీ రషీద్, ధర్మ కర్త జున్నుతుల మధుకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు మేకల ఎల్లారెడ్డి, చిన్నాల ఐలయ్య, నాయకులు కట్కూరి ఉపేందర్ రెడ్డి, ఎల్కపల్లి లక్ష్మణ్, ఒరేం శ్రీనివాస్,గాజుల శ్రీనివాస్, సతీష్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బొంగోని ప్రశాంత్, అడిగోప్పల సంపత్, గుంటి రవి, గెల్లు కొమురయ్య, గట్టయ్య, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, అవాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సాయి ప్రశాంతి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

దేవరుప్పుల, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):



మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో బాలల దినోత్సవం తోపాటు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరిగింది. ఇందులో భాగంగా పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు విద్యాశాఖ మంత్రి గా దినేష్, ఎమ్మెల్యేగా సింధూజ, కలెక్టర్ గా శ్రేష్ఠ వ్యవహరించారు. అదేవిధంగా డిప్యూటీ కలెక్టర్ గా మానస, ఆర్జెడి గా నక్షత్ర, డీఈవోగా నేత్ర, డిప్యూటీ డిఈఓ గా ప్రణవి, ఎంఈఓ గా గౌతమి వ్యవహరించి తోటి విద్యార్థులను హడలెత్తించారు. పాఠశాల క రెస్పాండెంట్, ప్రిన్సిపల్ గా లహరి, వ్యవహరించగా మిగతా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల గా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తీసుకున్నటువంటి విధులను నిర్వహించి వారి యొక్క భావాలను తోటి విద్యార్థులకు వ్యక్తపరిచారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల కరెస్పాండెంట్ తోటకూర పాండు కృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ తోటకూరి స్వప్న, ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అలరించిన బాలల దినోత్సవం

తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండలం తేదీ 14 నవంబర్ 2025



శుక్రవారం రోజు మండల పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ శ్రీరంగాపూర్ పాఠశాల నందు బాలల దినోత్సవం వేడుకలను బాలబాలికలు ఆనంద ఉత్సవాలతో జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వ్యాఖ్యాతలుగా పల్లవి టెన్త్ క్లాస్ కల్పన టెన్త్ క్లాస్ వైష్ణవి నైన్త్ క్లాస్ అమ్మాయిలు వ్యాఖ్యాతలుగా వ్యవహరించి రకరకాల సాంస్కృతిక కార్యక్రమాలను మా పాఠశాల చిన్నారి విద్యార్థిని విద్యార్థులు ఆలరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఈ జ్యోతి, ఉపాధ్యాయ బృందం బాలబాలికలు ఆనంద ఉత్సవాలతో జరుపుకోవడం జరిగింది.

**శ్రీ గాయత్రి స్కూల్**

శ్రీరంగాపూర్ పరిధిలో శ్రీ గాయత్రి ప్రైవేట్ పాఠశాలలో బాల బాలికలందరూ ఆటపాటలతో మహనీయుల వేషధారణతో మరియు కొన్ని పాటలకు అభినయం కూడా చేయడం జరిగింది. బాలల దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది.

## ప్రమాదకరంగా ఉన్న పిచ్చి మొక్కల తొలగింపు



భీమారం, నవంబర్ 14, తెలంగాణ పత్రిక :

భీమారం మండలంలో మాంతమ్మ దేవాలయం దగ్గర తరుచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని చలి కాలం లో మరిన్ని ప్రమాదాలు జరగకుండా ప్రమాదకరమైన మూల మలుపు ల వద్ద రోడ్డు కి ఇరువైపులా ఉన్న చెట్లపొదలను జె సి బి సహాయం చదునుచేసి అదేవిదంగా సిగ్నల్ బోర్డ్స్ కి అడ్డంగా ఉన్న పొదలను తొలగించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మాచర్ల హోంగార్డు లక్ష్మయ్య పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో లక్ష్మీ రైస్ మిల్ ప్రారంభోత్సవం



వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్14 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రంలో లక్ష్మీ రైస్ మిల్ ప్రారంభించిన యజమాని కోమటి శెట్టి సురేష్ గుప్తా శుక్రవారం అన్ని అంగులతో మించిన రైస్ మిల్లులో వేద పండితుల మంత్రోత్సవాల మధ్య ప్రారంభించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని రైస్ మిల్ యజమాని సురేష్ గుప్త తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బంధువులు రైతులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ల ఆధ్వర్యంలో గోడ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్

**-గత ప్రభుత్వంలో11 సంవత్సరాల ప్రయాణంలో సాధించినవి ...**
**-మత్స్యకారులకు 1000 కోట్ల బడ్జెట్ 75% సబ్సిడీతో వివిధ పథకాలు...**
**-300 కోట్ల రూపాయలతో అర్బన్ 63,000 ద్విచక్ర వాహన యూనిట్లు...**
**-ప్రతి సంవత్సరం ఉచితంగా చేప పిల్లలు...**
**-జీవో నెంబర్ 268 ద్వారా పంచాయతి చెరువులు మత్య శాఖకు బదిలైంపు...**
**-75 కోట్లతో మత్స్యకారులకు కన్నీటి హాల్స్ నిర్మాణం...**
**-రెండు లక్షల నుండి 6 లక్షల వరకు ప్రమాద బీమా పెంపు....**
**-మహిళ మత్స్య కార్మికులకు రివాల్వింగ్ పండు ఏడు కోట్ల 50 లక్షలు ...**
**-ఈ ప్రభుత్వంలో ముదిరాజులకు మొండి చేయి...**
**-ముదిరాజ్ మహాసభ జెండాలు ఎజెండాను బలంగా ముందుకు తీసుకెళ్లాలి...**
**-జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్**

వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 14 తెలంగాణ పత్రిక



తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాలతో వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్ ఆధ్వర్యంలో గోడ పోస్టర్ ఆవిష్కరణ,మొట్ట మొదటిసారి ముదిరాజులే మత్యకారులు అనే నినాదంతో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం నవంబర్ 21 2014నాడు ఆవిర్భావించింది తెలంగాణ ముదిరాజ్ మహాసభ జరిగిందని అన్నారు, ఈ సందర్భంగా ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి మాట్లాడుతూ 11 సంవత్సరాల కాలంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ (443/2014) సాధించిన విజయాలు.... కోకాపేట ముదిరాజ్ భవనం కోసం 300 కోట్ల విలువైన 5 ఎకరాల స్థలం 5 కోట్ల రూపాయలు మంజూరు. జిల్లా కేంద్రాల్లో, నియోజక వర్గ స్థాయిలో ముదిరాజ్ భవనాల కోసం ప్రభుత్వ స్థలాలు కేటాయింపు. సిద్దిపేట జిల్లాలో ఎ/సి ఫంక్షన్ హాల్ కట్టించడం జరిగింది. ముదిరాజ్ లను బిసి-డి నుండి బిసి-ఏ కు మార్చే ప్రక్రియలో భాగంగా గత రాష్ట్ర ప్రభుత్వం బి.సి. కమీషన్ ద్వారా సుప్రీంకోర్టుకు సానుకూల నోట్సు(11-10-2022) పంపించడం జరిగింది. బి.సి. కమిషన్ ద్వారా బిసి ఏ' లోకి మార్చే కార్యక్రమాన్ని పూర్తి చేయమని ఆదేశాలు పొందడం జరిగిందని అన్నారు. మత్స్యకారులకు 1000 కోట్ల బడ్జెట్ 75% సబ్సిడితో వివిధ పథకాలకు అందించడం జరిగింది. జి.వో.నెం.4 ద్వారా ముదిరాజ్ అనే పదాన్ని మత్స్యకారులుగా మార్చి 58 సంవత్సరాలుగా ముదిరాజులు పడుతున్న ఇబ్బందిని తొలగించుట. జి.వో.నెం.6 ద్వారా ఒక ఎకరానికి 1 సభ్యత్వం చొప్పున మత్స్యకారుల సభ్యత్వాన్ని గణనీయంగా పెంచుట.జి.వో.నెం. 7 ద్వారా స్కిల్ టెస్టు సులభతరం చేయడం జరిగింది. 300 కోట్ల రూపాయలతో 63 వేల ద్విచక్రవాహన యూనిట్లు మంజూరు. 8. 150 కోట్లతో 3 వేల 200 మందికి మిని వాహనాలు మంజూరు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ముదిరాజ్ బిడ్డకు మత్స్యశాఖ సభ్యత్వం కల్పించే విధంగా ఆదేశాలు జారి. ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతి సంవత్సరం ఉచితంగా చేప పిల్లలు, రొయ్యలు అందించుట దీని కోసం 850 కోట్ల రూపాయల మంజూరు. జి.వో.నెం. 268 ద్వారా పంచాయితి చెరువులు మత్స్యశాఖకు బదలాయింపు. 75 కోట్లతో మత్స్యకారులకు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం. మత్స్యకారుల ప్రమాద బీమాను 2 లక్షల నుండి 6 లక్షలకు పెంపు. మత్స్యశాఖలో స్పెషల్ డ్రైవ్ సేవలను నిర్వహించి అతి తక్కువ కాలంలో దాదాపు 1000 నూతన ముదిరాజ్ మత్స్యకార సొసైటీలను ఏర్పాటు చేయటం. మహిళా మత్స్య కార్మికులకు రివాల్వింగ్ ఫండ్ 7 కోట్ల 50 లక్షలు ఇవ్వడం జరిగింది.డిమాండ్స్ ముదిరాజులకు ఇచ్చిన అభయహస్తం హామీలు అమలు పరచండి అభయహస్తం-కామరెడ్డి బిసి డిక్లరేషన్లో చెప్పిన విధంగా 42% శాతం విద్య, ఉద్యోగాలలో రేజర్వేషన్లు కల్పించాలి. పెరిగే రిజర్వేషన్లలో ముదిరాజులకు మా జనాభాకు తగట్లు మా వాటా ఇవ్వవల్సిందిగా కోరుతున్నాము. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్లు బిసిలకు కల్పించాలి. అభయహస్తంలో పేర్కొన్న హామీ ప్రకారము జి.వో. 15 తేది 19-02-2009 ముదిరాజ్/ముత్తరాసి/తెనుగోళ్లు బి.సి. “డి” నుండి బి.సి. “ఏ” పునరుద్ధరణ చేసి తక్షణమే దానిని బి.సి. “ఏ”లో చేరడం జరగాలి. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఎస్ ఎల్ సి 11/10/2022 ఈ సమస్యను రాష్ట్ర కమీషన్ ద్వారా పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేసినందున తెలంగాణ బిసి కమిషన్ తగిన ఆదేశాలు జారీ చేసి పైహామీ అమలు చేయవలసిందిగా కోరుచున్నాము. ముదిరాజుల అభివృద్ధి కోసం మీరు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటివ్ సోసైటీస్ కార్పోరేషన్ లిమిటెడ్ను ఏర్పాటు చేసినందుకు ధన్యవాదములు, కాని దానికి 50కోట్లు మాత్రమే కేటాయించారు, మా సంఖ్య పరంగా కూడా ఆలోచించి రూ? 1000 కోట్ల నిధులు కేటాయించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. వీ.నా. చీూ 98, 22: 22-01-1964 (8), 74, 4, 6 జీవోల ప్రకారము చెరువు కుంటలపై, మత్స్య సంపదపై తెనుగు / ముత్తరాశి/ ముదిరాజ్, బెస్త, గంగపుత్ర మరియు గూండ్ల కులాలకు మాత్రమే “ హక్కులు ఉండే విధముగా చట్టపరమైన ఆదేశాలు జారీ చేయవలసినదిగా కోరుతున్నాము. తెలంగాణ మత్స్య అభివృద్ధి కోసం తెలంగాణ మత్స్య కోఆపరేటివ్ ఫెడరేషన్కు వెంటనే ఎన్నికలు జరిపి చైర్మన్ పాలక మండలిని నియమించాలి. గ్రామ జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి. తెలంగాణ మత్స్య శాఖకు 3000 కోట్ల రూపాయలు కేటాయించి వివిధ పథకాల ద్వారా మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలి. మత్స్యకారుల భరోసా కార్యక్రమం ప్రారంభించి ప్రతి సొసైటీకి ఉచిత చేప పిల్లల బదులుగా నగదు బదిలీ చేయాలని కోరుతున్నాం. గౌడ కులస్తులకు నేతన్నలకు 50 సంవత్సరాలకు ఇస్తున్న వృద్ధాప్య పెన్షన్లను మత్స్యకారులకు కూడా 50 సంవత్సరాలకే వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని కోరుతున్నాం.

# గ్రామ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

నల్లబెల్లి నవంబర్ 14 తెలంగాణ పత్రిక

**నల్లబెల్లి మండలం అర్షనపల్లి (బోల్లోనిపల్లి):**



బీఆర్ఎస్ అర్షనపల్లి (బోల్లోనిపల్లి) గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు, మండల పార్టీ అధ్యక్షుడు డా. బానోతు సారంగపాణి పాక్స్ చైర్మన్ చెట్టు పెల్లి మురళీధర్ అధ్యక్షతన గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఎన్నికైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను మండల పార్టీ అధ్యక్షులు డా. బానోతు సారంగపాణి అందజేశారు. నూతన గ్రామ కమిటీ ముఖ్య సలహాదారులు గాజర్ల సమ్మాలు నూనె చిరంజీవి అధ్యక్షులు: పోలు దాసరి రమేష్, ఉపాధ్యక్షులు: పైడిమల్ల రాజు, రొట్టె రమేష్. ప్రధాన కార్యదర్శి: జక్కి రాములు, బోళ్ల రమేష్. కార్యదర్శులు: బోయిని రాజు, గట్టు సమ్మాలు కోశాధికారి: నల్ల రమణారెడ్డి కోఆర్డినేటర్: బోళ్ల పులి రాజు. ప్రచార కమిటీ అధ్యక్షుడు: పెంబర్తి శ్రీనివాస్ కమిటీ సభ్యులు కోటగిరి స్వామి, మాదాస్ ఐలయ్య, బోల గోవర్ధన్, బోల సతీష్, బిక్కలూరు రవి, ములుగు చందర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేస్తూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఘన విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ సమావేశం లో గాజర్ల రాజమల్లు, గట్టు మొగిలి, గట్టు సారయ్య, కోటగిరి రమేష్, పోలు దాసరి లింగయ్య, సాదా మల్లయ్య, రాజమౌళి తదితర నాయకులు, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.